కారు గుర్తు కే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 12 నవంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 22
| పేజీలు 10+12 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

కారు గుర్తు కే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం



## సాధించింది చాలా ఉంది.

- ✔ నెర్రెలు బారిన నేలలకు సాగు నీరు
- ✔ గృహాలకు, పంటలకు, పరిశ్రమలకు నాణ్యమైన 24 గంటల కరెంటు
- ✔ రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి త్రాగు నీరు
- ✔ మైనారిటీలకు సురక్షిత రాష్ట్రంగా తెలంగాణ
- ✔ బతుకమ్మ పండుగకు అంతర్జాతీయ గుర్తింపు
- ✔ దేశంలోనే తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానం
- ✔ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ
- ✔ పేదింటి పెళ్లిళ్లకు ఆర్థికంగా అండ
- ✔ వృద్ధులకు ఆత్మగౌరవ జీవనానికి, స్వావలంబనకు ఆసరా
- ✔ దేశానికే ధాన్యాగారంగా తెలంగాణ
- ✔ రైతు బీమా తో రైతుల కుటుంబాల భవిష్యత్ కు భరోసా
- ✔ రుణ మాఫీతో రైతన్నలకు చేయూత
- ✔ ఎల్లవేళలా అందరికీ అందుబాటులో వైద్య సదుపాయం
- ✔ గర్భిణులు, తల్లీ, బిడ్డల సంపూర్ణ ఆరోగ్యం
- ✔ హైదరాబాద్ - దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరం
- ✔ రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించడం

## సాధించాల్సింది ఇంకా ఉంది.

- ☐ అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా తెలంగాణలోని గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం
- ☐ భారతదేశ సాంస్కృతిక రాజధానిగా హైదరాబాద్
- ☐ తలసరి ఆదాయంలో తెలంగాణా ఆసియాలోనే అగ్రస్థానాన్ని అందుకునేలా చేయడం
- ☐ యువత తమ బంగారు భవిష్యత్తు నిర్మించు కోవడానికి అత్యంత అనువైన రాష్ట్రంగా తెలంగాణ
- ☐ భారత ఆహార శుద్ధి రంగంలో తెలంగాణను దేశంలో ముఖ్య కేంద్రంగా చేయడం
- ☐ హైదరాబాద్‌ను గ్లోబల్ హెల్త్‌కేర్ డెస్టినేషన్‌గా మార్చడం
- ☐ హైదరాబాద్‌ను ఆసియాలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మార్చడం
- ☐ ప్రపంచస్థాయి నాయకులను తయారు చేసే విధంగా విద్యా వ్యవస్థను రూపొందించడం
- ☐ తెలంగాణను ఆంట్రప్రెన్యూర్‌షిప్‌కు అత్యంత ప్రోత్సాహక రాష్ట్రంగా మార్చడం
- ☐ ప్రపంచంలోని ప్రతి ఫార్చ్యూన్ 500 కంపెనీ కేంద్రం హైదరాబాద్ లో ఉండేలా చూడడం
- ☐ రాబోయే ప్రపంచస్థాయి సాంకేతిక ఆవిష్కరణలకు తెలంగాణను కేంద్రంగా మార్చడం



ఆలోచించి ఓటేద్దాం..
అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దాం.

భారత రాష్ట్ర సమితి

కారు గుర్తు కే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం



# రాష్ట్రంలో పింక్ వేవ్


**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ,నవంబర్ 11: విశ్వసనీయత లేని పార్టీలే డిక్లరేషన్ లు ప్రకటిస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జోష్ ఏమీ లేదని, కాంగ్రెస్ జోష్ గాంధీభవన్ వరకే పరిమితమని పేర్కొన్నారు.రాష్ట్రంలో పింక్ వేవ్ తప్ప మరో వేవ్ లేనేలేదని ఆమె వ్యాఖ్యానించారు. బీసీలకు ఒక్క సీటు కూడా ఇవ్వని కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ ను ప్రకటించడం హాస్యాస్పదమని కవిత ఎద్దేవా చేశారు. ఫెయిల్యూర్ స్టేట్, ఫెయిల్యూర్ సీఎంను తీసుకొచ్చి ఇక్కడ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.తప్పుడు సర్వేలతో సోషల్ మీడియాలో ప్రచారం చేసినంత మాత్రాన వచ్చే సీన్ కాంగ్రెస్ పార్టీకి లేదని కవిత తేల్చి చెప్పారు. క్రెడిబిలిటీ లేని పార్టీలు, నాయకులు మాత్రమే డిక్లరేషన్లు ఇస్తాయని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన కవిత తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్టేట్ గా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్ ను విమర్శించే హక్కు ఆయనకు లేదని మండిపడ్డారు.సిద్ధరామయ్య ఫెయిల్యూర్ సీఎం అని, కర్ణాటక ఫెయిల్యూర్ స్టేట్ అంటూ కవిత పేర్కొన్నారు. కర్ణాటకలో మాదిరిగా కాకుండా ఇచ్చిన హామీలను అమలు చేసిన చరిత్ర సీఎం కేసీఆర్ దని పేర్కొన్న కవిత మేనిఫెస్టోలో చేర్చని హామీలను కూడా అమలు చేశారని వెల్లడించారు. గొప్ప రాష్ట్రమైన కర్ణాటకలో నాయకత్వ సంక్షోభం ఏర్పడిందని ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు.

# ఎస్సీ వర్గీకరణ అంశానికి
# కట్టుబడి ఉన్నాం

**● త్వరలో కమిటీ వేస్తాం : ప్రధాని మోడీ ● ఢంకా భజాయించి చెబుతున్నా బీఆర్ఎస్ ఓటమి ఖాయం ● బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు మాదిగ విరోధులు ● మందకృష్ణ ఆశయాలకు అనుగుణంగా మీతో కలిసి పనిచేస్తా ● భావోద్వేగానికి గురైన మందకృష్ణను ఆలింగనం చేసుకుని సముదాయించిన ప్రధాని ● మాదిగలకు అండగా ఉండాలని ప్రధాని చెప్పారు: కిషన్ రెడ్డి ● మాదిగలకు ప్రధాని మోడీతోనే న్యాయం జరుగుతుంది ● మందకృష్ణ మాదిగ**



మాదిగలకు అన్యాయం జరిగిందని తాము భావిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. బంగారు లక్ష్మణ్ తమ పార్టీకి అధ్యక్షుడిగా పని చేశారని తెలిపారు. ఆయన కింద గతంలో తాను పని చేశానని గుర్తు చేసుకున్నారు. బంగారు లక్ష్మణ్ నుంచి ఎంతో నేర్చుకున్నానన్న పీఎం.. ఆయనను గురువుగా భావిస్తానన్నారు. ఈ క్రమంలోనే మందకృ్షష్ణ ఆశయాలకు అనుగుణంగా తాను మాదిగలతో కలిసి పని చేస్తానని వెల్లడించారు. 30 ఏళ్ల పోరాటానికి నాయకత్వం వహిస్తున్న మందకృ్షష్ణ నిజమైన యోధుడని కొనియాడారు. మందకృ్షష్ణ తల్లిదండ్రులు ధన్యులని అభివర్ణించారు. ఇంతకాలం పాటు అహింసా మార్గంలో పోరాడటం గొప్ప విషయమన్న మోదీ.. మాదిగల ఉద్యమాన్ని గుర్తించానని, గౌరవిస్తానని పేర్కొన్నారు.'బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాదిగ విరోధులు – మందకృ్షష్ణ ఆశయాలకు అనుగుణంగా మీతో కలిసి పనిచేస్తా'మాదిగల పోరాటంలో న్యాయం ఉందని భావిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఎస్సీల హక్కుల సాధనలో తమ తరవున సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఈ క్రమంలోనే ఎస్సీ వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. త్వరలోనే కమిటీ వేసి.. మాదిగలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. సామాజిక న్యాయానికి తాము కట్టుబడి ఉన్నామన్న ఆయన.. మందకృ్షష్ణ మాదిగ పోరాటానికి అండగా ఉంటానని హామీ ఇస్తున్నానని స్పష్టం చేశారు.కంటతడి పెట్టిన మందకృ్షష్ణ మాదిగను ఓదార్చిన ప్రధాని మోదీ మీ పోరాటంలో న్యాయం ఉందని భావిస్తున్నాం. మీ హక్కుల సాధనలో మా తరవున సంపూర్ణ మద్దతు ఇస్తాం. ఎస్సీ వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నాం. మీ హక్కుల కోసం చేస్తున్న న్యాయ పోరాటంలో మా వంతు సాయం చేస్తాం. త్వరలోనే కమిటీ వేస్తాం.. మీకు న్యాయం జరిగేలా చూస్తాం. అని నరేంద్ర మోడీ, ప్రధానమంత్రి అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు.. మాదిగ విరోధులని అవినీతి పార్టీలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధ్వజమెత్తారు. దళిత నేతను సీఎం చేస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక తానే ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్ల తెలంగాణ ప్రజలు అప్రమత్తం కావాలని పిలువునిచ్చారు. తెలుగులో మాట్లాడి ప్రసంగం ప్రారంభించిన ప్రధాని సమ్మక్క, సారలమ్మలను గుర్తు చేసుకున్నారు. ఇది అణగారిన వర్గాల విశ్వరూప మహా సభ అని అభివర్ణించిన మోదీ.. మందకృ్షష్ణ మాదిగ తన చిన్న తమ్ముడని పేర్కొన్నారు. ఎంతో ప్రేమతో ఈ సభకు తనను ఆహ్వానించారన్న ఆయన.. ఇంతగా ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నాం, త్వరలో కమిటీ వేస్తాం : ప్రధాని మోదీఈ సందర్భంగా స్వాతంత్ర్యం వచ్చాక అనేక ప్రభుత్వాలను చూశారని మోదీ పేర్కొన్నారు. ఆ ప్రభుత్వాలకు, తమ ప్రభుత్వానికి తేడా గమనించాలని కోరారు. సబ్కా సాథ్.. సబ్కా వికాస్.. అనేది తమ విధానమన్న మోదీ.. సామాజిక న్యాయం చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృ్షష్ణ 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని.. మూడు దశాబ్దాల మాదిగల ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నానని వెల్లడించారు. ఈ క్రమంలోనే పేదరిక నిర్మూలనే తమ ప్రథమ ప్రాధాన్యమన్న ఆయన.. మాదిగల బాధలు పంచుకునేందుకే తాను ఇక్కడకు వచ్చానన్నారు.కంటతడి పెట్టిన మందకృ్షష్ణ మాదిగను ఓదార్చిన ప్రధాని మోదీన్యాయం చేస్తామని చెప్పి అనేక పార్టీలు మాదిగలను వాడుకున్నాయని విమర్శించిన మోదీ.. మాదిగలంతా వన్ లైఫ్.. వన్ మిషన్లా పోరాటం చేస్తున్నారని కొనియాడారు. ఈ క్రమంలోనే తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. దళిత నేతను సీఎం చేస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక కేసీఆర్ సీఎం కుర్చీలో కూర్చున్నారని మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ చేస్తామని మోసం చేశారని దుయ్యబట్టారు. ప్రస్తుతం తెలంగాణ సంకట పరిస్థితిలో ఉందన్న ప్రధాని తెలంగాణ అస్తిత్వాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం కాపాడలేకపోయిందని ఆక్షేపించారు. దళితుల ఆశలపై నీళ్లు చల్లింది కేసీఆరే అని.. దళితబంధు పథకం వల్ల ఆ పార్టీ నేతలకు మాత్రమే మేలు జరిగిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

: ప్రధాని మోదీబీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు.. మాదిగ విరోధులని ప్రధాని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్ను ఎన్నికల్లో రెండుసార్లు ఓడించిందని తెలిపారు. హస్తం పార్టీ.. పార్లమెంట్లో అంబేడ్కర్ చిత్రపటం కూడా పెట్టలేదని ఆయనకు భారతరత్న కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వచ్చాకే అంబేడ్కర్ ఫొటో పెట్టామని.. భారతరత్న ఇచ్చామని గుర్తు చేశారు. గిరిజన మహిళ ద్రౌపది ముర్ము, దళిత బిడ్డ రామ్నాథ్ కోవింద్ను రాష్ట్రపతి చేసిన ఘనత తమ పార్టీదే అని వెల్లడించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి పార్టీలని ప్రధాని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్తో కలిసి డ్రామాలు ఆడుతోందన్నారు.



# పాలవెల్లువ కాదు
# పాపాలవెల్లువ

**● చేయూత పథకం కేవలం అమూల్ డైరీ కోసమేనా?**
**● అవినీతిపై ప్రశ్నిస్తే వైసిపి నేతల ఎదురుదాడి**
**● స్కాములు చేస్తూ, సంక్షేమ పాలనంటారా?**
**● జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**



తెనాలి వైసీపీ ప్రభుత్వం అవినీతిపై ప్రశ్నిస్తే ఆ పార్టీ నేతలు ఎదురుదాడి చేస్తోస్తున్నారని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. తెనాలి లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలవెల్లువ పథకం.. పాపాల వెల్లువగా మారిందని విమర్శించారు. రూ.కోట్లు ఖర్చు చేసినా రాష్ట్రంలో పాల ఉత్పత్తి ఎందుకు పెరగలేదని నాదెండ్ల ప్రశ్నించారు. వైసీపీ నేతలు, అమూల్ డెయిరీ కోసమే ప్రభుత్వం పాల వెల్లువ పథకాన్ని తీసుకొచ్చిందని నాదెండ్ల అన్నారు. పథకాలు నేరుగా, పారదర్శకంగా ప్రజలకు అందాలనే జనసేన పోరాటం చేస్తోందన్నారు.గత ఏడాది మంత్రి మూడు లక్షలకు పైగా పాడి పశువులు కొన్నారని చెప్పారని గుర్తు చేశారు. కేవలం అమూల్ డైరీ కోసం 2.73 లక్షల లీటర్ల పాలను సేకరిస్తున్నట్లు చెప్పారని అన్నారు. చేయూత పథకం కేవలం అమూల్ డైరీ కోసమే ఏర్పాటు చేశారా అంటూ నాదెండ్ల ప్రశ్నించారు. మంత్రులు తమ శాఖలో జరిగిన అవినీతి గురించి మాట్లాడాలని, కానీ వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. నవంబర్ 14 నుంచి జనసేన పార్టీ ప్రతి రోజు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం చేసిన స్కాములను ఎండగడతామన్నారు.

ప్రభుత్వం అంబులెన్సుల్లో స్కాంలకు పాల్పడిందన్నారు. అధికారులు చేశారా, లేక నేతలు చేశారా లేదంటే ఇద్దరు కలిసి చేశారా అంటూ నాదెండ్ల ప్రశ్నించారు. వైసీపీ నేతల్లో నిజాయితీ ఉంటే పాలవెల్లువ లబ్ధిదారుల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. మూడు లక్షలకు పైగా పశువులు కొన్నట్లు నేతలు చెబుతున్నారని, కానీ క్షేత్ర స్థాయిలో కొన్నది మాత్రం 8 వేలని విమర్శించారు. వైసీపీ మంత్రులకు చిత్తశుద్ధి ఉంటే ఏదైనా జిల్లాకు వెల్దామని సవాల్ విసిరారు. ఇలాంటి స్కాములపై జనసేన పార్టీ ప్రశ్నిస్తుందని, నిలదీస్తుందన్నారు. స్కాంలో భాగంగా రూ.738 కోట్ల రూపాయలు సబ్సిడీ నిధులు దారి మళ్లించారని నాదెండ్ల ఆరోపించారు. ఆ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. అలాగే పశువుల కొనుగోలులో రూ.2,887 కోట్ల రూపాయల అవినీతి జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం చెబుతున్న లెక్కలు ప్రతి సారి ఎందుకు మారుతున్నాయని ప్రశ్నించారు. మంత్రులు ప్రకటించే వివరాలు నిజాయితీ ఏదని ప్రశ్నించారు. వచ్చే వారం అంబెలెన్సుల స్కాం గురించి ఆధారాలతో సహా బయట పెడతామన్నారు. ఇన్ని స్కాములు చేస్తూ, సంక్షేమ పాలన చేస్తున్నామంటూ వైసీపీ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందన్నారు. తరచుగా జగన్ క్లాస్ వార్ గురించి మాట్లాడుతున్నారని, ఇదేనా క్లాస్ వార్ అంటే అని ప్రశ్నించారు. పేద మహిళలను మోసం చేస్తూ, పాల ఉత్పత్తి అద్భుతంగా పెంచేశామని చెప్పుకొంటూ ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. 22 లక్షల లీటర్ల పాల ఉత్పత్తికి బదులు 2 లక్షల లీటర్లు సేకరిస్తూ పాల వెల్లువ అంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటన్నారు. జగసేన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రులకు విషయ పరిజ్ఞానం లేదన్నారు. తాము అడిగిన ప్రశ్నలకు మంత్రులు కొన్ని వారాల తరువాత ప్రెస్ మీట్లు పెట్టి తప్పుడు లెక్కలు చెబుతున్నారని, వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. పథకం అమలులో స్కాం జరగిందని, మంత్రులు క్షేత్ర స్థాయికి వస్తే నిరూపిస్తామని సవాల్ చేశారుప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవుతుందనే ఆందోళన వైసీపీ మంత్రులకు లేదన్నారు.

# ఇంకెంతమంది బలికావాలి జగన్?

**● అసమర్థపాలనకు ఆర్టీసి ప్రమాదం నిదర్శనం**
**● ఆర్టీసీ ఆస్తులపై ఉన్న శ్రద్ధ కొత్త బస్సుల కొనుగోలుపై లేదు**
**● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**



అమరావతి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగన్ అసమర్థ పాలనకు ఇంకెంతమంది బలికావాలన్నారు. శనివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి వేలకోట్ల ఆర్టీసీ ఆస్తుల పై ఉన్న శ్రద్ధ కొత్త బస్సుల కొనుగోలు, నిర్వహణపై లేదని ఎద్దేవా చేశారు. విజయవాడ ఆర్టీసీ బస్టాండులో బస్సు ప్లాట్ ఫాంపైకి దూసుకెళ్లి ముగ్గురు అమాయకులు బలైన దుర్ఘటన మరువకముందే.. తాజాగా భీమవరం సమీపంలోని వీరవాసరంలో ఆర్టీసీ బస్సు అదువు తప్పి కాజా శ్రీనివాసరావు (52) అనే ధాన్యం వ్యాపారిని ఢీ కొనడంతో మృ్యతి చెందాడన్నారు. ప్రమాదానికి గురైన బస్సు బ్రేకుల్లో సమస్య ఉన్నట్లు డ్రైవర్లు ముందుగా చెప్పినా... స్పేర్ పార్టులకు డబ్బుల్లేవని మరమ్మతులతో సరిపెట్టిన దివాలాకోరు ప్రభుత్వమని దుయ్యబట్టారు. మెయింటినెన్స్ లోపం కారణంగా ప్రమాదం సంభవించినట్లు స్పష్టమవుతున్నందున ఇది ఖచ్చితంగా సర్కారీ హత్యేనన్నారు. మృ్యతుడి కుటుంబానికి సరైన పరిహారం అందజేసి, ఇకనైనా దున్నపోతు ప్రభుత్వం కళ్లుతెరచి ఆర్టీసీ గ్యారేజిల్లో మెయింటినెన్స్కు నిధులు విడుదల చేయాల్సిందిగా కోరుతున్నానని నారా లోకేష్ అన్నారు.

# మైనారిటీలకు మరింత అండ

**● సంక్షేమానికి రూ.23 వేల కోట్లు ఖర్చు చేశాం ● మైనారిటీలకు మంత్రి వర్గంలో సముచిత స్థానం ● మైనారిటీలను గాలికొదిలేసిన టీడీపీ ● ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి శనివారం విజయవాడలో పర్యఇటించారు. మైనారిటీస్ వెల్ఫేర్ డే, నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా ఇందిఐరాఐగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆఐజాఐద్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు . ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ, మైనారిటీల లకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, గతానికి, ఇప్పటికి మధ్య తేడాలు గమనించాలన్నారు. గత ప్రభుత్వంలో మైనారిటీల లను టీడీపీ గాలికొదిలేసింది. డిప్యూటీ సీఎం హోదాతో మైనార్టీలను ఈ ప్రభుత్వం గౌరవిస్తోందన్నారు. ముస్లింలలో పేదలందరికి వైఎస్సార్ రిజర్వేషన్లు అమలు చేశారని సీఎం గుర్తు చేశారు. నలుగురు మైనార్టీలను ఎమ్మెల్యేలుగా గెలిపించుకున్నాం. మైనారిటీలకు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించామని సీఎం జగన్ చెప్పారు. మైనారిటీల అభివృ్ఎద్ధి కోసం కృ్ఎషి చేశాం. శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్గా ముస్లిం మహిళకు అవకాశం కల్పించాం. సాధికారిత అనేది మాటల్లో కాదు.. చేతల్లో చూపించామని అన్నారు. అన్ని రంగాల్లో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మైనార్టీల అభ్యున్నతి కోసం 2019 నుంచి అనేక మార్పులు తీసుకొచ్చాం. మైనార్టీలకు మంత్రి పదవి ఇచ్చేందుకు గత సర్కారు ఏనాడు చొరవ చూపలేదు. లంచాలు, వివక్షకు తావులేకుండా పాలన కొనసాగిస్తున్నాం. భిన్నత్వంలో ఏకత్వం అనేదే మన బలం.

ప్రతి పేదవాడి సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని సీఎం పేర్కొన్నారు. ఇంద్రధనస్సులా అందరం కలిసే ఉన్నాం. ఈ ప్రభుత్వం ఒక్క జగన్దే కాదు. మనందరిది. ప్రతి అడుగులోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కలుపుకుని వెళ్తున్నాం. వివిధ పథకాల ద్వారా రూ. 2.5 లక్షల కోట్లకు పైగా నగదు అందజేశాం. చంద్రబాబు హయాంలో మైనారిటీల సంక్షేమానికి రూ. 2 వేల కోట్లు ఖర్చు చేస్తే మన ప్రభుత్వంలో రూ.23 వేల కోట్లు ఖర్చు చేశాం. విజయవాడ నుంచి హజ్యాత్రకు వెళ్తే అవకాశం కల్పించాం. అదనపు భారం పడకుండా రూ.14 కోట్లు మన ప్రభుత్వం చెల్లించింది. ఇమాం, మౌజంలకు గౌరవ వేతనం అందిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు.

# గ్రామీ అవార్డుకు మోడీ
# 'మిల్లెట్స్' పాట నామినేటెడ్

**● 2023ను తృణధాన్యాల సంవత్సరంగా జరుపుకుంటున్న ప్రపంచం**
**● 'అబండెన్స్ ఇన్ మిల్లెట్' పాటను విడుదల చేసిన ప్రధాని మోడీ**
**● బెస్ట్ గ్లోబల్ మ్యూజిక్ ఫెర్ఫార్మెన్స్ కేటగరీలో నామినేటెడ్**



న్యూఢిల్లీ : సాహిత్యంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారం అందించిన పాట సంగీత రంగంలో ప్రతి ష్ఠాత్మకంగా భావించే గ్రామీ అవార్డుకు బెస్ట్ గ్లోబల్ మ్యూజిక్ ఫెర్ఫార్మెన్స్ కేటగరీలో నామినేట్ అయింది. 2023 ఏడా దిని ప్రపంచ తృ ణధాన్యాల సంవత్సరంగా జరుపుకొంటున్న నేపథ్యంలో మిల్లెట్స్ ప్రాధాన్యాన్ని వివరిస్తూ 'అబండెన్స్ ఇన్ మిల్లెట్స్' పాటను జూన్లో ప్రధాని మోడీ విడుదల చేశారు. ప్రముఖ ఇండో అమెరికన్ గాయని ఫాల్గుణి షా (ఫాలూ), ఆమె భర్త గౌరవ్ షా సంయుక్తంగా రూపొందించగా, ప్రధాని మోడీ సాహిత్యంలో సహకరించారు.హిందీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదలైన ఆ పాటలో పలు సందర్భాల్లో మిల్లెట్స్పై మోడీ ప్రసంగాన్ని యథాతథంగా పాటలో వాడుకున్నారు. ఇప్పుడు ఆ పాట గ్రామీ అవార్డుకు నామినేట్ కావడం విశేషం.

# తెలంగాణపై శీతకన్ను

**● కరెంటు మోటార్లపై కేంద్రం వితండ వైఖరి ● తీవ్ర స్థాయిలో మండిపడ్డ మంత్రి కేటీఆర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ నవంబర్ 11:
కరెంట్ మీటర్ల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానం అర్థరహితమని రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్ష చూపడమే దీనికి కారణమని విమర్శించారు. మీటర్లు పెట్టాలని కేంద్రం బెదిరిస్తోందన్నారు. శనివారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోటార్లకు మీటర్లు పెట్టకుండా కేంద్రం నుంచి వచ్చే రూ.30 వేల కోట్లు వదులుకున్నామని మంత్రి తెలిపారు.మీటర్లు పెట్టాలని బలవంతం చేయడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు.కరెంట్పై కాంగ్రెస్ విధానం ఏంటో రాహుల్ స్పష్టం చేయాలన్నారు. 3 గంటల కరెంట్ చాలని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ఏడాదికి 11 వేల కోట్లను ఉచిత విద్యుత్ కోసం ఖర్చు పెడుతున్నామని కేటీఆర్ తెలిపారు. ఉచిత విద్యుత్ వద్దన్న కాంగ్రెస్ను తరిమికొట్టాలని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

రైతులపై కాంగ్రెస్కు ఎందుకంత కక్ష అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 70 లక్షల మంది రైతులను బిచ్చగాళ్లని రేవంత్ రెడ్డి అన్నారని.. కరెంట్ కావాలా..? కాంగ్రెస్ కావాలా అనేది రైతులు ఆలోచన చేయాలని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో బావి వద్ద నిద్రపోయిన రోజులను రైతులు గుర్తుచేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో కోతలు లేని విద్యుత్ సరఫరా వుండేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు ఉచిత కరెంట్ ఎందుకని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పుడిప్పుడే తెలంగాణ రైతులు బాగుపడుతున్నారని .. కాంగ్రెస్ నేతల తీరుతో రైతులు తిరిగి ఆగమవుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టకుండా కేంద్రం నుంచి వచ్చే రూ.30 వేల కోట్లు వదులుకున్నామని మంత్రి తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్ను మించి తెలంగాణ అగ్రస్థానంలో వుందని కేటీఆర్ చెప్పారు.

సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం | 12 నవంబర్ 2023 | హైదరాబాద్ | పేజీలు 10+12 | వెల: రూ. 8.00 | సంపుటి 17 | సంచిక 22

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్ర శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, అశ్వీయుజ మాసం బహుళ చతుర్దశి మ.1.52, స్వాతి రా.3.14 వర్జ్యం. ఉ.7.46 నుంచి 9.28 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.30 వరకు, దుర్ముహూర్తం మ.3.51 నుంచి 4.36 వరకు



సామాజిక న్యాయానికి తాము కట్టుబడి ఉన్నామన్న ఆయన.. మందకృష్ణ మాదిగ పోరాటానికి అండగా ఉంటానని హామీ ఇస్తున్నానని స్పష్టం చేశారు.

కంటతడి పెట్టిన మందకృష్ణ మాదిగను ఓదార్చిన ప్రధాని మోదీ

మీ పోరాటంలో న్యాయం ఉందని భావిస్తున్నాం.

# ఎస్సీ వర్గీకరణకు ఓ కమిటీ

- బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు మాదిగ విరోధులు
- మందకృష్ణ ఆశయాలకు అనుగుణంగా మీతో కలిసి పనిచేస్తా
- భావోద్వేగానికి గురైన మందకృష్ణను ఆలింగనం చేసుకుని సముదాయించిన ప్రధాని
- మాదిగలకు అండగా ఉండాలని ప్రధాని చెప్పారు : కిషన్ రెడ్డి
- మాదిగలకు ప్రధాని మోడీతోనే న్యాయం జరుగుతుంది
- మందకృష్ణ మాదిగ

## ఢంకా భజాయించి చెబుతున్నా బీఆర్ఎస్ ఓటమి ఖాయం

మాదిగలకు అన్యాయం జరిగిందని తాము భావిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. బంగారు లక్ష్మణ్ తమ పార్టీకి అధ్యక్షుడిగా పని చేశారని తెలిపారు. ఆయన కింద గతంలో తాను పని చేశానని గుర్తు చేసుకున్నారు. బంగారు లక్ష్మణ్ నుంచి ఎంతో నేర్చుకున్నానన్న పీఎం.. ఆయనను గురువుగా భావిస్తానన్నారు. ఈ క్రమంలోనే మందకృష్ణ ఆశయాలకు అనుగుణంగా తాను మాదిగలతో కలిసి పని చేస్తానని వెల్లడించారు. 30 ఏళ్ల పోరాటానికి నాయకత్వం వహిస్తున్న మందకృష్ణ నిజమైన యోధుడని కొనియాడారు. మందకృష్ణ తల్లిదండ్రులు ధన్యులని అభివర్ణించారు. ఇంతకాలం పాటు అహింసా మార్గంలో పోరాడటం గొప్ప విషయమన్న మోదీ.. మాదిగల ఉద్యమాన్ని గుర్తించానని, గౌరవిస్తానని పేర్కొన్నారు.'బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాదిగ విరోధులు – మందకృష్ణ ఆశయాలకు అనుగుణంగా మీతో కలిసి పనిచేస్తా'మాదిగల పోరాటంలో న్యాయం ఉందని భావిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# మైనారిటీలకు మరింత అండ

- సంక్షేమానికి రూ.23 వేల కోట్లు ఖర్చు చేశాం
- మైనారిటీలకు మంత్రి వర్గంలో సముచిత స్థానం
- మైనారిటీలను గాలికొదిలేసిన టీడీపీ
- ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



2లో



# పదేళ్లలో ముప్పేట ప్రగతి

- చారిత్రాత్మక నగరి
- హైదరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- పదేళ్ల ప్రత్యేక తెలంగాణలో పోటెత్తిన ప్రగతి
- ముఖ్యమంత్రి కేసీఆర్ సమర్థ నాయకత్వం
- పెద్ద ఎత్తున పురపాలక, సాంకేతిక, ఐటి, ఫ్లైఓవర్లు, రహదారుల అభివృద్ధి
- పనిచేసే ప్రభుత్వాన్నే ప్రజలు ఆశీర్వదిస్తారు
- రాష్ట్ర మంత్రి కేటీఆర్

గత పది సంవత్సరాలలో హైదరాబాద్ మహా నగరాన్ని బహుముఖ రీతిలో అభివృద్ధి చేసినట్టు రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. తెలంగాణ స్వయం రాష్ట్ర పాలనలో అన్ని రంగాలలో మన రాష్ట్ర రూపు రేఖలే మారిపోయాయని గుర్తు చేశారు.ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్నే ఆశీర్వదిస్తారని అన్నారు. శనివారం హైదరాబాద్లో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. పలు అంశాల పై దిశానిర్దేశం చేశారు.



10లో

# చంద్రమోహన్ ఇక లేరు

- కథానాయకుడిగా 175 సినిమాలు
- మొత్తం 932 సినిమాల్లో నటించిన చంద్రమోహన్
- కుర్ర హీరోలకు తండ్రి పాత్రల్లో మెప్పించిన నటుడు

## అంతా ఇంతే!




భవిష్యత్తులో మన కారును నడిపేది కవితేనా సార్

# ఇంకెంతమంది బలికావాలి జగన్?

- అసమర్థపాలనకు ఆర్టీసి ప్రమాదం నిదర్శనం
- ఆర్టీసీ ఆస్తులపై ఉన్న శ్రద్ధ కొత్త బస్సుల కొనుగోలుపై లేదు
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



2లో

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగన్ అసమర్థపాలనకు ఇంకెంతమంది బలికావాలన్నారు. శనివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి వేలకోట్ల ఆర్టీసీ ఆస్తులపై ఉన్న శ్రద్ధ కొత్త బస్సుల కొనుగోలు, నిర్వహణపై లేదని ఎద్దేవా చేశారు.

## దీపావళి శుభాకాంక్షలు




దీపాల పండుగ దీపావళి సందర్భంగా పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు. దీపావళి పర్వదినం సందర్భంగా ఆదివారం (12న) మా కార్యాలయానికి సెలవు. కనుక సోమవారం (13వ తేదీ) సంచిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం (14న).

**సూర్య దినపత్రిక యాజమాన్యం.**

# ఆరు గ్యారంటీలతో అధికారం

- కేసీఆర్ వడ్లను క్వింటాల్‌కు రూ. 4250 అమ్ముకుండు
- రైతుల వడ్లకు కనీసం రూ. 2000 కూడా ఇవ్వరా?
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

కేసీఆర్ ఫామ్ హౌస్ లో 200 ఎకరాల్లో వరి పండించి.. కావేరీ సీడ్స్ కు క్వింటా రూ.4250 చొప్పున అమ్ముకుండు.. కోటి 80 లక్షలు సంపా దించాడని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రైతుల వడ్లను కేసీఆర్ ప్రభుత్వం క్వింటా రూ.2 వేల చొప్పున కూడా కొనడం లేదు.



6లో

సూర్య
హైదరాబాద్
ఆదివారం
12 నవంబర్ 2023



సంపాదకీయం
editpage@suryaa.com

కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా వుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్నవారు. సమాజంలో వివిధ మత పరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. రక్త సంబంధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు కుటుంబ సమైక్యత, సంఘటితం గురించి ప్రజలందరికీ అవగాహన కలిగించడం, జాతీయ అంతర్జా తీయ స్థాయిలో సుస్థిర కుటుంబాలకు దోహదం చేయడం, నైపుణ్యాన్నీ, అనుభవాలను, సామాజిక విలువలను పరస్పరం పంచుకుంటూ కుటుంబ సమస్యల విషయంలో సరైన సమాచారాన్ని, సహకారాన్ని అందించడం, కుటుంబాలలో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖశాంతులు నెలకొల్పడం వంటి లక్ష్యాలతో నవంబర్ 12ను జాతీయ కుటుంబ సౌహార్ద్ర దినోత్సవంగా జరువు కుంటారు.

## విద్యా హక్కు పరి రక్షణ అందరి బాధ్యత

భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికత వురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందు పరచబడి ఉంది. నాగరి ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడు వువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. ప్రాచీన కాలం నుండి ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదలతో తూల తూగాయ నడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండే వంటే ఆత్మీయత అనురాగం, ఉట్టి పడేలా చేసేవి. తల్లిదండ్రులు, అత్త మామలు, అక్క చెల్లెళ్ళు, అన్నదమ్ములు, బావా మరదళ్ళు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్రతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదల నిలయాలు. పిల్లలు చిన్న వయస్సులో ఉన్నవుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయి పోతే ఎవరి కుటుంబాలు వారివే. అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉదయిస్తాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించినప్పటికీ వంశవృాఎక్షవు వేళ్ళ మూలాలు మాత్రం మొదటి కుటుంబంను అల్లుకునే ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసుకోవాలని సరదాగా గడపాలని కోరుకోవడం అత్యంత సహజం. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుక రించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో.

విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విచ్ఛిన్నమయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత వురోభివృాఎద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీదా తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది.ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. కేవలం ఫోన్ లోనో, మొబైల్ లోనో యోగ క్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం వుట్టి ల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశయోక్తి కాదు. అనేక కుటుం బాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు.

డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలక రించుకునే సమయం చిక్కడం లేదంటే కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరు నాడే వేరు కావురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహాలిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీ యులు దూరం కావడం, కనీసం మనసు లోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కనిపించే దృశ్యం.

కుటుంబ దౌర్జన్యం చట్టం 498-ఎను దుర్వినియోగం చేయడం ద్వారా కొందరు భార్యలు, భర్తలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు బనాయించి వారిని వేధింపులకు గురి చేస్తున్నారు. బోగస్ వరకట్న కేసులు బనాయించడం ద్వారా దేశవ్యాప్తంగా 57 వేల మంది వురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే వురుషులు వివాహం చేసుకోవడానికి వెనుకంజ వేసే పరిస్థితి వస్తుంది. భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న విభేదాలు న్యాయస్థానం వెలుపలనే పరిష్కరించు కోవడం సముచితంగా ఉంటుందని నవంబరు 12 ను జాతీయ కుటుంబ సౌహార్ద్ర దినోత్సవంగా జరువు కోవాలని నిర్ణయించారు.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఉత్తరాఖండ్‌లో యూసీసీ అమలుకు లైన్ క్లియర్

● రిటైర్డ్ జస్టిస్ రంజన దేశాయ్ నేతృత్వంలో కమిటీ ఇప్పటికే ప్యానెల్ 2.33 లక్షల మంది అభిప్రాయాల సేకరణ
ముఖ్యమంత్రి పుష్కర్ ధామీకి చేరిన నివేదిక ● నేడో రేపో శాసనసభలో ఆమోదించే అవకాశం
● లోక్‌సభ ఎన్నికలకు ముందే ప్రక్రియ పూర్తి చేయాలని ప్లాన్ ● ఎన్నికల హామీ మేరకే చర్యలంటున్న ప్రభుత్వం

**జి.వెంకటరమణ**
**9440740015**




యునిఫామ్ సివిల్ కోడ్ పై కేంద్ర ప్రభుత్వం చాలా రోజులుగా సంకేతాలిస్తోంది. దేశమంతా ఇది అమలు చేస్తామని చెబుతోంది. కేంద్రహోం శాఖ కూడా ఈ విషయంపై సీరియస్గానే ఉంది. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం యునిఫామ్ సివిల్ కోడ్ని త్వరలోనే అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. చాలా రోజులుగా మేధోమథనం చేస్తున్న ప్రభుత్వం దీనిపై తుది నివేదికను తయారు చేసినట్టు సమాచారం. రిటైర్డ్ జస్టిస్ రంజన దేశాయ్ నేతృాఎత్వంలో కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ రిపోర్ట్ తయారు చేసింది. వచ్చే రెండజుల్లో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి వుష్కర్ సింగ్ ధామికి ఈ రిపోర్ట్ని అందజేయనుంది కమిటీ.

దీపావళి తరవాత ఉత్తరాఖండ్ ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు పిలువునిచ్చింది. ఈ సమావేశాల్లోనే యునిఫామ్ సివిల్ కోడ్ బిల్ ని ప్రవేశపెట్టనున్నట్టు సమాచారం. ఆ సమావేశాల్లోనే దానికి చట్టబద్ధత కల్పించాలన్న పట్టుదలతో ఉంది ఉత్తరాఖండ్ ప్రభుత్వం. డ్రాఫ్ట్ కమిటీ ముసాయిదా తయారు చేసి ప్రభుత్వానికి ఇస్తుండడంపై రంజన దేశాయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి బిల్ని తయారు చేసే బాధ్యతలు తనకు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

. లోక్సభ ఎన్నికలకు ముందే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్లాన్ చేసుకుంది. ఉత్తరాఖండ్లో యూసీసీకి లైన్ క్లియర్ అయితే...ఈ కోడ్ని అమలు చేయనున్న తొలి రాష్ట్రంగా చరిత్ర సృాఎష్టించనుంది. ఉత్తరాఖండ్ తర్వాత గుజరాత్ లో కూడా 2024 లోక్సభ ఎన్నికలకు ముందు యూనిఫాం సివిల్ కోడ్ను అమలు చేయవచ్చని తెలియజేస్తున్నారు. దీంతో యూసీసీ అమలు చేసే రెండో రాష్ట్రంగా గుజరాత్ అవతరించనుంది.

కాగా బీజేపీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల్లో యూసీసీ కూడా ఉన్న సంగతి తెలిసిందే. భారత రాజ్యాంగంలోని అధికరణ 44 కూడా ఉమ్మడి పౌర స్మృాఎతిని తీసుకురావాలని చెప్తోంది. ఈ అంశంపై ప్రధాని మోదీ గతంలో దేశంలోని అన్ని వర్గాలవారికి, ప్రతి ఒక్కరికీ ఒకే చట్టం అమలు కావాలని చెప్పారు. ఈ సున్నితమైన అంశంపై ముస్లింలను కొందరు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. యూసీసీని తీసుకురావాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నవారు మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నారన్నారు. ఒక దేశం రెండు రకాల వ్యవస్థలను ఎలా అమలు చేయగలదని ప్రశ్నించారు. యూసీసీతో బహుభార్యత్వాన్ని రద్దు చేయనున్నారు. సహజీవనం చేసుకోవాలనుకున్న వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్న నిబంధన పెట్టే అవకాశాలు ఉన్నాయి.

మరోవైవు ఎన్నికలలో ప్రత్యర్థులను ఓడించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత మా మొదటి నిర్ణయాలలో, మేము ఉమ్మడి పౌర సంస్కృాఎతి ముసాయిదా కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసినట్టు అని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి వుష్కర్ సింగ్ ధామి గతంలోనే వెల్లడించారు. ఈ కమిటీ యూసీసీ ముసాయిదాను రూపొందించే ముందు ప్యానెల్ 2.33 లక్షల మంది, వివిధ సంస్థలు, సంస్థలు, గిరిజన సంఘాల అభిప్రాయాలను తీసుకుంది ఉత్తరాఖండ్లో ఉద్భవించిన గంగా మరియు యమునా నదులు ప్రవాహంతో ఈ ప్రాంతం అంతా యుగాలుగా ఆధ్యాత్మికత వెల్లివిరియటంతో పాటు పవిత్ర భూమిగా ప్రజలందరి విశ్వాసం. ఈ క్రమంలోనే ప్రపంచం నలుమూలల నుండి ప్రజలను ఆకర్షిస్తుంది, ఉత్తరాఖండ్ యొక్క ముఖ్యమైన పాత్రను కొనసాగించాల్సిన అవసరం ఉందని ధామి చెప్పడం గమనార్హం. ఐడెంటిటీ వెరిఫికేషన్ లేకుండా, రాష్ట్రం వెలుపల ఉన్న వ్యక్తులు ఇక్కడ స్థిరపడుతుండటం వల్లే ఉత్తరాఖాండ్లో జనాభా పెరగిపోవటంతో పాటు ఇక్కడి సంస్కృాఎతిని దెబ్బతీసే దిశగా దారులు తీస్తోంది, ఇది తనిఖీ చేయవలసి ఉంది, అందుకే.

అక్రమ ఆక్రమణలు, బలవంతవు మతమార్పిడులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి ధామి చెవుతున్న మాట. ఇది వాస్తవం కూడా . ఇప్పటికే ఉత్తరాఖండ్లో 3000 హెక్టార్ల అటవీ భూమిలో ఆక్రమణలను తొలగించడంతో పాటు, బలవంతవు మతమార్పిడులను అరికట్టేందుకు పటిష్టమైన మతమార్పిడి నిరోధక చట్టాన్ని తీసుకొచ్చింది అక్కడి ప్రభుత్వం. ప్రధానంగా వివిధ స్వయం ఉపాధి పథకాలకు యువతను అనుసంధానం చేయటం ఆరంభించడంతో కోవిడ్ -19 మహమ్మారి తర్వాత రాష్ట్రంలో రివర్స్ మైగ్రేషన్ కూడా ప్రారంభమైందని ఈ ప్రాంత వాసులు కూడా చెవుతున్న మాట. ఇక రాష్ట్రానికి పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. డిసెంబర్లో ఇక్కడ పెద్ద పెట్టుబడిదారుల సదస్సు జరగనుంది. పర్వత, మైదాన ప్రాంతాలతో కూడిన రాష్ట్ర విభిన్న భౌగోళిక పరిస్థితుల దృాఎష్ట్యా వివిధ రంగాల్లో పెట్టుబడులు తీసుకురావడానికి 27 ప్రాంతాలకు ప్రత్యేక విధానాలు ఉత్తరాఖండ్ ప్రభుత్వం రూపొందించింది. ఇక ఉత్తరాఖండ్ పెళుసుగా ఉండే హిమాలయాల ఒడిలో ఉంది. జోషిమఠ్లో విపత్తు తర్వాత, పర్యావరణ శాస్త్రం మరియు ఆర్థికాభివృాఎద్ధి మధ్య సమతుల్యతను సాధించడానికి పట్టణాల భారాన్ని మోసే సామర్థ్యాన్ని అధ్యయనం చేస్తుండటం గమనార్హం. దీనికి తోడు చార్ధామ్ యాత్రకు వచ్చే యాత్రికుల సంఖ్య ఇప్పటికే హిమాలయ దేవాలయాలను సందర్శించిన 38 లక్షలకు పైగా మునుపటి రికార్డులను దాటుతుంటంతో పర్యాటకంగానూ ఫలితాలను ఒడిసి పటట్టే ప్రయత్నాలను చేస్తోంది ధామి సర్కార్. గ్రోయింగ్ ఉత్తరాఖండ్, రైజింగ్ ఉత్తరాఖండ్ అనే అంశంపై ఆయన ప్రసంగించారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు యూసీసీ హామీని బిజేపి ఇచ్చింది దానినే ఇప్పుడు అమలు చేస్తున్నట్టు సర్కారు చెవుతోంది.

**యూనిఫాం సివిల్ కోడ్ అంటే**

యూనిఫాం సివిల్ కోడ్ అంటే దేశం మొత్తానికి ఒకే విధమైన చట్టాన్ని రూపొందించి అమలు చేయాలనే ఓ రాజ్యాధికార చట్టం. అది ఆ రాజ్యం అత్యధిక అధికారాలను ఉపయోగించి తీసుకునే నిర్ణయం. ఈ ఏకరూప చట్టంలో భాగంగా ఆ రాజ్యంలోని కుల, మత, జాతి, ప్రాంత, లింగ భేదాలు లేకుండా వివాహం, విడాకులు, ఆస్తి వారసత్వం, దత్తత వంటి ఇతర విషయాలలో అన్ని మత సంఘాలకు ఒకే చట్టం వర్తిస్తుంది. ప్రస్తుతం ఉన్న ముస్లిమ్ వివాహ చట్టం, హిందూవివాహ చట్టం వంటివి లేకుండా ఒకే చట్టం కిందకు అందరూ వస్తారు.

దేశ పౌరులందరికీ ఒకే విధమైన చట్టాలను అమలు చేయడమే ఉమ్మడి పౌరస్మృాఎతి. ఇది అమల్లోకి వస్తే పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వ హక్కులు, జనన మరణాలు, దత్తత ప్రక్రియకు సంబంధించి పౌరులందరికీ ఒకే చట్టం వర్తిస్తుంది. పౌరులందరికీ ఒకే చట్టాన్ని అమలు చేయడానికి ప్రభుత్వాలు కృాఎషి చేయాలని, అప్పుడే సమానత్వ హోదా దక్కుతుందని రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 కూడా చెబుతోంది. హిందూత్వ ఎజెండాతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ ఉమ్మడి పౌరస్మృాఎతిని ఎన్నడో తన మేనిఫెస్టోలో చేర్చింది. తన రాజకీయ ఎజెండాలో అగ్రభాగాన ఉన్న అయోధ్య రామ మందిర నిర్మాణం చేపట్టింది. కశ్మీర్ స్వతంత్ర ప్రతిపత్తి కల్పించిన ఆర్టికల్ 370ను రద్దు చేసింది. ఇప్పుడు ఉమ్మడి పౌరస్మృాఎతిపై దృాఎష్టి సారించింది. దేశవ్యాప్తంగా ఒకేసారి అమలు చేయకుండా ముందు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల నుంచి మొదలు పెట్టే వ్యూహంతో ముందుకు వెళ్తోంది. బీజేపీ పాలిత యూపీ, హిమాచల్ప్రదేశ్, మధ్యప్రదేశ్ యూసీసీని దేశవ్యాప్తంగా అమలు చేయాలని గట్టిగా డిమాండ్ చేస్తూనే ఉన్నాయి.. అయితే, భారతదేశంలో యూనిఫాం సివిల్ కోడ్పై మొదటి పిటిషన్ 2019లో దాఖలు చేశారు. జాతీయ సమైక్యత, లింగ న్యాయం, సమానత్వం, మహిళల గౌరవాన్ని ప్రోత్సహించడానికి యూనిఫాం సివిల్ కోడ్ ని రూపొందించాలని ఇందులో కోరారు. కానీ, ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నవారూ లేకపోలేదు. ఇది భారతదేశంలోని భిన్న సంస్కృాఎతులకు, విశ్వాసాలకు తూట్లు పొడుస్తుందనే వాదన కూడా బలంగా వినిపిస్తుంది.

# గవర్నర్లు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి

● ఇష్టారాజ్యంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనాలు ● రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ● అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ గవర్నర్ పదవికి తీవ్ర కళంకం ● ప్రభుత్వానికి, గవర్నర్ కి మధ్య సంఖ్యత కొరవడుతున్న తీరు ● ఇప్పటికే గవర్నర్ వ్యవస్థని రద్దు చేయాలన్న డిమాండ్

**- జె.జె.సి.పి. బాబూరావు**
**94933 19690.**



స్వాతంత్ర్య భారతదేశంలో నాటి నుండి నేటి దాకా కొన్ని రాష్ట్రాల్లోని గవర్నర్లు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించకుండా తమ ఇష్టారాజ్యంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనాలు సాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఒక రకంగా సమాంతర ప్రభుత్వాలని నడిపిస్తున్నారు. ఆ విధంగా వ్యవహరించే ఆయా గవర్నర్ల రాజకీయ ఆధిపత్య ధోరణులు ప్రజాస్వామ్యంలో ఏమాత్రం సహేతుకం కావు. అంతిమంగా గవర్నర్ల అప్రజాస్వామిక విధానాలు ప్రజాస్వామ్య మనుగడకు తీవ్ర ప్రతిబంధకాలుగా నిలువనుండడం విచారకరం. ఇలాంటి సంకుచిత పరిస్థితుల్లో గవర్నర్ల విధి విధానాలపై అడపాదడపా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. గవర్నర్లు తమ అధికారాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు అనేక సందర్భాలలో వెలువెత్తుతూనే ఉన్నాయి. గవర్నర్ వ్యవస్థ రాజ్యాంగబద్ధమైనదే అయిననూ కూడా ఆయా గవర్నర్లు రాజ్యాంగానికి అతీతంగా ఆయా రాజకీయ పార్టీలకు అనుకులంగా వ్యవహరిస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని రాష్ట్రాలలోని కొందరు గవర్నర్లు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ గవర్నర్ పదవికి తీవ్ర కళంకం తీసుకువస్తున్నారు అనే విషయాన్ని సకల ప్రజానీకం అడపాదడపా ఆవేదనను వెలిబుచ్చడాన్ని చాలా సునిశితంగా గమనించవచ్చు.

గవర్నర్ల అప్రజాస్వామిక కళంక ఘటనలను పరిశీలిస్తే గతంలో తమిళనాడు రాష్ట్రంలో దాదావు 20 బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టిన క్రమంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి మరియు ముఖ్యమంత్రి ఎం. కె. స్టాలిన్ మధ్య ఘర్షణలు మరింతగా చోటుచేసుకున్న పరిణామాలు సంభవించాయి. ఒక దశలో తమిళనాడు అసెంబ్లీ నుండి ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవి సభ నుండి అర్ధాంతరంగా నిష్క్రమించడం దేశవ్యాప్తంగా సంచలనం సృాఎష్టించడమే కాకుండా ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చగా మిగిలింది. ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ కి, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. అలాగే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి, గవర్నర్ కి మధ్య సంఖ్యత కొరవడుతోంది. అదేవిధంగా కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, తెలంగాణ గవర్నర్ తమిళిసై మొదలైన వారు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో వైరాలు కొనితెచ్చుకుంటున్నారు. ఇలా ఇంకా దేశంలోని అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి విధేయులుగా వ్యవహరిస్తుండటం వల్ల తరచూ వివాదాలు చెలరేగుతున్నాయి. తెలంగాణలో గత సంవత్సరం సెప్టెంబర్ నుండి పెండింగులో ఉన్న బిల్లుల్ని గవర్నర్ చాలా ఆలస్యంగా ఆమోదిస్తున్న వ్యవహారతీరుపై ఈ ఏడాది ఏప్రిల్లో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడాన్ని చాలా స్పాఎష్టంగా గమనించవచ్చు. ముఖ్యంగా తెలంగాణ గవర్నర్ తమిళిసై అనుసరిస్తున్న నిరంకుశ అప్రజాస్వామిక విధానాలని నిరశిస్తూ గతంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ చలో రాజభవన్ కి పిలువు ఇచ్చి ఏకంగా 'గవర్నర్ వ్యవస్థని రద్దు చేయాలి' అని నినదిస్తూ పోరుబాట పట్టిన ఘటన ఇంకా తెలంగాణ ప్రజల కళ్ళ ముందు కదలాడుతూనే ఉంది.

పంజాబ్ శాసనసభ ఆమోదించిన బిల్లుల్ని గవర్నర్ బన్వరీలాల్ వురోహిత్ ఏకంగా ఏడు కీలక బిల్లులకు ఆమోదం తెలపకుండా కావాలని కాలయాపన చేస్తున్నారంటూ అమ్ఆద్మీ పార్టీ నేతృాఎత్వంలోని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా దీనిపై కేసును విచారించిన ప్రధాన న్యాయమూర్తి నేతృాఎత్వంలోని న్యాయమూర్తులు జె.బి.పార్థివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య బెంచ్ విచారణ జరిపిన సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం చాలా తీవ్రంగా స్పందించడాన్ని గమనించవచ్చు. కేరళ, తమిళనాడు ప్రభుత్వాల నుంచి ఇదే విధమైన పిటీషన్స్ రావడం గమనార్హం. శాసనసభ ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలపడంలో కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ఎడతెగని జాప్యం చేయడం అందరికి విదితమే. ప్రభుత్వ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం విషయంలోనూ ఆయా గవర్నర్లు అనుసరిస్తున్న వైఖరిని ఎత్తిచూవుతూ పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో ఇప్పటికే పిటిషన్లు దాఖలు చేయడాన్ని సైతం స్పాఎష్టంగా గమనించవచ్చు. ఈ ఘటనలను నిశితంగా పరిశీలిస్తే ముఖ్యంగా 'ప్రతిపక్ష పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయస్థానాల తలువు తట్టే వరకూ గవర్నర్లు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు' అని చాలా స్పాఎష్టంగా విదితమవుతుంది.

'దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి మనం ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉన్నాం. ఇలాంటి వ్యవహారాలను గవర్నర్లు, ముఖ్యమంత్రులే పరిష్కరించుకోవాలి. ప్రత్యేకంగా కోర్టు దాకా రావాల్సిన అవసరం ఎందుకొచ్చింది' అని ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ ప్రశ్నించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. నిజానికి ఆయా గవర్నర్లు కావాలని సమస్యలు సృాఎష్టించకుండా ప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఏవిధమైన సమస్యలు ఉత్పన్న కానేకావు. పైగా కోర్టులకు రావలసిన అవసరం ఎంతమాత్రం ఉండదు అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

'గవర్నర్లు ప్రజల చేత ఎన్నుకోబడినవారు కాదు అనే విషయాన్ని వారు గుర్తెరిగి వ్యవహరిస్తే మంచిది. గవర్నర్లు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరించాలే తప్ప కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి ఏవిధంగాను విధేయులుగా వ్యవహరించకూడదు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తీర్మానాలను లేదా బిల్లులను గవర్నర్ ఆమోదించి తీరాలి. లేదా సవరణలు అవసరం అని భావించిన పక్షంలో వాటిలో సవరణలను ప్రతిపాదించాలి. కాని అవేమీ చేయకుండా నెలల తరబడి లేదా అనేక ఏళ్ళ తరబడి వాటిని ఆమోదించకుండా పెండింగ్లో పెడుతూ గవర్నర్లు కాలయాపన చేస్తుండడం ఇటీవలి కాలంలో హెచ్చుమీరుతుంది. ఈ రకంగా రాష్ట్ర శాసనసభల ఆమోదం పొందిన బిల్లులను ఎటూ తేల్చకుండా వాటి విషయంలో గవర్నర్లు నాన్చివేత ధోరణిని అవలంభించడం సరైనది కాదు. గవర్నర్లు ఈ అలసత్వాన్ని విడనాడాలి. గవర్నర్లు ఈ రకమైన నీచ సంస్కృాఎతికి ముగింపు పలకాలి' అని సుప్రీంకోర్టు ప్రత్యేకంగా పేర్కొనడం గమనార్హం. గవర్నర్ల వ్యవహారతీరుపై ఇంత హెచ్చు తీవ్రతతో ఈ రకంగా సుప్రీం కోర్టు ఘాటుగా ప్రతిస్పందించడాన్ని బట్టి చూస్తే ఆయా గవర్నర్ల రాజకీయ వ్యవహారాలను సమూలంగా ప్రక్షాళన చేసే దిశగా అడుగు ముందుకుపడినట్లుగానే భావించవచ్చు. అందువలన ఇకనైనను ఆయా గవర్నర్లు తమ తమ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామిక దృాఎక్పథంతో రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాల్సిన తక్షణ కర్తవ్యం ఎంతైనా ఉంది.

# ఓటు ఓ వజ్రాయుధం



మరో 7,8 నెలల్లో అంటే 2024 లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతున్నాయి. అయితే ఎప్పటిలాగే మన ఓటుకు వున్న ప్రాధాన్యత అనేది అంతా ఇంతా కాదు. ఎందుకంటే ఓటు అనేది మన జన్మహక్కు,అందులో భాగంగా వజ్రాయుధం వంటి మన ఓటు మంచి పరిపాలన దక్షకుడిని ఎన్నుకోవడానికి ఉపయోగపడుతుంది అనే మాట సత్య దూరం కాదు.అదేవిధంగా మనం వేసే ఓటు ఎంతో కొంత మన తలవ్రాతను, సౌభాగ్యాన్ని మార్చేలా ఉండాలి కానీ మనకు శాపంలా మాత్రం ఎలాంటి పరిస్థితుల్లో మారరాదు. అలాగే ఓ రక్షణ కవచం లాంటి మన ఓటు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృాఎద్ధికి, అంతేకాదు కులాల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు అత్యంత సౌకర్యవంతంగా జీవించేందుకు ఉపయోగపడాలి. అలా కాకుండా కాసులకు కక్కృాఎతి పడి, ఒత్తిడులకు, ప్రలోభాలకు లొంగిపోయి, ప్రజలను మభ్యపెట్టేందుకు కొంతమంది నాయకులు ఇచ్చే తాయిలాలకు ఆశ పడి పొరపాటున మన ఓటును మనం అమ్ముకున్నట్లయితే అంతకుమించిన దౌర్భాగ్యం ఇల లో నైనా కలలో నైనా మనకు మరొకటి ఉండదు కాక ఉండదు. ఒక విధంగా చెప్పాలంటే మనం వేసే ఓటు ఎంతో పరిపక్వతతో కూడినదై ఉండాలి, అపరిపక్వతకు, అవివేకానికి తావు లేకుండా మనమంతా ఎంతో వివేకంతో, పరిణతి తో ఒకటికి పదిసార్లు అలోచించి మరీ మన ఓటు ద్వారా ఒక మంచి ప్రజాసంక్షేమాన్ని కోరే ఒక స్ఫూర్తిదాయకమైన నాయకున్ని ఎన్నుకోవాలి. అలా చేస్తే మనం మన ప్రజాస్వామ్యాన్ని పది కాలాల పాటు ఉద్ధరించగలిగిన వారమవుతాము. ఎందుకంటే ఓటుకు వున్న ప్రత్యేకత, దాని గొప్పతనం గురించి ఎంత చెప్పిన తక్కువే. ఇంకాచెప్పుకుంటూ పోతే ' చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న' చందలా కాకుండా ముందే జాగ్రత్త పడి సామాన్య, పేదల సంక్షేమాన్ని ఆకాంక్షించే వ్యక్తికి మనం ఓటు వేస్తే అది మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్ కు, మన సుఖమయ జీవితానికి ఎంతగానో దోహదపడుతుంది. ఏదిఏమైన ఇప్పుడు ఓటు అనే పదునైనా ఆయుధం వున్నది మన చేతుల్లోనే కాబట్టి, ఆ ఆయుధాన్ని ఏ విధంగా సందిస్తే మన జీవితాలు మూడు వువ్వులు ఆరు కాయలు గా వర్ధిల్లుతాయో మనం పలుమార్లు అలోచించి మరీ మన ఓటును ఉపయోగించుకోవాలి ( సంధించాలి ). ఏమైనా మనం వేయబోయే కోహినూర్ వజ్రం కంటే అత్యంత విలువైన ఓటు ఒక గొప్ప మార్పుకు సంకేతం కావాలి. కానీ వినాశకానికి, అలజడులకు, సంఘర్షణలకు,, అశాంతి వాతావరణానికి కారణభూతం కాకూడదు. కాబట్టి ఓటరు మహాశయులారా అతి త్వరలో రాబోయే 2024 అసెంబ్లీ ఎలక్షన్స్ లో ఇక మనదే అంతిమ, తుది తీర్పు, ఎలాంటి ఆరోగ్యకరమైన లక్షణాలు వున్న ముఖ్యమంత్రిని, ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటామో అంతా మన చేతుల్లోనే. ఒక విధంగా ఓటు అనేది మన విచక్షణకు, జ్ఞానానికి, పరిణతికి పరీక్ష పెట్టే ఓ ఇంధనం లాంటిది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏమైనా మనం వేసే ఓటు మన ప్రగతికి మేలుకొలువులా ఉండాలి, కానీ మనం దోగిన గోతిలో మనమే పడి లబోదిబోమని కొట్టుకునేలా,గుండెలు బాదుకునేలా ఉండకూడదు. ఓటరు మహాశయా నీకు శతకోటి వందనాలు!

**– బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660**

## ప్రజాప్రతినిధుల క్రిమినల్ కేసులు
## త్వరగా పరిష్కరించాలి

హైకోర్టులకు సుప్రీం అదేశం అభినందనీయం. సంవత్సరాలతరబడి పలు కేసులలో ఉండి , సంవత్సరాల తరబడి జైళ్లలో చిప్పకూడు తిన్న ఆర్థికనేరస్తులు , వ్యవస్థలను మానేజ్ చేసుకుని , బెయిల్ పొంది ముఖ్యమంత్రులుగా ను , ఎంపీలుగాను తయారయి రాష్ట్రంలో ఒక అరాచకపాలన సాగిస్తున్నవారికి ఈనాటి సుప్రీం అదేశం చెంపపెట్ట కాగలదు . ఈ ఆదేశాన్ని వెంటనె అమలు పరచెవిధంగా సుప్రీం పర్యవేక్షించాలి. ఎందుకంటె గతంలోకూడా సుప్రీంకొర్టు పలుమార్లు , ఇలాంటిఆదేశాలు ఇచ్చినా కూడా , న్యాయమూర్తులమీదనే రకరకాల పిర్యాదులు చేసిన వారిమీద కూడా ఇంతవరకు చర్యలు తీసుకొలేదు. దీనినిబట్టి ప్రజలు రకరకాల గా భావించేదానికి అవకాశం ఉంది .గతంలో గౌరవనీయులు ఎన్వి రమణగారు సుప్రీం కోర్టు ఛీఫ్ జడ్జి గా ప్రమాణంచేయ్యక ముందే ఆయనమీద కొంతమంది ,అయన ఛీఫ్ జడ్జి గా అర్హతలేదని ఎన్నో ఆరోపణలు చేశారు . వారిమీదకూడా ఇంతవరకు ఏలాంటి చర్యలూ లేవు . ఈఅవకాశాన్ని తీసుకుని ప్రస్తుతం కూడా కొంతమంది ఆర్థికనేరగాళ్ళు కోర్టులను సయితం ప్రభావితం చేస్తున్నారు అన్న భావన ప్రజలలో ఎర్పడింది.కనుక ఇప్పటికయినా కోర్టులు కేసులను త్వరగా పరిష్కరించి , నేరంచేసినవారికి శిక్షలుపడేవిధంగా ముందుకుపోవాల్సిన అవసరం ఉంది . కేసులుత్వరగా పరిష్కరించి నేరస్తులకు శిక్షలు పడితే వ్యవస్తలమీద నమ్మకం పెరుగుతుంది. లేనిఎడల వ్యవస్తలమీద నమ్మకం పొతుంది.

**నార్నెవెంకటసుబ్బయ్య.,**
**929061781**

# బిజినెస్

సూర్య
హైదరాబాద్
ఆదివారం
12 నవంబర్ 2023




## కర్నూలులో రిలయన్స్ ట్రెండ్స్ ప్రారంభం

భారత దేశంలో అతి పెద్ద మరియు వేగముగా వృాఎద్ధి చెందుతున్న అప్పారెల్, ఫుట్వేర్ మరియు యాక్సరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ కర్నూలు క్యాంపు ,కర్నూలు జిల్లాలోని ప్రాంతంలో తమ నాల్గవ నూతన స్టోర్‌ని ప్రారంభించింది. 11770 అడుగుల విస్తీర్ణం గల ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత మరియు ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. అలాగే ఈ స్టోర్ కర్నూలు ప్రాంతవు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటైన ధరలో మరియు తాము చెల్లించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉంది.

ఈ పట్టణానికి చెందిన కస్టమర్లు సంతృాప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మేన్స్ వేర్, కిడ్స్ వేర్ మరియు ఫ్యాషన్ యాక్సరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక మరియు గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఎదురుచూడవచ్చు ప్రత్యేకమైన ప్రారంభోత్సవవు ఆఫర్ కింద రూ.3999 షాపింగ్ చేస్తే రూ.249 కి ఆకర్షనీయమైన బహుమతి పొందవచ్చు. అంతే కాదు రూ.3999 కొనుగోలు పై వినియోగదారులు రూ.2000 విలువగల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారు.





## సంవత్ 2080లో మార్కెట్‌లో దూసుకుపోతున్న
# మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్




సంవత్ 2080లో మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ యొక్క గమనిక, ఫైనాన్షియల్స్, వినియోగం, విచక్షణతో కూడిన వ్యయం, నిర్మాణం రియల్ ఎస్టేట్ మరియు ఎంఎఫ్ఐలు, ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్, న్యూ ఏజ్ ఫిన్టెక్ స్టాక్ల వంటి అధిక వృాఎద్ధిని సాధించే రంగాలపై దృాఎష్టి పెట్టాలని సిఫార్సు చేసింది. నివేదికలో, మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫైనాన్షియల్స్ ముఖ్యంగా పిఎస్యు బ్యాంక్లు మరియు ఎన్బిఎఫ్సిలు బలమైన రుణ వృాఎద్ధిని కొనసాగిస్తాయని ఆశిస్తోంది, అయితే వాటి ఆస్తి నాణ్యత ఆరోగ్యంగా ఉంటుందని ఆశించింది.

అలాగే ముఖ్యంగా వాటి ఇటీవలి పనితీరు తక్కువగా ఉన్న తర్వాత. వాల్యుయేషన్లు సహేతుకమైనవి నవంబర్-డిసెంబర్'2023లో బహుళ రాష్ట్రాల ఎన్నికలతో సంవత్ 2080 ప్రారంభం కానుంది, ఇది మే 2024లో సాధారణ ఎన్నికలకు వేదికను సిద్ధం చేస్తుంది. చారిత్రాత్మకంగా, ఇటువంటి దృాఎశ్యం ఎన్నికల ముందు ర్యాలీకి దారితీసింది. గత ఐదు వరుస లోక్సభ ఎన్నికలలో (అంటే 1999 నుండి 2019 వరకు), ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు (నవంబర్-మే వ్యవధి) ఆరు నెలల వరకు నిఫ్టీ 10-35% ర్యాలీ చేసింది. వినియోగదారుల అభీష్టానుసారం వివిధ రంగాలు - ఆటో, హోటళ్లు, ఆభరణాలు, రియల్ ఎస్టేట్, బిల్డింగ్ మెటీరియల్స్ మొదలైనవి మంచి డిమాండ్ను చూస్తున్నాయని, ఇది భారతదేశం యొక్క బలమైన ఆర్థిక వ్యవస్థ మరియు బలమైన జనాభా దృాఎష్ట్యా కొనసాగే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. కాపెక్స్ పుష్, స్వదేశీకరణపై దృాఎష్టి పెట్టడం, తయారీ స్థావరాన్ని బలోపేతం చేయడానికి పిఎల్ఐ పథకాలు, వ్యూహాత్మక గ్లోబల్ టెక్నాలజీ టై అప్లు మరియు ఎగుమతులను పెంచడంపై దృాఎష్టి పెట్టడం ద్వారా భారతీయ కార్పొరేట్ రంగం బాగా లాభపడుతుందని విశ్వసిస్తోంది. ట్రెండ్ సంవత్ 2080లో సానుకూలంగా ఉండాలని మరియు అనుకూలమైన దేశీయ వాతావరణం దృాఎష్ట్యా, మధ్యం నుండి దీర్ఘకాలిక దృాఎక్పథం వరకు భారతీయ ఈక్విటీలపై సానుకూలంగా ఉందని అభిప్రాయపడింది.

### ప్రధాని మోడీ 'వోకల్ ఫర్ లోకల్'
## పిలుపునకు భారీ స్పందన
### స్థానిక ఉత్పత్తులకు మంచి డిమాండ్



న్యూఢిల్లీ : దీపావళి సందర్భంగా 'వోకల్ ఫర్ లోకల్'ను ప్రోత్సహించాలన్న ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునకు దేశవ్యాప్తంగా భారీ స్పందన లభిస్తోంది. ప్రజలు స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, ఆ ఉత్పత్తిదారులు, తయారీదారుతో 'నమో' యాప్‌లో సెల్ఫీని పంచుకోవాలని ప్రధాని మోడీ పిలుపు ఇచ్చారు. ప్రధాని చొరవతో స్థానిక వస్తువుల అమ్మకాలకు భారీగా ప్రోత్సహం లభిస్తోంది. జీవనోపాధి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న స్థానిక కుటీర పరిశ్రమలదారులు, చేతివృత్తులు, హస్తకళాకారులను బలోపేతం చేయాలన్న సంకల్పంతో ప్రధాని వోకల్ ఫర్ లోకల్‌ను ప్రోత్సహించాలని దేశ ప్రజలను కోరారు. కేంద్రంలో అధికారం చేపట్టిన తరువాత, స్వావలంబన భారతదేశం ప్రతిజ్ఞను తీసుకున్న ప్రధాని మోడీ లోకల్ కోసం వోకల్ మంత్రం సహాయంతో ఈ ప్రచారంతో ప్రజలను కనెక్ట్ చేయడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా చిన్న, స్థానిక చేతివృత్తులవారు, వ్యాపారవేత్తలకు ఆర్థిక, సాంకేతిక సహామం అందించడమే కాకుండా, స్థానిక కళాకారులను, ఉత్పత్తుల పట్ల సామాన్య ప్రజల భావాలకు కూడా ఒక ఉద్యమ రూపం ఇవ్వాలనుకుంటున్నారు. కరోనా మహమ్మారి సమయంలో, భారతదేశ ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాకుండా మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నాశనమైంది. కరోనా కారణంగా, ప్రజల భద్రత కోసం ప్రభుత్వం లాక్‌డౌన్ విధించింది. ఇది ఆర్థిక వ్యవస్థకు భారీ నష్టం కలిగించింది. 3 దశల లాక్‌డౌన్ తరువాత, ప్రభుత్వం కొంత ఉపశమనం అందించడం ప్రారంభించింది. ఆ తరువాత వ్యాపారాన్ని, పరిశ్రమలను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకురావడానికి పెద్ద సమస్యలు ఎదుర్కొన్నారు.

లాక్‌డౌన్ సమయంలో ప్రజల పొదుపు తుడిచిపెట్టుకుపోయినప్పటికీ, జీతాలు చెల్లించకపోవడం, ఉత్పత్తి చేయకపోవడం, సరకులు విక్రయించకపోవడంతో వ్యాపారులు కూడా భారీ నష్టాలను చవి చూశారు. అటువంటి పరిస్థితిలో, ప్రధాని నరేంద్ర మోడీ వ్యాపార, వాణిజ్య వ్యవస్థను తిరిగి ట్రాక్‌లోకి తీసుకురావడానికి ఉపశమన ప్యాకేజీ ప్రకటించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, చిన్న పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం చేకూర్చేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. భారతదేశం డబ్బు మన దేశంలోనే ఉండేలా మరిన్ని స్థానిక వస్తువులు కొనుగోలు చేయాలని ప్రజలను అభ్యర్థించారు. స్థానికుల కోసం గొంతు చించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోడీ స్థానికుల కోసం వోకల్ ప్రభావం ఇప్పుడు మార్కెట్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. దీపావళి అయినా, రక్షా బంధన్ అయినా, హోలీ అయినా, గణేశ్ ఉత్సవ్ అయినా ఇప్పుడు మార్కెట్‌లో స్థానిక వస్తువులకు డిమాండ్ విపరీతంగా పెరుగుతోంది. ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లోని ఖాదీ భండార్ దుకాణంలో, స్థానిక మట్టి దీపాలకు డిమాండ్ ఎక్కువగా ఉంది. దుకాణం సరఫరా సంక్షోభం ఎదుర్కొంటోంది. ఢిల్లీలోని సదర్ బజార్ దేశీయంగా తయారు చేసిన వస్తువులతో నిండి ఉంది. దేశీయ అంచులకు అత్యధిక డిమాండ్ ఉంది. ఒకప్పుడు ఇక్కడ చైనీస్ వస్తువులకు డిమాండ్ ఎక్కువగా ఉండేది. పరిస్థితుల్లో మార్పు వస్తోంది. ప్రజల్లోనూ మార్పు వస్తోంది. స్థానిక తయారీ వస్తువుల కొనుగోళ్లు పెరుగుతున్నాయి. ప్రధాని మోడీ చేసిన వోకల్ ఫర్ లోకల్ విజ్ఞప్తిని అనుసరించి, దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు లభిస్తోంది. ఈ ఉద్యమం పండుగ సీజన్‌లో మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులకు విస్తృత మద్దతు అందించింది. ఈ క్రమంలో దీపావళి పండుగ సందర్భంగా స్థానిక కళాకారులు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులను ప్రోత్సహిస్తున్నారు. మోడీ పిలుపు మేరకు తయారీదారులతో సెల్ఫీలు తీసుకుని నమో యాప్‌లో నమోదు చేసుకుంటున్నారు.

### అతిపెద్ద సెల్లర్ సెలబ్రేషన్‌గా
## అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023




బెంగళూరు : అమెజాన్ తన నెల రోజుల గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023 దేశంలో ఆ చివరి నుంచి ఈ చివరి వరకూ ఉన్న తన కస్టమర్‌లు, విక్రేతలు మరియు బ్రాండ్ భాగస్వాముల కోసం మునుపెన్నడూ లేనంత అత్యుత్తమ షాపింగ్ వేడుకలను చూసింది అని ప్రకటించింది. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023 అక్టోబర్ 8 నుండి ప్రారంభమైంది 24 గంటల ప్రైమ్ ముందస్తు యాక్సెస్‌తో, స్మార్ట్‌ఫోన్‌లు, ప్రీమియం ఎలక్ట్రానిక్స్, హై-క్వాలిటీ టీవీలు, ఆకర్షణీయమైన పుస్తకాలు, ఆరోగ్యం వ్యక్తిగత సంరక్షణ అవసరాలు, ఫ్యాషన్ వస్తువులు, మన్నికైన లగేజ్, గృాఎహాలంకరణ మరియు ఫిట్‌నెస్ గేర్పై ఆకర్షణీయమైన ఆఫర్‌లతో టాప్ బ్రాండ్‌ల నుండి 5,000 కంటే ఎక్కువ కొత్త లాంచ్‌లకు కస్టమర్‌లకు యాక్సెస్ ఇస్తుంది.. 38,000 మందికి పైగా విక్రేతలు తమ అత్యధిక ఒకే రోజు అమ్మకాలను సాధించడంతో మరియు 40 లక్షల కంటే ఎక్కువ మంది కొత్త కస్టమర్‌లు వారి ఇష్టమైన ఉత్పత్తులు మరియు బ్రాండ్‌ల కోసం మొదటిసారిగా షాపింగ్ చేయడంతో, ఇదిఅమెజాన్ ఇండియామరియు దాని భాగస్వాములకు ఎప్పటి కంటే అత్యుత్తమ పండుగ సీజన్. కస్టమర్‌లు రూ 600 కోట్ల కంటే ఎక్కువ ఆదా చేయడంలో సహాయపడే అద్భుతమైన బ్యాంక్ డిస్కౌంట్‌లు మరియు ప్రత్యేకమైన రివార్డ్‌లతో కస్టమర్‌లకు షాపింగ్ మరింత సరసమైనదిగా మరియు సౌకర్యవంతంగా చేయబడింది. అమెజాన్ ఇండియా 19,000+ కంటే ఎక్కువ పిన్-కోడ్‌లకు ప్యాన్ ఇండియా కనీసం ఒక బాక్స్ ఆఫ్ హ్యాపినెస్ అందించింది, 80% మంది కొత్త కస్టమర్‌లు టైర్ 2 మరియు దిగువ పట్టణాల నుండి వచ్చారు. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023 సందర్భంగా లావాదేవీ జరిపిన 48 గంటల్లోనే ప్రైమ్ మెంబర్‌ల నుండి వచ్చిన ఆర్డర్‌లలో దాదాపు సగం డెలివరీ చేయబడ్డాయి. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023 చరిత్రలోనే అతిపెద్దది! కస్టమర్ల ఉత్సవాల్లో భాగమైనందుకు మరియు 40 లక్షల కంటే ఎక్కువ మంది కొత్త కస్టమర్‌లు మొదటిసారిగాఅమెజాన్ ఇండియాలో షాపింగ్ చేయడంతో 110 కోట్ల రికార్డు సందర్శనకు చూడటం మాకు గర్వకారణం. ఈ పండుగ సీజన్‌లో, షాపింగ్ చేసిన మా కస్టమర్‌లలో 80% మంది టైర్ 2-3 నగరాల నుండి వచ్చారు, భారతదేశంలోని అన్ని సేవ అందించదగిన పిన్‌కోడ్‌లకు డెలివరీ చేసే మా బలమైన సామర్థ్యాలను పునరుద్ఘాటించారు. అగ్ర బ్రాండ్‌ల నుండి 5000 కొత్త లాంచ్‌లతో పాటు అత్యధిక విక్రయదారుల భాగస్వామ్యంతో పాటు ఈ సీజన్‌లో ఒకే రోజులో అత్యధిక ప్రైమ్ సైన్ అప్‌లను కూడా మేము చూశాము. భారతదేశంలో మా కార్యకలాపాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అతిపెద్ద వేడుకగా చేసినందుకు మా కస్టమర్‌లు, బ్రాండ్ మరియు బ్యాంక్ భాగస్వాములు, విక్రేతలు మరియు డెలివరీ అసోసియేట్‌లకు హృాఎదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు ఇండియా కన్స్యూమర్ బిజినెస్ కంట్రీ మేనేజర్ మనీష్ తివారీ.

## దీపావళి ముహూరత్ ట్రేడింగ్ టైమ్ ఇదే

- బంగారం, వెండిలో ఏది కొంటే మేలు?
- వెండి కొనుగోలు మేలు అని నిపుణుల సలహా
- ఏడాది కాలంలో 21.25 శాతం రిటర్న్‌లు అందించిన వెండి
- బంగారం నుంచి రిటర్న్‌లు 18 శాతం మాత్రమే



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లకు దీపావళి రోజు సెలవు ఉన్నప్పటికీ ఒక గంట సేపు ట్రేడింగ్ నిర్వహిస్తారు. దానినే ముహూరత్ ట్రేడింగ్ అంటారు. ఈ ఏడాదిలో ముహూరత్ ట్రేడింగ్ ఎంతో ప్రత్యేకమైనదిగా చెప్పుకోవచ్చు. దీపావళి స్పెషల్ ట్రేడింగ్ సమయంలో పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని ఇన్వెస్టర్లు నమ్ముతుంటారు. అందుకే ఈ ముహూరత్ ట్రేడింగ్‌ను అస్సలు మిస్ కారాదని చాలా మంది ఇన్వెస్టర్లు అనుకుంటారు. ఈ ఏడాది 2023 ముహూరత్ ట్రేడింగ్ టైమ్ వివరాలను ఇప్పటికే ముంబయి స్టాక్ ఎక్స్చేంజీ బీఎస్ఈ ప్రకటించిన సంగతి విదితమే. ఈ ముహూరత్ టైమ్‌లో బంగారం, వెండిలో ఏది కొనుగోలు చేస్తే లాభాలు అందుకునే అవకాశంపై మార్కెట్ నిపుణుల అభిప్రాయం ... దీపావళి సందర్భంగా కొత్త పెట్టుబడులు ప్రారంభిస్తే మంచి లాభాలు వస్తాయని భావిస్తారు. భారతీయ యువత ప్రధానంగా మ్యూచువల్ ఫండ్స్, బాండ్లు వంటి వాటిల్లో ఈ దీపావళి రోజు పెట్టుబడులు పెడుతుంటారు. అలాగే వాటి కన్నా బంగారం, వెండి పెట్టుబడులు ముందు వరుసలో ఉంటాయని చెప్పవచ్చు. అయితే, బంగారం, వెండిలో దేనిపై ఇన్వెస్ట్ చేయాలనే విషయంపై చాలా మంది నిర్ణయించుకోలేకపోతుంటారు. కమోడిటీ మార్కెట్ నిపుణుల ప్రకారం, ద్రవ్యోల్బణాన్ని అధిగమించేందుకు బంగారం, వెండి మంచి అవకాశం. ఈ విలువైన ఖనిజాలు ధరలు చాలా రోజులుగా పెరుగుతూనే ఉన్నాయి. ముందు ముందు మరింత పెరిగే అవకాశమే ఉంది. కరోనా మహమ్మారి, రష్యా- ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్ యుధం వంటి అనిశ్చిత పరిస్థితులు ఎదురైనప్పుడు బంగారం, వెండి అనేవి పెట్టుబడిదారుల స్వర్గధామంగా ఉద్భవించాయి. అయితే, వెండిని ఎక్కువగా పారిశ్రామికంగా ఉపయోగిస్తుంటారు. అందుకే ఈ దీపావళికి పెట్టుబడి పెట్టేటప్పుడు బంగారం కంటే వెండి వైపు చూడాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. లోహాల డిమాండ్, సరఫరా పరిమితులను పోల్చి ఈ విషయాలు వెల్లడించారు. మల్టీకమోడిటీ ఎక్స్చేంజీ (ఎంసీఎక్స్) మార్కెట్‌లో నిరుడు దీపావళి నాడు బంగారం ధర 10 గ్రాములకు రూ. 50580 వద్ద ఉంది. ఇప్పుడు ఈ దీపావళికి రూ. 59650 స్థాయికి చేరింది. అంటే బంగారం గత ఏడాది నుంచి ఇప్పటి వరకు 18 శాతం రిటర్న్స్ అందించిందన్నమాట. అదే విధంగా వెండి గత దీపావళికి కిలో రేటు రూ. 57748 వద్ద ఉండగా, ప్రస్తుతం ఎంసీఎక్స్‌లో కిలో రేటు రూ. 70 వేల పైన ట్రేడింగ్ అవుతోంది. ఏడాదిలో 21.25 శాతం రిటర్న్స్ అందించింది.

**ముహూరత్ టైమింగ్స్ 2023**


ఎన్ఎస్ఈ, బీఎస్ఈ సర్క్యులర్ ప్రకారం.. ముహూరత్ ట్రేడింగ్ 2023 ఎప్పుడనేది ఇప్పటికే వెల్లడించాయి. ఆదివారం (12) సాయంత్రం 6 గంటల నుంచి 7.15 గంటల వరకు ఈ ముహూరత్ ట్రేడింగ్ ఉంటుంది. ఇందులో 15 నిమిషాల ప్రీ మార్కెట్ ఓపెనింగ్ సెషన్ 6 నుంచి 6.15 గంటల వరకు ఉంటుంది. ఈక్విటీ, కమోడిటీ డెరివేటివ్స్, కరెన్సీ డెరివేటివ్స్, ఈక్విటీ ఫ్యూచర్స్, ఆప్షన్స్, సెక్యూరిటీస్ లెండింగ్, బారోయింగ్ వంటి వాటిపై ట్రేడింగ్ జరుగుతుంది.

### సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌తో
## నైట్ ఫ్రాంక్ ఇండియా భాగస్వామ్యం

హైదరాబాద్... భారతదేశంలోని వేర్హౌసింగ్ సౌకర్యాల అభివృాఎద్ధి కోసం సెంట్రల్ వేర్హౌసింగ్ కార్పొరేషన్ తన పెట్టుబడిదారుల సదస్సును హైదరాబాద్లో నిర్వహించింది. నేషనల్ మానిటైజేషన్ ప్లాన్ కింద, సెంట్రల్ వేర్హౌసింగ్ కార్పొరేషన్ దేశవ్యాప్తంగా ఉన్న సిడబ్ల్యూసి గోదాములను పిపిపి మోడ్లో డిజైన్ బిల్డ్ ఫైనాన్స్ ఆపరేట్ అండ్ ట్రాన్స్ఫర్ మోడల్లో 45 సంవత్సరాల పాటు రాయితీదారుకి మానిటైజ్ చేస్తోంది మరియు ఆధునీకరిస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ నైట్ ఫ్రాంక్ ఇండియా, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని చట్టబద్ధమైన సంస్థ) యొక్క భూమి పార్శిళ్లను భారతదేశం అంతటా 54 ప్రధాన ప్రదేశాలలో మార్కెటింగ్ చేయడానికి నాలెడ్జ్ పార్ట్నర్గా నియమించబడింది. ఈ 54 ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్రంలో 2 చోట్ల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 4 చోట్ల ఈ అవకాశం ఉంది. తెలంగాణలోని 2 ప్రాంతాలకు అంచనా అభివృాఎద్ధి వ్యయం రూ.71.16 కోట్లు కాగా, మొత్తం 9.52 ఎకరాల విస్తీర్ణంలో గిడ్డంగుల అభివృాఎద్ధికి 6.96 ఎకరాల భూమిని అంచనా వేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేర్హౌసింగ్ అభివృద్ధి కోసం 4 ప్రదేశాలను అందిస్తుంది, దీని అంచనా వ్యయం రూ.181.33 కోట్లు. రాష్ట్రంలోని 4 ప్రాంతాల్లో వేర్హౌసింగ్ అభివృాఎద్ధికి మొత్తం 94.76 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 49.91 ఎకరాల భూమిని అంచనా వేశారు. సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ కేవలం 8 చోట్ల ప్రారంభమైన ఆస్తుల ఆధునీకరణ, మానిటైజేషన్, సరళమైన అద్దె ప్రక్రియ ఇప్పుడు 54 భూ పార్శిళ్లను కవర్ చేసే సమగ్ర కార్యక్రమంగా అభివృాఎద్ధి చెందిందని, సమీప భవిష్యత్తులో ఇది మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

మా విశ్వసనీయ నాలెడ్జ్ పార్ట్నర్ నైట్ ఫ్రాంక్ ఇండియా విధానంలో గోదాములను మానిటైజ్ చేయడం, ఆధునీకరించే ప్రక్రియలో మాకు సలహాలు ఇస్తోంది. మా లక్ష్యం ఆధునీకరణ మరియు విలువ సృాఎష్టికి మించి విస్తరించింది; లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించే మా దేశ దార్శనికతకు మద్దతు ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఆధునీకరించిన మౌలిక సదుపాయాలు మరియు నిర్వహణ సామర్థ్యం నేరుగా గోదాము ఆస్తులకు ఖర్చు ఆదా అవ్వడానికి దారి తీస్తుంది, ఇది ఆర్థిక వ్యవస్థకు సహాయపడుతుంది .

## జనరేటెడ్ విష్ కార్డ్‌లతో కోకా-కోలా దీపావళి వేడుకలు




ఈ దీపావళి సందర్భంగా కోక- కోలా, కళ మరియు సాంకేతికత మార్గదర్శక కలయికను సగర్వంగా పరిచయం చేసింది; వినియోగదారులు తమ దగ్గరి వారికి, ప్రియమైన వారికి వ్యక్తి గతీకరించిన శుభాకాంక్షలను పంపడంలో సహాయపడటానికి ఒక ఉత్తేజకరమైన మార్పును తీసుకు వచ్చింది. ఓపెన్ ఏఐ యొక్క డాల్-ఈ మరియు జిపిటి-4 మోడళ్ల అద్భుతమైన సామర్థ్యాలను ఉపయోగి స్తూ, ఈ పండుగ సీజన్ క్రియేట్ రియల్ మేజిక్/పై స్నేహితులు, కుటుంబ సభ్యులకు ప్రేమ మరియు కాంతితో అద్భుత దీపావళి శుభాకాంక్షలను తెలియజేయవచ్చు. కోక-కోలా ఎల్లప్పుడూ వినియోగదారుల ప్రతిష్ఠాత్మకమైన వేడుకల్లో భాగంగా ఉంటుంది. ఈ సంవత్సరం అది వ్యక్తిగతీకరించిన దీపావళి శుభాకాంక్షలు సృాఎష్టించడానికి ఒక వినూత్న మార్గాన్ని తీసుకువచ్చింది. ఈ వెలుగుల పండుగ వలె అద్భుతమైన, ఉత్సాహభరితమైన శుభాకాంక్షల కార్డ్ ని ఊహించుకోండి, ఇది సంప్రదాయాన్ని వినూత్నతలతో మిళితం చేస్తుంది, పాతకాలవు సందేశాలను వదిలివేస్తుంది. రంగు రంగుల దివ్వెలతో అలంకరించబడిన విష్ కార్డ్ లు మొదలుకొని చమత్కారభరిత ఆటో-రిక్షాలు, భారతీయ మార్కెట్ల క్లాసిక్ గుర్తులు, కోకా-కోలా ఐకానిక్ క్యాన్స్, బాటిల్స్ నుండి రంగురంగుల రంగోలిల వర కు, వినియోగదారులు భారతదేశ దీపావళి హృాఎదయాన్ని ఆవిష్కరించే ఒక కళాఖండాన్ని సృాఎష్టించవచ్చు. భారతదేశం, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక మరియు భూటాన్ అంతటా ఈ ప్రచారం చురుకుగా కొనసాగుతోంది.

కోకా-కోలా జనరేటివ్ ఏఐ గ్లోబల్ హెడ్ ప్రతిక్ థాకర్ మాట్లాడుతూ, కోకా-కోలాలో మేం సంస్కృాఎతి, సృాఎజనా త్మకత, సాంకేతికతల మధ్య చుక్కలను కలుపుతున్నాం. క్రియేట్ రియల్ మ్యాజిక్ ప్లాట్ఫామ్ పై కోకా-కోలా ఆర్కైవ్స్ నుండి ఐకానిక్ సృాఎజనాత్మక అంశాలను ఉపయోగించి అసలైన కళాకృాఎతిని రూపొందిం చడానికి ఏఐని ఉపయోగించాల్సిందిగా వినియోగదారులను ఆహ్వానిస్తోంది. భారతదేశంలో ఏఐని ఉప యోగించి ప్రజలు మరియు సంస్కృాఎతి వేడుక చేసుకునేందుకు మ్యాజిక్వల్లీ దివాలీ శుభాకాంక్షలు కార్డ్ లు సరైన మార్గం. ఇది ఐకానిక్, నిజమైంది, ఇంకా చెప్పాంటే అద్భుత మాయాజాలం. మా తాజా దీపావళి ప్రచారమే అందుకు నిదర్శనం అని అన్నారు.

## పిల్లల శక్తిసామర్థ్యాల వెలికితీసే క్యాచ్ అప్ గ్రోత్



బాల్యం అనేది వేగవంతమైన పెరుగుదల మరియు అభివృద్ధి సమయం. కానీ కొన్నిసార్లు, పిల్లలు వివిధ కార ణాల వల్ల వారి ఎదుగుదలలో జాప్యాన్ని ఎదుర్కొంటారు. అది చూసి తల్లిదండ్రులు తరచుగా అనిశ్చితి భావా లతో పెనుగులాడుతుంటారు, తమ బిడ్డ ఆశించినంతగా ఎందుకు ఎదగడం లేదని ఆశ్చర్యపోతారు. అది కొన్నిసార్లు విపరీతంగా కూడా ఉంటుంది. తగినంత పోషకాలు తీసుకోకపోవడం వల్ల వృాఎద్ధి మందగించడం జరుగుతుంది. ఇది పెరుగుదల బలహీనత, దీర్ఘకాలిక అనారోగ్యాలు లేదా చుట్టూరా ఉండే స్థితిగతులకు దారితీస్తుంది. నేడు, ప్రపంచ వ్యాప్తంగా, ఐదు సంవ త్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు దాదాపు 149 మిలియన్లు ఉన్నారు. వాస్తవానికి, ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క నివేదిక ప్రకారం, 40.6 మిలియన్ల మంది ఐదేళ్లలోపు పిల్లలతో ప్రపంచవ్యాప్తంగా బాల్య పెరుగుదల భారంలో దాదాపు మూడింట ఒక వంతు భారతదేశంలో ఉంది.

**క్యాచ్-అప్ గ్రోత్ అంటే ఏమిటి**

పిల్లల్లో ఎదుగుదల కుంటుపడటానికి పోషకాహార లోపం ప్రధాన కారణం. స్పాంటేనియస్ క్యాచ్-అప్ గ్రోత్ అని పిలువబడే తగినంత పోషకాహారాన్ని పునరుద్ధరించడం ద్వారా పిల్లలు తరచుగా పెరుగుదలను చవిచూస్తారు. ఇది పిల్లలు వారి ప్రారంభ వృాఎద్ధి పథాన్ని తిరిగి పొందడంలో సహాయపడుతుంది. క్షీణించిన అభివృాఎద్ధిని అనుభవించే పిల్లలకు తరచుగా అదనపు కేలరీలు, ప్రోటీన్, సూక్ష్మపోషకాలు అవసరం. ఈ పోషకాలు ద్వంద్వ ప్రయోజనాన్ని అందిస్తాయి, ఇది తగినంతగా తీసుకోని కాలంలో కోల్పోయిన వాటిని తిరిగి నింపడమే కాకుండా మరింత వృాఎద్ధికి తోడ్పడుతాయి. చాలా మంది పిల్లలు పోషకమైన ఆహారాన్ని తీసుకుంటున్నారు; అయినప్పటికీ, సమర్థవంతమైన పోషకాహారం సవాళ్లను పరిష్కరించడం అవసరం. క్యాల్షియం, ఐరన్, జింక్ వంటి మినరల్స్ పిల్లల పెరుగుదల, అభివృాఎద్ధికి కీలకమైనవి. అదనంగా, శారీరక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడాన్ని ప్రోత్సహించడం అనేది పిల్లల మొత్తం శ్రేయస్సును పెంపొందించడంలో కీలకమైన అంశం. సరైన పోషకాహారాన్ని అందించడం అనేది మీ పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, అన్ని దశలలో అభివృాఎద్ధికి కీలకమైనప్పటికీ, చిన్న వయస్సు నుండే పోషకాహార జోక్యం కూడా అవసరం. పోషకాహార లోపాన్ని అర్థం చేసుకోవడం, పరిష్కరించాల్సిన అవసరం ఉంది. తగినంత ఆహారం తీసుకోవడం, తీసుకున్న పోషకాల నుంచి అందాల్సిన మొత్తంలో పోషకాలు శరీరానికి అందకపోవడం, లేదా అసమర్థమైన పోషకాలను తీసుకోవడం వల్ల పోషకాహార లోపం సంభవించవచ్చు. ప్రారంభ దశలోనే పిల్లల జీవితంపై దృాఎష్టి పెడితే అది వారి ఎదుగుదల సామర్థ్యంపై కలిగించే తీవ్రమైన పరిణామాలను తగ్గిస్తుంది, వారు వారి పూర్తి అభివృాఎద్ధి సామర్థ్యాన్ని చేరుకునేలా చేస్తుంది.

చిన్ననాటి పోషకాహారాన్ని మూల్యాంకనం చేయడం అనేది మీ పిల్లవాడు తన వంతు కూరగాయలను విని యోగిస్తున్నారని నిర్ధారించుకోవడం కంటే ఎక్కువగానే ఉంటుంది; అది బహుముఖ ప్రక్రియ కావచ్చు. మంచి పోషకాహారం ముఖ్య ఫలితం సరైన ఎత్తును సాధించడమే కాకుండా అభిజ్ఞా అభివృాఎద్ధికి, రోగనిరోధక పని తీ రును పెంపొందించడానికి కూడా కీలకమైనది. ఎదుగుదలలో వెనుకబడి ఉన్న పిల్లలకు చికిత్స చేసేటప్పుడు ఆరోగ్య సంరక్షణ వైద్యుడిని సంప్రదించడం పరిగణించాలి.

## పిట్టి ఇంజనీరింగ్ లిమిటెడ్ రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు



హైదరాబాద్ 3: ప్రముఖ ఇంజనీరింగ్ కంపెనీ అయిన పిట్టి ఇంజనీరింగ్ లిమిటెడ్, సెప్టెంబర్ 30, 2023తో ముగిసిన రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఇది గత ఏడాదితో 8,809 తో పోలిస్తే విక్రయాల పరిమాణం 10,340 కి పెరిగింది అంటే 17.38 శాతం పెరుగుదల. ఇక ఈ రెండో త్రైమాసికంలో మొత్తం ఆదాయం ఛ 302.85 కోట్లుగా ఉంది, ఇది గత ఆర్ధసంవత్సరంట ఛ 304.54 కోట్లతో పోలిస్తే, 0.55% తగ్గిందనే చెప్పాలి.

ఇక విక్రయాలలో గత అర్ధ ఆర్థిక ఏడాది 17,556 ఎంటటితో పోలిస్తే విక్రయాల పరిమాణం 20,298 ఎంటికి పెరిగింది ఇది15.62 శాతం ఎక్కువ ఇక ఆర్డర్ బుక్ 30 సెప్టెంబర్ 2023 నాటికి ఛ 716 కోట్లుగా ఉంది ఈ ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ, వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్. అక్షయ్ ఎస్ పిట్టి మాట్లాడుతూ, ఈ త్రైమాసికంలో కంపెనీ అత్యధికంగా 10,340 అమ్మకాలను సాధించిందని మరియు ఇప్పటివరకు అత్యధికంగా ఛ 42.56 కోట్ల ఎబిటెడ్ నమోదు చేసిందని చెప్పారు.

### వస్తువుల వారంటీల విషయంలో
## కేంద్రం కీలక నిర్ణయం


- ఇన్‌స్టాల్ చేసిన రోజు నుంచి మాత్రమే వారంటీ అమలు
- కొనుగోలు/ ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన నాటి నుంచి కాదు
- వైట్ గూడ్స్ సంస్థలకు కేంద్రం సూచన



న్యూఢిల్లీ : పండుగ సీజన్‌లో కొత్త వస్తువు కొనుగోలు చేయాలనే ఆలోచన మనలో చాలా మందికి ఉంటుంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలను ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. అటువంటి వస్తువులకు కంపెనీలు వారంటీ ఇస్తుంటాయి. అయితే, వస్తువు ఇన్‌స్టాల్ చేసిన నాటి నుంచి కాకుండా మీరు కొనుగోలు చేసిన నాటి నుంచే వారంటీ వర్తిస్తుంది. ఇప్పట వరకు అటువంటి విధానమే అమలులో ఉంది. అయితే, ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసిన సమయంలో వస్తువును కొనుగోలు చేసిన చాలా రోజుల తరువాత ఇంటికి వస్తువు వస్తుంది. అలాగే ఇన్‌స్టాల్ చేయడానికి మరికొన్ని రోజులు సమయం పడుతుంది. కానీ వారంటీ మాత్రం కొనుగోలు చేసిన తేదీ నుంచే వర్తిస్తుంది. దీనికి చెక్ పెట్టడానికే కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై యూజర్లు వస్తువులు కొనుగోలు చేసిన ప్రొడక్ట్‌ను ఇన్‌స్టాల్ చేసిన రోజు నుంచే వారంటీ అమలు చేయాలని వైట్ గూడ్స్ (కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు) తయారీ సంస్థలు, విక్రేతలను కేంద్రం కోరింది. వస్తువును కొనుగోలు చేసిన తేదీని వారంటీ/ గ్యారంటీగా పరిగణనలోకి తీసుకోకూడదని కేంద్రం స్పష్టం చేసింది.

ఇందులో భాగంగానే వారంటీ విధానంలో మార్పులు చేసుకోవాలని వైట్ గూడ్స్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఇందుకు సంబంధించి పరిశ్రమల సంఘాలు సీఐఐ, ఫిక్కీ, అసోచామ్, పీహెచ్‌డీసీసీఐ, శామ్‌సంగ్, ఎల్జీ, ప్యానాసోనిక్, బ్లూస్టార్, కెంట్, వర్ల్‌పూల్, వోల్టాస్, బాష్, హావెల్స్, ఫిలిప్స్, తోషిబా, డైకిన్, సోనీ, హిటాచి, ఐఎఫ్‌బీ, గోద్రేజ్, హయర్, యూరేకా ఫోర్బ్స్, లైడ్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఈ విషయమై కంపెనీలకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి రోహిత్ కుమార్ లేఖ రాశారు. వినియోగదారుల పరిరక్షణ చట్టం 2019 ప్రకారం, ప్రొడక్టను ఉపయోగించని కాలానికి వారంటీ అమలు చేయడం అనుచిత చర్య అని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం పండుగ సీజన్‌లో పెద్ద ఎత్తున అమ్మకాలు ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో కేంద్రం ఈ దిశగా నిర్ణయం తీసుకుంది.




# మన్ కీ బాత్ 100 ఎపిసోడ్‌ల ప్రస్థానం



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమం ప్రజలకు ఎంతగానో దగ్గరైంది. దేశ ప్రజలతో మమేకం కావాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ రేడియో కార్యక్రమం ద్వారా ప్రధాని మోడీ ప్రజలతో పలు విషయాలపై ప్రతి నెల చివరి ఆదివారం ప్రసంగిస్తారు. అంతర్జాతీయ విషయాలతో పాటు దేశంలోని మారుమూల ప్రాంతాల్లో

**● రాష్ట్రపతి ముర్ముకు 'మన్ కీ బాత్' పుస్తకం అందజేత ● దేశ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్న రేడియో కార్యక్రమం**

జరిగే అంశాలు, భారతీయులు సాధించిన విజయాలు సహా అనేక విషయాలను ప్రధాని మోడీ ప్రజలతో పంచుకుంటారు. మోడీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ 'మన్ కీ బాత్' రేడియో ప్రోగ్రామ్ పలు మైలురాళ్లను సైతం అందుకుంది. ఇటీవలే మన్ కీ బాత్ 100 ఎపిసోడ్‌లు సైతం పూర్తి అయ్యాయి.

దీనికి సంబంధించి వెస్ట్‌ల్యాండ్, బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ సంకలనాన్ని ప్రచురించాయి. ప్రధాని నరేంద్ర మోడీ రేడియో ప్రసారం మన్ కీ బాత్‌పై వెస్ట్‌ల్యాండ్ ప్రచురించిన పుస్తకాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందుకున్నారు. 'ఇగ్నైటింగ్ కలెక్టివ్ గుడ్‌నెస్: మన్ కీ బాత్100' కాపీని బ్లూక్రాఫ్ట్ సీఈఓ అఖిలేష్ మిశ్రా శుక్రవారం రాష్ట్రపతి ముర్ముకు అందజేశారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్‌లో ప్రెసిడెంట్ ముర్ముతో అఖిలేష్ మిశ్రా సమావేశమయ్యారు.మన్ కీ బాత్ రేడియో షో 100 ఎపిసోడ్‌లను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించిన సందర్భంగా ఈ పుస్తకం రూపొందించారు. ఈ పుస్తకం రేడియో షో ప్రయాణానికి సంబంధించి అన్ని అంశాలతో రూపొందించారు. ఇది విలువైన అంతర్‌దృష్టులను అందిస్తుంది. విస్తృతమైన రంగాలు, ప్రాంతాలను కవర్ చేసే సమగ్రమైన, అధ్యాయాల వారీ విశ్లేషణను అందిస్తుంది. మొదటి విభాగం తనకు, దేశానికి మధ్య సమర్థమైన రెండు-మార్గం కమ్యూనికేషన్‌ను ఏర్పాటు చేయడానికి ప్రధాని మోడీ అనుసరించిన ప్రత్యేక విధానాన్ని హైలైట్ చేస్తుంది. రెండవ విభాగం, సామాజిక మార్పు కోసం ప్రధాని మోడీ చేసిన విజ్ఞప్తి దేశ పౌరులకు ఎలా ప్రతిధ్వనిస్తుంది. మూడవ విభాగం భారతదేశం నాగరికత, గొప్పతనాన్ని, నాలుగవ చివరి విభాగం ప్రముఖ రేడియో కార్యక్రమాలకు సంబంధించిన గణాంక డేటాను ప్రదర్శిస్తుంది. అదనంగా, ఈ విభాగం ప్రేక్షకుల, ఎపిసోడ్ కంటెంట్ గుణాత్మక, పరిమాణాత్మక విశ్లేషణను కూడా అందిస్తుంది. ఈ పుస్తకం ఇప్పుడు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంది. దీనికి ప్రధాని మోడీ రాసిన ప్రత్యేక ముందుమాట ఉంది.

# ధరణి తప్పుల తడక: షర్మిల



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కేసీఆర్ మానస పుత్రిక ధరణి తప్పుల తడకని ఆయన ఎన్నికల అఫిడవిట్ చూస్తేనే అర్థమైతుందని వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలా రెడ్డి విరచుకు ఎడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. స్వయానా ముఖ్యమంత్రికి గుంట భూమి ఎక్కువొచ్చిందంటే ఇక సామాన్యుల సంగతి దేవుడెరుగన్నారు. ఉన్నోళ్లకు లేనట్టుగా, లేనోళ్లకు ఉన్నట్టుగా, సర్వే నెంబర్ల దాకా మార్చి చూపించే మాయాజాలమే ధరణి అంటూ వ్యాఖ్యలు చేశారు. గోటితో పోయే దాన్ని గొడ్డలి దాకా తెచ్చినట్లు రాష్ట్రంలో ఏ ఊరు చూసినా ధరణి గోసలే అని అన్నారు. తహశీల్దార్ దగ్గర నుంచి కోర్టుల దాకా ధరణి బాధలే అని చెప్పుకొచ్చారు. రైతుల భూములను గుంజుకొని, కోర్టుల చుట్టూ తిప్పుతూ, ధరణే దైర్యం అని చెప్పడానికి దొరకు ఆయన బందిపోట్లకు సిగ్గుండాలే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ వివాదాల కోసం కాదు.. ముమ్మాటికి దొర భూ దోపిడీ కోసమే తెచ్చుకున్న పథకమని ఆరోపించారు. బందిపోట్ల ఆస్తుల్ని పెంచడానికి అమలు చేసిన పథకం అని అన్నారు. ధరణి తిప్పలు తప్పాల్నంటే దొర నియంత పాలనను బొంద పెట్టుడు ఒక్కటే మార్గమని చెప్పుకొచ్చారు. ఈ ఎన్నికల్ల కారుకు కర్రు కాల్చి వాత పెట్టుడు ఒక్కటే పరిష్కారం అని వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.

# యూసీసీకి ఉత్తరాఖండ్ రెడీ

**● అసెంబ్లీలో ఆమోదం తెలిపే అవకాశం ● నివేదిక రూపకల్పనలో ఐదుగురు సభ్యుల కమిటీ ● తరువాత గుజరాత్‌లో అమలుకు బీజేపీ యోచన**

డెహ్రాడూన్ : యూనిఫామ్ సివిల్ కోడ్ (ఉమ్మడి పౌర స్మృతి-యూసీసీ) అమలు చేయనున్న తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ అవతరించనున్నది. జస్టిస్ (రిటైర్డ్) రంజనా ప్రకాశ్ దేశాయ్ నేతృత్వంలోని కమిటీ తన నివేదికను సమర్పించడంతో ఉత్తరాఖండ్ యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేసిన తొలి రాష్ట్రంగా చరిత్రలో నిలవనున్నది. వచ్చే వారంలో ఈ కోడ్ అమలులోకి వస్తుందని అధికారులు తెలిపారు. జస్టిస్ (రిటైర్డ్) రంజనా దేశాయ్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ మరి రెండు రోజుల్లో ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామికి నివేదికను సమర్పించనున్నదని వారు తెలియజేశారు. శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని దీపావళి అనంతరం నిర్వహిస్తారు. ఆ సమావేశాల్లో యూసీసీ బిల్లును సభ ఆమోదిస్తుంది. అనంతరం అది చట్ట రూపం దాలుస్తుంది. జూన్‌లో, యూనిఫామ్ సివిల్ కోడ్ ముసాయిదా కమిటీ సభ్యుడు, సుప్రీం కోర్టు రిటైర్డ్ జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ మాట్లాడుతూ, ఉత్తరాఖండ్‌కు యూసీసీ అమలు ముసాయిదా పూర్తి అయిందని, త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని వెల్లడించారు. ముసాయిదాతో పాటు నిపుణుల కమిటీ నివేదికను ప్రభుత్వానికి



సమర్పిస్తామని జస్టిస్ దేశాయ్ తెలిపారు. ఆ రాష్ట్రం మాదిరిగానే గుజరాత్ కూడా 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేయవచ్చని బీజేపీ వర్గాలు సూచించాయి,

# గవర్నర్ తమిళిసై దీపావళి శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ ప్రజలకు గవర్నర్ తమిళిసై దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపాల పండుగ చెడుపై ధర్మం సాధించిన విజయాన్ని సూచిస్తుందన్నారు. ఆధునిక కాలపు దురాచారాలను జయించి, శాంతి, సామరస్యం, మత సామరస్యంతో కూడిన సమాజాన్ని నిర్మించడానికి మనకు స్ఫూర్తినిస్తాయని తాను ఖచ్చితంగా అనుకుంటున్నానని తెలిపారు. ఆత్మ నిర్భర్ భారత్ యొక్క నిజమైన స్ఫూర్తితో స్వదేశీ తయారీదారుల జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురాలని చెప్పారు. ఈ పండుగకు స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేయాలని అందరికీ గవర్నర్ విజ్ఞప్తి చేశారు. ఈ దీపావళి మన చుట్టూ ఉన్న ప్రజల జీవితాల్లో వెలుగులు, సంతోషం, శ్రేయస్సు, కొత్త ఆలోచనలను తేవాలని గవర్నర్ తమిళిసై కోరుకున్నారు.

# ఐస్‌లాండ్‌లో ఎమర్జెన్సీ



రెక్‌జావిక్ : అతి శీతల వాతావరణం నెలకొని ఉండే దేశంగా పేరు గాంచిన ఐస్‌లాండ్ ఇప్పుడు వందల సంఖ్యలో భూ ప్రకంపనలతో

**● 14 గంటల్లో 800 భూ ప్రకంపనలు ● రెక్‌జానెస్ ప్రాంతంలో వరుసగా కంపిస్తున్న భూమి ● తీవ్ర భయాందోళనలకు గురవుతున్న ప్రజలు ● అగ్నిపర్వతం బద్దలయ్యే ప్రమాదం ● ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలంటున్న అధికారులు**

హడలిపోతోంది. శుక్రవారం వేకువ జాము నుంచి సాయంత్రం వరకు 800 సార్లు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఆ ప్రకంపనలన్నీ ఒక్క రెక్‌జానెస్ ప్రాంతంలోనే సంభవించాయి. ఐస్‌లాండ్‌లో ప్రస్తుతం ఎమర్జెన్సీ ప్రకటించారు. ముఖ్యంగా, గ్రిండ్‌విక్ ప్రాంతంలో భూ ప్రకంపనల వల్ల ఒక భారీ అగ్నిపర్వతం విస్ఫోటం చెందే అవకాశాలు ఉన్నట్టు అధికారులు భావిస్తున్నారు. దాంతో గ్రిండ్‌విక్ ప్రాంతంలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు చెబుతున్నారు. ఐస్‌లాండ్ రాజధాని నగరం రెక్‌జావిక్‌కు కొద్ది దూరంలో 5.2 తీవ్రతతో రెండు ప్రకంపనలు రాగా, రహదారులు ధ్వంసం అయ్యాయి.

దాంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. కాగా, రెక్‌జానెస్ ప్రాంతంలో అక్టోబర్ నెలాఖరు నుంచి ఇప్పటి వరకు 24 వేల ప్రకంపనలు వచ్చినట్లు గుర్తించారు. ఐస్‌లాండ్ చల్లని దేశమే కాదు, ఇక్కడ అగ్నిపర్వతాల సంఖ్య కూడా ఎక్కువే.

# ఆరు గ్యారంటీలతో అధికారం

**● కేసీఆర్ వడ్లను క్వింటాల్‌కు రూ. 4250 అమ్ముకుండు ● రైతుల వడ్లకు కనీసం రూ. 2000 కూడా ఇవ్వరా? ● టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేసీఆర్ ఫామ్ హౌస్‌లో 200 ఎకరాల్లో వరి పండించి.. కావేరీ సీడ్స్‌కు క్వింటా రూ.4250 చొప్పున అమ్ముకుండు.. కోటి 80 లక్షలు సంపాదించాడని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రైతుల వడ్లను కేసీఆర్ ప్రభుత్వం క్వింటా రూ.2 వేల చొప్పున కూడా కొనడం లేదు. కేసీఆర్ ఇదేనా రైతులపై నీకున్న ప్రేమ... ఇదేనా నువ్వు చెప్పే రైతు ప్రభుత్వం? అని ఆయన ప్రశ్నించారు. శనివారం బెల్లంపల్లి, రామగుండం, ధర్మపురిలలో కాంగ్రెస్ పార్టీ ప్రచార సభల్లో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ అవినీతికి మేడిగడ్డ బలైందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల్లో జరిగిన ప్రతీ అవినీతికి కేసీఆర్ కుటుంబానిదే బాధ్యత అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ మెడిగడ్డకు తీసుకెళ్లిండు..మేడిగడ్డ కుంగిపోయింది.. అన్నారం మిగిలిపోయింది. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం వాన వస్తేనే కుంగిపోయింది..అంత పెద్ద ప్రాజెక్టును ఇసుక మీద ఎవరైనా కడతారా?. అదేమైన పేక మేడనా? ఇసుకపై బ్యారేజీ కడితే అది కుంగిపోయింది..మేడిగడ్డ అణా పైసకు పనికిరాదు.. అన్నారం అక్కరకు రాదు అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బెల్లంపల్లిలో దుర్గం చిన్నయ్య, చెన్నూరులో బాల్క సుమన్ లను ఈ గడ్డ నుంచి తరిమికొట్టాలని.. వాళ్ల అరాచకాలు, దుర్మార్గాలను అంతం చేయాలని పిలుపునిచ్చారు రేవంత్ రెడ్డి.

కాకా వెంకటస్వామి కృషి ఫలితంగా కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాణం పోసుకుందన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో నిలబెట్టిన గొప్ప వ్యక్తి కాకా వెంకటస్వామి అని.. నిరంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఆలోచించిన మహోన్నత వ్యక్తి అన్నారు రేవంత్ రెడ్డి. వివేక్ వెంకటస్వామి వ్యాపారం చేసి కష్టపడి డబ్బులు సంపాదించారని , బాల్క సుమన్ ఏ వ్యాపారం చేసి కోట్లు సంపాదించాడో చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబం మంచిర్యాల జిల్లాను నిర్లక్ష్యం చేసిందని చెప్పిన రేవంత్.. వివేక్, వినోద్ గెలిస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇక్కడి కార్యకర్తలకు కాకా కుటుంబం అండగా ఉంటుందని.. కాకా కుటుంబాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ విజయం ఖాయమైందని, ఆడబిడ్డల ఆశీర్వాదంతో.. రామగుండంలో కాంగ్రెస్ గెలవబోతోందని రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణికి దేశంలో గొప్ప చరిత్ర ఉందని... సింగరేణి ఉత్పత్తే.. దేశం వెలుగులకు కారణని చెప్పారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపిందే కాంగ్రెస్ అని.. తెలంగాణ ప్రకటన ఆలస్యం అయితే.. ఢిల్లీలో ఒత్తిడి తెచ్చామని తెలిపారు. సబ్బండవర్గాలను ఏకం చేసిందే కాంగ్రెస్ పార్టే అన్నారు. సింగరేణి కార్మికుల పోరాటమే.. తెలంగాణ రాష్ట్రమన్నారు.

60 ఏళ్ల ఏండ్ల కలను సాకారం చేసిందే కాంగ్రెస్ అన్నారు. సింగరేణి కార్మికులకు కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేరాయా?.. ఓపెన్ కాస్ట్ మైనింగ్ మూసేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రామగుండం ఎమ్మెల్యే ఒక బందిపోటు దొంగని రేవంత్ నిప్పులు చెరిగారు. సింగరేణి ఎన్నికల్లో గెలిచే సత్తా కేసీఆర్ కు లేదని.. అందుకే హైకోర్టుకెళ్లి వాయిదాలు తెచ్చుకున్నారని విమర్శించారు. కాకా చొరవతోనే సింగరేణి బతికిందని చెప్పారు రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షావుల్లో సన్నబియ్యం ఇవ్వాలన్నా.. రూ.500లకే ఇంటికి సిలిండర్ రావాలన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీ పేటెంట్..కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి తీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధరణి తీసేస్తే రైతు బంధు రాదని కేసీఆర్ అబద్ధపు ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు.

# కాంగ్రెస్‌లోకి నేనా..?

**● చేరట్లేదంటూ రాములమ్మ క్లారిటీ ● విజయశాంతి వస్తున్నారంటూ ప్రకటించిన మల్లు రవి ● ఏ క్షణమైనా పార్టీలో చేరే అవకాశం ఉందని వెల్లడి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ ఎంపీ, ఫైర్ బ్రాండ్ విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ పెద్ద ఎత్తున వార్తలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నేత మల్లురవి సైతం కాంగ్రెస్‌లోకి విజయశాంతి రాకను ధృవీకరించారని, ఆమె మరో రెండు మూడు రోజుల్లో బీజేపీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరుబోతున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్‌లో చేరుతున్నానంటూ వస్తోన్న వార్తలపై విజయశాంతి స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానంటూ వస్తున్న వార్తలన్నీ తప్పని ఆమె కొట్టి పారేశారు. బీజేపీని వీడటం లేదని.. అదంతా తప్పుడు ప్రచారమని క్లారిటీ ఇచ్చారు. బీజేపీని వీడుతున్నారన్న వార్తలను ఆమె ఖండించారు. ఇవాళ పరేడ్ గ్రౌండ్‌లో ప్రధాని మోడీ సభకు హాజరైన తాను.. బీజేపీని ఎందుకు వీడుతానో అర్థం చేసుకోవాలన్నారు. పార్టీ మార్పు వార్తలపై ఎట్టకేలకు విజయశాంతి క్లారిటీ ఇవ్వడంతో ఆ వార్తలకు చెక్ పడింది.

అయితే నేడో, రేపో హస్తం తీర్థం విజయశాంతి పుచ్చుకోనున్నారంటూ కు పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి వెల్లడించడం గమనార్హం. కంటోన్మెంట్‌లో గద్దర్ కుమార్తె వెన్నెలను గెలిపించడానికి పార్టీ నాయకులు కలిసికట్టుగా పని చేస్తున్నారని 30న జరిగే ఓట్ల యుద్ధంలో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించడానికి ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు. రాష్ట్రంలో 85 నుంచి 95 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించి.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



# అర్హులందరికీ 100 శాతం సంక్షేమ పథకాలు : హోమ్ మంత్రి తానేటి వనిత

కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రజలకు మేలైన సేవలు అందించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ బాధ్యతతో పని చేయాలని రాష్ట్ర హోంమంత్రి, ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం 159వ రోజు కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులతో కలిసి హోంమంత్రి పర్యటించారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి బాగోగులను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా వారి కుటుంబాలకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా 100 శాతం సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమంపై ముద్రించిన బుక్లెట్ అందిస్తూ ప్రతి కుటుంబానికి అంకెలతో సహా వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుకు జవాబు దారీ వహిస్తూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సీఎం రూపొందించారన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులను తానేటి వనిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పారిశ్రామిక ప్రగతిలో ఏపీ 3వ స్థానం

● ఇందుకే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలి ● గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా మౌలిక సదుపాయాలు

● వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వృద్ధిరేటు 2018–19లో 3.2 శాతం ఉండగా, 2021–22 నాటికి 12.8 శాతానికి పెరిగిందని ప్రస్తుతం పారిశ్రామిక వృద్ధి రేటులో ఆంధ్ర ప్రదేశ్ దేశంలోనే 3 వ స్థానంలో ఉండగా గత చంద్రబాబు పాలనలో 22వ స్థానంలో ఉందని ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలన్న వాదనకు ఇదే సరైన సమాధానమని రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో దేశంలోనే అగ్రగామిగా విశాఖ : ఏపీ ప్రభుత్వం చేస్తున్న కృషితో రోడ్డు ప్రమాదాల్లో 34.5% తగ్గింపుతో రోడ్డు భద్రతలో వైజాగ్ భారతదేశంలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ఈ అద్భుతమైన ఫలితం సాధించడంలో వైజాగ్ పోలీసులు, జివిఎంసి కృషి అమోఘమైనదన్నారు. భద్రతా మౌలిక సదుపాయాలు పెంచడం, ప్రజలతో సన్నిహితంగా ఉండటం ఉత్తమ ఫలితాలనిచ్చిందని అన్నారు. గుడ్ గవర్నెన్స్ కు ఇది చక్కటి ఉదాహరణ అన్నారు. పురందేశ్వరికి ప్రజలపై చులకన భావన : పురందేశ్వరి ప్రజల తెలివితేటలపై చాలా చులకన భావంతో ఉండడం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో మద్యం వ్యాఎతులు 50 లక్షల మంది అంటూ దిగ్భ్రాంతి కలిగించే అబద్ధాన్ని అవలీలగా చెప్పడం అవివేకమని అన్నారు. కంటి శుక్లం ఆపరేషన్ చేయించుకుని కుడి కంటికి కట్టుకట్టుకున్న బావ ఎడమ కంటిలో ఆనందం చూడటం కోసమే ఆమె ఇలాంటి అసత్యాలు వల్లిస్తున్నారని మండిపడ్డారు.

గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా మౌలిక సదుపాయాలు : గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా రాష్ట్రంలో సీఎం జగన్ కల్పించిన మౌలిక సదుపాయాలు దేశానికే ఆదర్శమని అన్నారు. 15వేలు పైచిలుకు గ్రామపరివాలయాలు, 10,778 రైతు భరోసా కేంద్రాలు, 10,032 విలేజ్ క్లినిక్ లు, 542 అర్బన్ హెల్త్ కేర్ సెంటర్లు గ్రామ స్వరాజ్యంలో సీఎం జగన్ తెచ్చిన పెనుమార్పులని విజయసాయిరెడ్డి అన్నారు.

# ఘనంగా పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు..

● పెద్ద శేష వాహనంపై సిరులతల్లి దర్శనం ● భక్తుల కోలాటాలు, చెక్కభజనలతో కనుల పండువగా

● భారీగా హాజరైన భక్తజనం ● కికిటలాడిన తిరుచానూరు ఆలయ నాలుగు మాడ వీధుల్లో

తిరుచానూరు: తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రెండవ రోజు ఏడు తలలు పెద్దశేషవాహనంపై బద్రీ నారాయణుడి అలంకారంలో అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. అశ్వాలు, వృఎషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. వాహనసేవలో అడుగడుగునా భక్తులు కొబ్బరికాయలు, కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు.

పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో రెండవ వాహనం పెద్దశేషుడు. లక్ష్మి సహితుడైన శ్రీవారికి దాసుడిగా, సఖుడిగా, శయ్యగా, సింహాసనంగా, ఛత్రంగా సమయోచితంగా సేవలందిస్తారు. అభయ వరదహస్త అయిన శ్రీవారి పట్టమహిషి అలిమేలు మంగకు వాహనపై తన విశేష జ్ఞానబలాలకు తోడైన దాస్యభక్తిని తెలియజేస్తున్నారు. సర్పరాజైన శేషుని వాహన సేవను తిలకించిన వారికి యోగశక్తి కలుగుతుంది.

ఈ రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు అమ్మవారు హంస వాహనంపై భక్తులకు కనువిందు చేయనున్నారు. వాహన సేవల్లో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్స్వామి, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, చంద్రగిరి ఎం.ఎల్.ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు, జేఈవో వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్, విజివో బాలి రెడ్డి, ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు బాబు స్వామి, సూపరిండెంట్ శేషగిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్ గణేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# పది దాటిన తర్వాత ప్రసంగాలా - అయితే 'విజిల్' వేయడమే




రాజకీయ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని వినూత్నంగా చేస్తున్నారు. యువతను ఆకట్టుకునేందుకు రీల్స్ చేస్తూ.. పార్టీ సాంగ్స్తో జోరుగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ఇది రాత్రి పది అయినా కొన్నిచోట్ల తగ్గడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలా మీరు కూడా సమస్య ఎదుర్కొంటే.. ఏమి చెయ్యాలో ఆలోచిస్తున్నారా.. అయితే దానికి ఓ పరిష్కారం ఉంది. అదే సీ–విజల్ యాప్. అది ఎలా వాడాలో తెలుసుకుందాం..!

రాష్ట్రంలోని కొంత మంది నాయకులు రాత్రి పది గంటలు దాటినా.. ప్రచారంతో సామాన్యప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ఆ సమయంలో ఉద్యోగం చేసుకుని వచ్చి ప్రశాంతంగా నిద్రపోదం అనుకుంటే.. రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాటలను అధిక శబ్దాలతో పెట్టి ప్రచారం చేస్తున్నారు. దీంతో ఆయా ప్రాంత ప్రజలు సహించలేక కొంత మంది వ్యక్తుల ప్రచారం చేసే వ్యక్తులను నిలదీస్తున్నారు. మరికొందరు సీ–విజల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. గత వారం రోజులుగా ఇలాంటి ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ఈ ఫిర్యాదు అందగానే అధికారులు అప్రమత్తమై ఆ సమస్యను పరిష్కరించే పనిలో పడుతున్నారు. అయితే ఈ సమస్య మీకు ఎదురైతే ఎలా సీ- విజల్ యాప్లో కంప్లెయింట్ చేయాలని అనుకుంటున్నారా.. దానికి కొన్ని పద్దతులు ఉన్నాయి. అవి ఏంటో తెలుసుకుందాం. ఈ యాప్స్ డౌన్లోడ్ చేసుకోండి.. ఎన్నికల్లో జరిగే అక్రమాలను అడ్డుకోండి రాష్ట్రంలో ఎన్నికల దృఎష్ట్యా రాజకీయ నాయకులు ప్రచారంలో బిజీగా గడువుతున్నారు. అయితే ఎన్నికల సంఘం ప్రచారంలో కొన్ని నియమాలను ఏర్పాటు చేసింది. వాటిని ఎవరైనా అతిక్రమిస్తే సీ–విజల్ యాప్ ద్వారా పిర్యాదు చేసే అవకాశాన్ని కల్పించింది. మీ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఓటర్లను ఎవరైనా ప్రభావితం చేస్తే ఈ యాప్ ద్వారా అధికారులకు తెలపవచ్చు. అధికారులకు ఫిర్యాదు అందిన 100 నిమిషాల లోపు సమస్యను పరిష్కరించి.. ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచుతారు. ఎన్నికల వేళ ప్రచార రథాలకు భారీగా డిమాండ్ ఈ సీ- విజల్ యావ్ను అన్ని రకాల ఫోన్లలోను వినియోగించవచ్చు. గూగుల్ ప్లేస్టోర్లోకి వెళ్లి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. అనంతరం ఫోన్ నంబరు, పేరుతో లాగిన్ అవ్వొచ్చు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలను అరికట్టేందుకు ఈ యాప్ ఉపయోగపడుతోంది. ఎన్నికల నిబంధనల ప్రకారం ఫిర్యాదును సంబంధిత అధికారులు 100 నిమిషాల్లో పరిష్కరించాలి. ఫిర్యాదుదారు వివరాలను ఎవరికి తెలియ నివ్వరు. ఈ యాప్ ద్వారా చేసే ఫిర్యాదులు నియోజకవర్గానికి ఐదు చొప్పున ఏర్పాటైన ఫ్లయింగ్ స్క్వాడ్ బృఎందాలకు వెళ్తాయి. అనంతరం జీపీఎస్ ద్వారా సమస్య ఉన్న ప్రాంతానికి చేరుకుని అధికారులు చర్యలు తీసుకుంటారు. ఎన్నికల ప్రకటన వెలువడిన రోజు నుంచి ఇప్పటివరకు భాగ్యనగరం పరిధిలో సీ–విజల్ యాప్ ద్వారా 306 ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు. వాటిలో సగం ఫ్లెక్సీలు, గోడపత్రికలకు సంబంధించినవే ఉన్నాయి. 5 శాతం రాత్రి సమయాల్లో ప్రచారంపై చేస్తున్న వాటిపై ఉన్నయాని అధికారులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ఫిర్యాదు

## ఎన్నికల నిబంధనలు అతిక్రమించినట్టు ఆరోపణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ,నవంబర్ 11: పదేండ్ల వైఫల్యాలపై కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన ప్రకటనలు ప్రకంపనలు సృఎష్టిస్తున్నాయి. కాంగ్రెస్ యాడ్స్ ఆపాలని ఎన్నికల సంఘంపై బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. టీవీ యాడ్స్ పేరుతో కాంగ్రెస్ ఎన్నికల కోడ్ అతిక్రమించిందని బీఆర్ఎస్ లీగల్ టీమ్ ప్రతినిధి సోమా భరత్ అన్నారు. ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇవ్వకుండానే ఇచ్చినట్లు మీడియాను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియా వేదికల నుంచి ఆ వీడియోలను తెప్పించామని, కాంగ్రెస్ పార్టీ యాడ్లు ఈసీకి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీపై ఎన్నికల సంఘం సీరియస్ అయిందని ఆయన తెలిపారు. ఇక నుంచి ఇలాంటి పనులు అవుకోవాలని, లేదంటే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించినట్లు సోమా భరత్ పేర్కొన్నారు. అన్ని రకాల నిబంధనలు పాటించినా కాంగ్రెస్ యాడ్స్ పై, బీఆర్ఎస్ ఒత్తిడితో ఈసీ నిబంధనలు విధించడం సరికాదని కాంగ్రెస్ పేర్కొంది. ప్రకటనలు ఆపగలరేమో,ప్రజాతీర్పును ఆపలేరని స్పష్టం చేసింది. యాడ్స్ తో బీఆర్ఎస్ వణికిపోతోందని విమర్శించింది. కాంగ్రెస్ రూపొందించిన యాడ్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్నాయి. మార్పు కావాలి– కాంగ్రెస్ రావాలి పేరుతో ఓ సెటైరికల్ క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. 40 సెకన్ల నిడివి ఉండే ఓ షార్ట్ వీడియోను రూపొందించింది. కేసీఆర్ డూప్ను రంగంలోకి దించింది. కేసీఆర్ నిర్వహించే ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలను పోలిన విధంగా సెటప్ చేసి యాడ్స్ చేసింది. కాంగ్రెస్ రూపొందించిన యాడ్స్ చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. ప్రజల దృఎష్టిని ఆకర్షించాయి. నిరుద్యోగులు, రైతులు, ధరణి పోర్టల్, రైతుల ఆత్మహత్యలు వంటి అంశాలపై కాంగ్రెస్ యాడ్స్ రూపొందించింది. ప్రతి యాడ్ లో కారు పంక్చర్ పేరుతో వినూత్న రీతిలో ప్రకటనలు రూపొందించింది. ఈ యాడ్స్ ప్రజల్లోకి వేగంగా వెళ్తోన్నాయి. కేసీఆర్ డూప్ ప్రసంగిస్తోండగా.. వాటికి పక్క నుంచి కౌంటర్లు ఇస్తోండటం ఈ క్యాంపెయిన్ ప్రత్యేకంగా రూపొందించారు. ఇదివరకు కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ప్రచారాలను చేపట్టింది.



# దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తోంది

● కార్యకర్తలే కాంగ్రెస్‌కు బలమైన పునాది ● కేంద్రంలో కాంగ్రెస్ వస్తేనే ఏపీలో అభివృద్ధి

● తెలంగాణలో గెలుపు గ్యారంటీ ● కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తోందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి కేంద్రంలో అధికారం చేపడుతుందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ స్పష్టం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన సి డబుల్యూసి సభ్యులు డాక్టర్ ఎన్. రఘువీరా రెడ్డి తో కలిసి శనివారం విజయవాడలోని ఏపీ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ కు విచ్చేశారు. పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆయనకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. దుశ్శాలువతో సన్మానించి, కొండపల్లి బొమ్మను జ్ఞాపికగా అందజేశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, కేంద్ర మాజీ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ల చిత్ర పటాలకు ముందుగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదాతో పాటు అన్ని విభజన హామీలు అమలవుతాయని తేల్చి చెప్పారు. కష్టించి పని చేయాలని, నమ్మకం కోల్పోకుండా సమస్యలపై పోరాడాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోనియా, ఖర్గే, రాహుల్ గాంధీ నాయకత్వంలోనే సమ న్యాయం జరిగే ప్రభుత్వం ఏర్పడుతుందని తేల్చి చెప్పారు. తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని చెప్పిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ ఆంధ్రప్రదేశ్ లోనూ పార్టీ అధికారంలోకి వచ్చే సమయం దగ్గర పడింది అని చెప్పారు. ఎప్పుడు అనేది కార్యకర్తల చేతుల్లోనే ఉందని, కష్టించి పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో తప్పక గుర్తింపు లభిస్తుంది అన్నారు. నేటి కార్యకర్తలే రేపటి నాయకులు అన్నారు. రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదన్న డీకే శివ కుమార్, హీరోలు జీరోలు... జీరోలు హీరోలు అవుతారన్నారు. ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ విజయానికి కృఎషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ది గొప్ప చరిత్ర అని, దేశ చరిత్రే.. కాంగ్రెస్ పార్టీ చరిత్ర అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గిడుగు రుద్రరాజు నేతృఎత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ఎంతో కృఎషి జరుగుతుందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ ప్రశంసించారు. ఇటువంటి నాయకత్వంలో పార్టీ పునర్ వైభవం సాధిస్తుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. ప్రాంతీయ పార్టీలు అయిన వైసీపీ, టీడీపీ వల్ల ఉపయోగం లేదని డీకే శివ కుమార్ తేల్చి చెప్పారు. కేంద్రం సహాయం మీదే రాష్ట్ర అభివృఎద్ధి ఆధారపడి ఉంటుంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ప్రాంతీయ పార్టీలు అన్నీ కుటుంబ పార్టీలే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన చరిత్రాత్మక అవసరం ఉందని ఆయన తెలిపారు. ముందుగా కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ గురించి పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కార్యకర్తలకు వివరిస్తూ ఇప్పటి వరకూ ఎనిమిది సార్లు ఎమ్మెల్యే గా గెలుపొందిన ఆయన పార్టీకి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ఎన్నో ఒత్తిడులు ఎదురైనా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని తెలిపారు. అనంతరం డాక్టర్ ఎన్. రఘువీరా రెడ్డి మాట్లాడుతూ డీకే శివ కుమార్ కాంగ్రెస్ పార్టీకే పెద్ద ఆస్తి అన్నారు. పార్టీ పరంగా దేశంలో ఎక్కడ సమస్యలు ఉత్పన్నం అయినా ట్రబుల్ షూటర్ లా వెళ్లి సమస్యలు పరిష్కరిస్తారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ పునర్జీవానికి ముఖ్య కారణం డీకే ని అన్నారు. కేంద్రం లోని బీజేపి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా కాంగ్రెస్ కోసమే నిలబడ్డ గొప్ప వ్యక్తి అని చెప్పారు. ముందుగా కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్, డాక్టర్ ఎన్. రఘువీరా రెడ్డి, పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తో కలిసి బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి చిత్ర పటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మ శ్రీ, రాకేష్ రెడ్డి, విజయవాడ కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బుర్రా కిరణ్, కృఎష్ణా జిల్లా అధ్యక్షుడు సంజీవ రెడ్డి, నరసరావు పేట జిల్లా అధ్యక్షుడు అలగ్జాండర్ సుధాకర్, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు ఎమ్. శేఖర్ (బాబ్జి), మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లాం తాంతియా కుమారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామారావు, పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాలు, నగరాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రమోహన్ మృతి పట్ల సీఎం జగన్ దిగ్భ్రాంతి



గుంటూరు : సినీ నటుడు చంద్రమోహన్ మృఎతి పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ నటుడు చంద్రమోహన్ గారు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూయడం బాధాకరం. తొలి సినిమాకే నంది అవార్డును గెలుచుకున్న ఆయన తెలుగు, తమిళ భాషల్లో వందలాది సినిమాల్లో నటించి తెలుగు ప్రజల హృఎదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. చంద్రమోహన్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.

# ఏపీ ప్రజలకు సీఎం జగన్ శుభాకాంక్షలు

అమరావతి.. ఏపీ ప్రజలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీతో పాటు యావత్తు తెలుగు ప్రజలకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. దీపావళి అంటే కాంతి–వెలుగు అని పేర్కొన్నారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగాప్రతి ఒక్కరూ దీపావళి పండుగను జరుపుకుంటారన్నారు. తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సందపలు, సౌభాగ్యాలు, విజయాలు కలిగాలని ఆయన కోరుకున్నారు. ప్రజల జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో ఆనంద కాంతులు విరాజిల్లాలని సీఎం జగన్ కోరుకున్నారు.

# ఒక్కసారి అవకాశమిస్తే ఏపీని తాకట్టు పెట్టేశారు

## మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ



గుంటూరు : అధికారం ఉంటే రాష్ట్రాన్ని ఎలా దోచేయవచ్చొ జగన్ నిరూపించారని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ 16 నెలల పాటు జైల్లో ఉండి ఎలా దోచుకోవచ్చో రీసెర్చి చేశారన్నారు. ఏపీని జగన్ సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఏపీకి జగన్ ఎందుకు అవసరం లేదో వంద కారణాలు చెబుతామని, వంద కారణాలతో పుస్తకం వేస్తామని తెలిపారు. పోలవరం కట్టలేదని, రాజధాని లేకుండా చేశారని విరుచుకుపడ్డారు. ఒకసారి అవకాశం ఇస్తే ఏపీని తెలంగాణకు తాకట్టు పెట్టారని ఆరోపించారు. మరోసారి అవకాశం ఇస్తే బ్రిటీష్ వాడికి అమ్మేస్తారని ఆయన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్కు సీఎం జగన్ ఎందుకు కావాలో ఒక్క కారణం చెబితే చాలని టీడీపీ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గుంటూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి జగన్ ఎందుకు అవసరం లేదో వంద కారణాలతో పుస్తకమే ముద్రించవచ్చని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ను తెలంగాణకు తాకట్టు పెట్టినందుకా? లేక రాజధాని లేకుండా చేసినందుకా? జగన్ మళ్లీ సీఎం కావాలనుకుంటున్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని ఆయన సర్వనాశనం చేశారు. 2019 నాటికి పోలవరం నిర్మాణాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు 75 శాతం పూర్తి చేసి ఇచ్చారు. మిగిలిన 25 శాతం పూర్తి చేయకుండా జగన్ పూర్తిగా నాశనం చేశారని కన్నా మండిపడ్డారు.

# ఏపీ మంత్రి బొత్స గుండెకు శస్త్ర చికిత్స విజయవంతం



హైదరాబాద్: ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణకు వైద్యులు విజయవంతంగా గుండె శస్త్ర చికిత్స చేశారు. శృఎంగవరపుకోటలో జరిగిన వైసీపీ బస్సు యాత్రలోనే మంత్రి బొత్స అస్వస్థతకు గురయ్యారు. గుండె సంబంధిత వ్యాధితో గత వారం రోజుల నుంచి మంత్రి బొత్స ఇబ్బంది పడుతున్నారు. విశాఖలో వైద్య పరీక్షలు అనంతరం మెరుగైన చికిత్స కోసం మంత్రి బొత్సను కుటుంబ సభ్యులు హైదరాబాద్కు తరలించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక వైద్య బృఎందం పర్యవేక్షణలో ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. నెల రోజుల వరకు హైదరాబాద్ ఆసుపత్రిలోనే విశ్రాంతి తీసుకోవాలని వైద్య బృఎందం సూచించింది.

## మైనార్టీ దినోత్సవం నిర్వహించే

# అర్హత జగన్‌కి లేదు

● చంద్రబాబు పాలనతోనే మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం

● టీడీపీ జాతీయ కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : మైనార్టీ ద్రోహి జగన్ రెడ్డికి మైనార్టీ దినోత్సవం నిర్వహించే అర్హత లేదని టీడీపీ నేతలు అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సంధర్భంగా మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నేతలు పూలమాళలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సంధర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ....మైనార్టీ ఓట్లతో గద్దెనెక్కిన జగన్ రెడ్డి వారిని అన్ని విధాల దగా చేస్తున్నారు. జగన్ రెడ్డి నేడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సభలో పచ్చి అబద్దాలు చెప్పారు. సీఎం జగన్ రెడ్డి అబద్ధం అనే పదానికి పర్యాయపదంగా మారారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నవరత్నాలతో అందరికీ ఇస్తున్న పథకాలను సైతం మైనారిటీ బడ్జెట్లో లెక్కించి తిమ్మిని బమ్మిని చేసి గత ప్రభుత్వ పథకాలను తుంగలో తొక్కి వంచిస్తున్నారు. 2019 జూన్ నుండి ఇప్పటి వరకు దాదాపు రూ.2వేల కోట్ల మైనారిటీ నిధులను దారి మళ్లించారు. స్వయం ఉపాధి యూనిట్లకు స్వస్తి పలికి.. ముస్లిం, క్రైస్తవ మైనారిటీ యువత స్వావలంబనకు ముగింపు పలికారు. ఉన్నత విద్య, విదేశీ విద్య మైనారిటీ విద్యార్థులకు అందని ద్రాక్ష చేశారు. దుకాన్, మకాన్ పథకాల కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఏటా వెయ్యి మంది ముస్లిం యువతకు నివాసం, దుకాణం రెండూ నిర్మించుకునేందుకు ఆర్థికసాయం అందించింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నింటిని అర్ధాంతరంగా నిలిపేశారు. మైనార్టీల కోసం చంద్రబాబు నాయుడు ఉర్దూ యూనివర్సిటీ కోసం 120 ఎకరాలు కేటాయించి దాదాపు 20 పనులు పూర్తతే జగన్ రెడ్డి దాన్ని పూర్తిగా పక్కన పెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాపంల్లిలో, నవ్యాంధ్రలో రూ.25 కోట్ల వ్యయంతో కడపలో హజ్ హౌస్ నిర్మాణాన్ని చేపట్టాం. రూ.80 కోట్లతో విజయవాడలో హజ్ హౌస్ ఏర్పాటుకు చంద్రన్న ప్రభుత్వం పూనుకోగా జగన్ రెడ్డి ప్రభుత్వం పక్కన పెట్టిందని అన్నారు. వైసీపీ పాలనలో మైనార్టీలకు రక్షణ లేకుండా పోయింది, మైనార్టీలపై వేధింపులు, దాడులు నిత్యకృఎత్యమయ్యాయి. మైనార్టీలకు జరుగుతున్న అన్యాయంపై సీఎం జగన్ ని వైసీపీ నేతలు ఎందుకు ప్రశ్నించటం లేదు? మీ పదవుల కోసం బానిసలుగా మారి జాతి ప్రయోజనాలు తాకట్టు పెట్టొద్దని టీడీపీ నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, నాలెడ్జ్ సెంటర్ కో ఆర్డినేటర్ గురజాల మాల్యాద్రి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముష్తాఖ్ అహ్మద్, అధికార ప్రతినిధి సయ్యద్ రఫి, సంయుక్త కార్యదర్శి ఫతావుల్లా, ఉపాధ్యక్షులు అమానుల్లా, నరసరావుపేట నాయకులు అమీర్ అలీ, గుంటూరు పార్లమెంట్ జనరల్ సెక్రటరి రుస్తుమ్, మైనార్టీ నాయకులు ఎండి ఫిరోజ్, కరీముల్లా, రఫి, బాజీ మాష్టర్, సైదావలి, షేక్ ఖలీల్, సలాం, మహమ్మద్ నూర్, మోసిద్ మహ్మద్, దేవినేని శంకర్ నాయుడు, పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏ పాత్రలోనైనా ఒదిగి పోయే

# చంద్రమోహనుడు

## హీరోయిన్ల లక్కీ హీరోగా పేరు ప్రఖ్యాతులు


## అనూహ్యంగా అవని నుంచి అనంతలోకాలకు



**హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, కమెడియన్గా విభిన్న పాత్రలు పోషించి ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు చంద్రమోహన్. ఆయన సినీ జీవితంలో చేయని పాత్ర లేదంటే అతిశయోక్తి కాదు. ఒకప్పుడు హీరో.. తర్వాత కామెడీ హీరో.. అనంతరం "టాలీవుడ్ ఫాదర్", బ్రదర్, అంకుల్.. ఇలా క్యారెక్టర్లన్నీ ఆయనవే! ఇలా.. నిర్విరామంగా దాదాపు 40 సంవత్సరాల పాటు సినీ పరిశ్రమలో తన ప్రస్థానం కొనసాగించారు. చూడగానే ఆకట్టుకునే రూపం, నటనలో మంచి ఈజ్ చక్కని అభినయం దానికి తగ్గ వాచకం..ఇలాంటి ఎన్నో లక్షణాలున్న చంద్రమోహన్ పరిశ్రమలో నిలదొక్కుకోడానికి పెద్ద సమయం పట్టలేదు. తొలి సినిమా 'రంగుల రాట్నం' జాతీయ స్థాయిలో గుర్తింపునిస్తే, 'సుఖ దుఃఖాలు' నటుడిగా తానంటే ఏంటో నిరూపించింది. ఆ తర్వాత అరవైయేళ్లకు సాగిన నట ప్రయాణంలో 600కు పైనే చిత్రాలు చేశారు. వాటిలోని ప్రతి పాటలో ప్రత్యేకమైన నటనతో అలరించారు.**



కృష్ణా జిల్లా ఉయ్యూరుకు సమీపంలో పమిడిముక్కల ఆయన స్వగ్రామం. ఆదుర్తి సుబ్బారావు, కృష్ణ, రామ్మోహనరావు రూపొందించిన 'తేనె మనసులు' చిత్రం చూశాక ఆయనకు నటనపై ఆసక్తి కలిగింది దాంతో వెంటనే ఉద్యోగానికి సెలవు పెట్టేసి మద్రాస్ వెళ్లే ప్రయత్నాలు మొదలుపెట్టారు. 'ఆ సమయంలో నా అదృష్టం కొద్ది దిగ్గర్శకులు బి.ఎన్.రెడ్డి రూపొందించిన 'రంగులరాట్నం' చిత్రంలో నటించే అవకాశం దక్కింది. 1966లో విడుదలైన ఆ చిత్రం విజయవంతం కావడమే కాకుండా పలు అవార్డులను కూడా తెచ్చిపెట్టింది. అంతే ఒక్కసారిగా సినిమా అవకాశాలు వరుసకట్టాయి. దాంతో ఉద్యోగానికి రాజీనామా చేసి, సినిమాల బాట పట్టారు.




### ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొనే వ్యక్తి




చంద్రమోహన్ కథానాయకుడిగా నటించిన 'బంగారు పిచ్చుక'... ఆయనకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. 'ఇంట్లో పంజరం'లో ఇరుక్కోలేక బయటపడదామని ప్రయత్నించి ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొనే వ్యక్తిగా చంద్రమోహన్ నటన నవ్విస్తూనే ఓ మంచి అనుభూతిని పంచుతుంది. ఇక 'బొమ్మా బొరుసా' సినిమాలో కాస్త రెబెల్‌గా కనిపించే చంద్రమోహన్ కోటి పెట్టుకుని జీవితాన్ని నెగ్గుకొచ్చే పాత్రలో ఈ తరం కథానాయకుడిని మరిపిస్తాడు. 'సంపూర్ణ రామాయణం' సినిమాలో భరతునిగా చంద్రమోహన్ నటన.. సినిమాకే హైలైట్గా నిలుస్తుంది. రాముడిని అడవికి పంపినప్పుడు తల్లి కైకను నిలదీసే పాత్రలో చంద్రమోహన్ భరతుడిగా ఒదిగిపోయారు. భరతుడు నిజంగానే కైకను ఇంతలా నిలదీశారా అని అనిపించక మానదు.'యశోద కృష్ణ' సినిమాలో నారదుని పాత్రలో మెప్పించిన చంద్రమోహన్ అక్కినేని, రేలంగి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, కాంతారావు లాంటి వారెందరో నటించిన ఆ పాత్రకు తనదైన రీతిలో న్యాయం చేశారు. ఇక 'అల్లూరి సీతారామరాజు' సినిమాలో కథానాయకుడి తర్వాత అంత ముఖ్యమైన పాత్ర చేసిన చంద్రమోహన్ దేశభక్తి, వీరత్వం కలగలిసిన పాత్రలో సీతారామరాజు ఆశయ సాధన కోసం జీవితాన్నే పణంగా పెట్టిన దేశభక్తుడిగా.. అద్భుతమైన నటన ప్రదర్శించారు.






### ప్రతి నాయికా సూపర్ స్టార్

యాదృచ్ఛికమే అయినా చంద్రమోహన్ పక్కన నటించిన దాదాపు 60 మంది కథానాయికల్లో అత్యధికులు ఆ తర్వాత టాప్‌స్టార్లు అయ్యి నాతో తొలిసారి నటిస్తే స్టార్‌డమ్ కచ్చితమనే సెంటిమెంట్ వ్యాపించేలా చేశారు. తెలుగువారినే కాకుండా యావత భారతదేశాన్ని అలరించిన శ్రీదేవి, జయప్రదలాంటి వారితోపాటు జయసుధ, విజయ నిర్మల, రాధిక, విజయశాంతి, మంజుల, చంద్రకళ ఇలా ఎందరికో తొలి హీరో.హిందీ నటి రేఖ 'రంగుల రాట్నం' చిత్రంలో చిన్న పాత్రలో నటించింది.

### ఎలాంటి పాత్రయినా రెడీ

చంద్రమోహన్, జయప్రద కాంబినేషన్‌లో వచ్చిన 'సిరిసిరిమువ్వ'లో కథానాయికకు అండగా నిలిచే వ్యక్తిగా..కళాకారుడిగా, 'సీతామాలక్ష్మి' సినిమాలో కథానాయికను సినిమా తారగా మార్చేందుకు కష్టపడే వ్యక్తిగా.. ఏమీ ఆశించకుండ సహాయం చేసే మంచి మనిషిగా.. చంద్రమోహన్ నటన ప్రతి ఒక్కరి హృదయాన్ని హత్తుకుంటుంది. 'పదహారేళ్ల వయసు' సినిమాలో చంద్రమోహన్ నటనకు ఎన్ని మార్కులు వేసిన తక్కువే. అవిటితనం గల పాత్రలో అమాయకుడైన పల్లెటూరి యువకుడిగా నటించాడనే కంటే జీవించాడంటే సరిపోతుంది.'శంకరాభరణం' నుంచి చంద్రమోహన్ కామెడీ కథానాయకుడిగా మారిపోయారు. ఈ సినిమాలో శంకర శాస్త్రి కూతురిని పెళ్లి చూపులు చూడటానికి వచ్చినప్పుడు చంద్రమోహన్ నటన ప్రతి ఒక్కరికి చక్కిలిగింతలు పెడుతుంది. 'జయమ్ము నిశ్చయమ్మురా' సినిమాలో రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి చంద్రమోహన్ వండి వార్చిన నవ్వులు అన్నీ ఇన్నీ కావు. నటుడికి కావాల్సింది పాత్ర మాత్రమే అని నమ్మే చంద్రమోహన్ ఎలాంటి పాత్రనైనా అవలీలగా పోషించగలరని చెప్పడానికి ఈ సినిమానే ఉదాహరణ.

### కన్నీళ్లు పెట్టించే పాత్రలెన్నో...



చంద్రమోహన్ నటజీవితానికి మలుపులుగా భావించే చిత్రాల్లో 'కలికాలం' ఒకటి. కొడుకుల స్వార్థానికి బలైపోయిన తండ్రిగా చంద్రమోహన్ నటన ప్రతి ఒక్కరి చేత కన్నీళ్లు పెట్టిస్తుంది. ఆ తర్వాత చంద్రమోహన్ అలాంటి పాత్రలు ఎన్నో చేశారు. 'ఆదిత్య 369'లో వికటకవి తెనాలి రామకృష్ణుడి పాత్రలో చంద్రమోహన్ ఒదిగిపోయారనే చెప్పాలి. హాస్యం, రాజభక్తి, ఆశ్చర్యం ఇలా ఆ పాత్రలో కనిపించే భావాలెన్నో.'ఆమె' సినిమాలో ఆడపిల్ల తండ్రిగా చంద్రమోహన్ నటన కంటతడి పెట్టిస్తుంది. కట్నం కోసం పీక్కుతినే అల్లుడు.. భర్త చనిపోయిన కూతురితో జీవితాన్ని వెల్లదీసే సగటు మధ్యతరగతి తండ్రిగా గుండెలు పిండేసే పాత్రలో ఒదిగిపోయారు. కూతురు సినిమాలో బిడ్డల కోసం జీవితాన్ని పణంగా పెట్టేన తండ్రిగా చంద్రమోహన్ నటన చివరకు కిడ్నీ అమ్మిన డబ్బులు తమకు ఇవ్వలేదంటూ కొడుకు కోర్టుకెక్కితే... ఆ తండ్రి ఎలా స్పందిస్తాడనే అంశం ఊహకు అందదు గానీ చంద్రమోహన్ నటనకు అందింది.

### నవ్వుల రేడుగా

ఇదే కోవలోకొచ్చిన 'వివాహ భోజనంబు' చంద్రమోహన్‌లోని పూర్తిస్థాయి నటుడ్ని వెండితెరపై ఆవిష్కరించింది. ప్రేమించిన అమ్మాయి కోసం రకరకాల త్యాగాలు చేసే యువకుడిగా అవసరం కోసం మాత్రమే మోసం చేసే వ్యక్తిగా చంద్రమోహన్ నటన సగటు యువకుడి జీవితాన్ని వెండితెరపై ఆవిష్కరిస్తుంది. విజయశాంతి కథానాయికగా తెరకెక్కిన 'పెళ్లి చేసి చూపిస్తాం' సినిమాలో భార్యకు కండీషన్‌లు పెట్టే భర్తగా అబద్ధం ఆడి పెళ్లి చేస్తే అల్లుడి నుంచి వచ్చే ఇబ్బందులు ఎలా ఉంటాయో చూపే అల్లుడిగా చంద్రమోహన్.. పాత్రలో ఒదిగిపోయారు.'ముగ్గురు మిత్రులు' సినిమాలో కథానాయకుడిని కాపాడే పొట్టి లాయరుగా చంద్రమోహన్ నటన పద్మనాభాన్ని మైమరిపిస్తుంది. ఆ పాత్రలో ఎక్కడా చంద్రమోహన్ కనిపించడు లాయర్ మాత్రమే కనిపిస్తాడు. చంద్రమోహన్ కేరీర్‌లో నిలిచిపోయే చిత్రాల్లో 'అల్లుడుగారు' కూడా ఒకటి. సినిమాకు కీలకమైన లాయర్ పాత్రలో టింగ్ టింగ్ అనే పదాన్ని డబ్బులకు పర్యాయపదంగా మార్చేశారు. కథానాయకుడు మోహన్ బాబుతో కలిసి హాస్యాన్నే కాదు గుండెలు పిండె సెంటిమెంట్‌ని పండించారు.

### తండ్రి పాత్రల్లో జీవించి

ఆయన తండ్రిగా నటించిన సినిమాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. మనసంతా నువ్వే సినిమాల్లో ఆయన పాత్ర పండించిన కామెడీ అంత ఇంత కాదు. ఇక చంద్ర మోహన్ కెరీర్‌లో గొప్పగా చెప్పుకోవాల్సిన సినిమా 7జి బృందావన్ కాలనీ. ఈ సినిమాలో చంద్ర మోహన్ పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఒక మధ్యతరగతి తండ్రిగా ఆ సినిమాలో ఆయన చేసిన నటన అద్భుతం. ఇంట్లో చదువు రాని కొడుకుపై ఆయన తన కోపాన్ని చూపించే సన్నివేశాల్లో ఆయన నిజంగానే జీవించారు. ఈ సినిమాలో చంద్రమోహన్ పాత్రలో అందరూ తమ తండ్రులని చూసుకున్నాంటే అతిశయోక్తి కాదు. ఇదేకాకుండా 'అతనొక్కడే' మూవీలో తండ్రి పాత్రకు ఏకంగా అవార్డును కొట్టేశారు చంద్రమోహన్. ఇక రాఖీ సినిమాలో ఒక ఆడపిల్లకి పెళ్లి చేయడానికి తండ్రి పడే తిప్పలు ఈ సినిమాలో చంద్ర మోహన్‌లో చూడొచ్చు. సినిమాలో ద్వారా ఆయన ప్రేక్షకులను ఏడిపించారు. ఈ సినిమాలతో తెలుగులో హీరో తండ్రి పాత్రలు అంటే చంద్రమోహనే గుర్తొచ్చే వారంటే ఆశ్చర్యం వేయకమానదు. ఆయన చాలా సినిమాల్లో కామెడీ తండ్రిగా నటించి బాగా నవ్వించారు. అలా వచ్చిన కందిరీగ , లౌక్యం, ఆక్సిజన్ సినిమాలు సూపర్ హిట్స్‌గా నిలిచాయి.

శ్రీవల్లి తన్మయ్,
హైదరాబాద్










# పదేళ్లలో ముప్పేట ప్రగతి



● చారిత్రాత్మక నగరి ● హైదరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ● పదేళ్ల ప్రత్యేక తెలంగాణలో పోటెత్తిన ప్రగతి ● ముఖ్యమంత్రి కేసీఆర్ సమర్థ నాయకత్వం ● పెద్ద ఎత్తున పురపాలక, సాంకేతిక, ఐటి, ఫ్లైఓవర్లు, రహదారుల అభివృద్ధి ● ఆలోచించి ఓటేయండి ● స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే పురోగతి ● పనిచేసే ప్రభుత్వాన్నే ప్రజలు ఆశీర్వదిస్తారు ● రాష్ట్ర మంత్రి కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గత పది సంవత్సరాలలో హైదరాబాద్ మహా నగరాన్ని బహుముఖ రీతిలో అభివృాఎద్ధి చేసినట్టు రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. తెలంగాణ స్వయం రాష్ట్ర పాలనలో అన్ని రంగాలలో మన రాష్ట్ర రూపు రేఖలే మారిపోయాయని గుర్తు చేశారు.ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్నే ఆశీర్వదిస్తారని అన్నారు. శనివారం హైదరాబాద్లో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. పలు అంశాల పై దిశానిర్దేశం చేశారు. తెలంగాణ స్వయం పాలిత రాష్ట్రంలో జరిగిన అభివృాఎద్ధిని వివరించారు. రాజకీయాలకు అతీతంగా చారిత్రాత్మకమైన హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉందని, ఆ విధంగా జరగాలంటే తెలంగాణ రాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉండాలని పేర్కొన్నారు.కెసిఆర్ దేశంలో నే సమర్థవంతమైన ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని మంత్రి వివరించారు. వచ్చే ఎన్నికలు అత్యంత కీలకమైనవని, అభివృాఎద్ధి చూసి ఓటు వేయాలని తెలిపారు. ఇతర పార్టీల వాళ్లని నమ్మితే నట్టేట ముంచుతారని హెచ్చరించారు. కొత్త కొత్త ఆలవికాని హామీలతో ప్రజలను తికమక పెట్టేందుకు జనం ముందుకు వస్తున్నారని విమర్శించారు.హైదరాబాద్ను బీఆర్ఎస్ ప్రభుత్వం గణనీయంగా అభివృాఎద్ధి చేసిందన్నారు, అభివృాఎద్ధి ఏమిటో మన కళ్ళముందే ఉన్నదని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పనలో మంచి వురోగతి సాధించామని చెప్పారు. తాము చేసిన అభివృాఎద్ధి మీ కళ్ల ముందే కనిపిస్తోందన్నారు.హైదరాబాద్లో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని మంత్రి చెప్పారు. ఈ మహానగరానికి చారిత్రకంగా గొప్ప పేరుందని అన్నారు. పాత హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాలని పిలువునిచ్చారు. హైదరాబాద్ ఎంతో అభివృాఎద్ధి చెందినదని నటుడు రజినీకాంత్ పొగిడిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. అభివృాఎద్ధిలో హైదరాబాద్ న్యూయార్క్తో పోటీ పడుతోందని అన్నారు.గత పదేళ్లలో నగరంలో 36 ఓవర్లు నిర్మించామని, 39 చెరువులను నవీకరించామని మంత్రి చెప్పారు. మిషన్ భగీరథ కార్యక్రమంతో హైదరాబాద్లో తాగునీటి సమస్య లేకుండా చేశామని తెలిపారు. అదేవిధంగా దేశంలో నిరంతరాయంగా విద్యుత్ను సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విద్యుత్, తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో భాగంగా హైదరాబాద్ మహానగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో బ్రహ్మాండమైన రీతిలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సమర్థవంతమైన నాయకత్వంలో అభివృాఎద్ధి చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిపాలనలో ఉన్నప్పుడు హైదరాబాద్ నగర అస్తవ్యస్తంగా ఉండేదని అన్నారు.ఇప్పుడు ఎలాంటి అలజడి లేదని బతకాలాలు కూడా లేవని ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పాటు సుస్థిరంగా అభివృాఎద్ధిపై దృాఎష్టి సారించాలంటే తెలంగాణ సమాజం అభివృాఎద్ధి చెందాలంటే భారత రాష్ట్ర సమితి పార్టీని ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని అవాంతరాలు సృాఎష్టించినప్పటికీ తెలంగాణ ప్రజలైన విజ్ఞుల ముందు వారి ఆటలు చెల్లల్లబోవు అని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుది అద్భుతమైన విజన్ అని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఆ లీడర్ గొప్పతనం వల్లనే 10 సంవత్సరాలలో కనివినీ ఎరుగని రీతిలో అభివృాఎద్ధి సంక్షేమ రంగంలో దూసుకుపోతున్నదని తెలిపారు. అలాంటి నాయకుడు మనకు దొరకడం అదృాఎష్టం అని భావిస్తున్నట్టు తారక రామారావు చెప్పారు. ఈ సమావేశంలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బి.టి. శ్రీనివాస్ తో పాటు సభ్యులు, కార్యవర్గ సభ్యులు, వివిధ కాలనీలకు చెందిన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తండాలకు మహర్దశ

● కెసిఆర్ సీఎంగా వచ్చినంక రూపురేఖలే మారినయ్ ● గిరిజన ద్రోహులు కాంగ్రెస్ వాళ్లు ● ఎన్నో చెప్పిండ్రు- ఏం చేసిండ్రని! ● దండగమారి మాటలు నమ్మొద్దు ● కేసీఆర్‌కు ముందు తండాల పరిస్థితి ఏందీ, ఇప్పుడేంది? ● ఆలోచన చేయాలంటూ మంత్రి హరీశ్ రావు పిలుపు ● గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం ● ఆధ్వర్యం వహించిన మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ ఎంపీ సీతారాం నాయక్






తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు అధికారంలోకి వచ్చిన అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని తండాల అభివృాఎద్ధి వేగం వుంజుకున్నదని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర స్వయం పాలిత హయాంలోనే తండాలకు మహర్దశ పట్టిందని చెప్పారు. రాజధాని శివార్లలోని శామీర్ పేటలో శనివారం జరిగిన గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్, బిజెపిలపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు ప్రసంగిస్తూ ఆనాడు తాగునీళ్ల కోసం ఎంతో కష్టపడ్డారని, ఇది తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించక ముందు దుస్థితి అని తెలిపారు. కెసిఆర్ కు ముందు మరియు ఆ తర్వాత అని ఒక్కసారి గుండె మీద చేయి వేసుకొని ఆలోచన చేయాలని, తెలంగాణ రాష్ట్రానికి ముందు తండాలు మంచం పట్టాయని, విష జ్వరాలతో గిరిజన గూడాలని పేపర్లలో పతాక శీర్షికలు వచ్చేవని చెప్పారు.మాట తప్పిన కాంగ్రెస్ ఒకవైపు, మరియు మాట తప్పని కెసిఆర్ మరోవైపు అన్నట్టుగా ఈ ఎన్నికలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. గిరిజన సోదరులు అప్రమత్తంగా ఉండి ఓటు వేయాలని, కాంగ్రెస్, బిజెపి లు చేసే మోసపు వాగ్దానాలను నమ్మవద్దని హితవు పలికారు.రాష్ట్రం నలుమూలల నుంచి సమ్మేళనానికి వచ్చిన గిరిజన ప్రజాప్రతినిధులకు పేరు పేరున అభినందనలు తెలిపారు. నేడు తాగునీటి కష్టాలు లేవుఇవాళ తాగునీటి కష్టాలు లేవని, మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి మంచి నీళ్లు ఇస్తున్నామన్నారు. 2009లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో తాండాలను గ్రామ పంచాయతీలు చేస్తామని పెట్టిందని,మరి చేసిందా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత అన్ని తాండలను గ్రామ పంచాయతీలు చేశారన్నారు. ఆనాడు తండాలను గ్రామ పంచాయతీలు చేయాలని ఎన్నో పోరాటాలు,ఎన్నో ఉద్యమాలు జరిగాయన్నారు. తాను కూడా తండాలను గ్రామ పంచాయతీలుగా చేయాలని పోరాటంలో పాల్గొన్నట్లు తెలిపారు. 4.50లక్షల ఎకరాల పోడు భూములకు సీఎం కేసీఆర్ పట్టాలు ఇచ్చారని, ఆ భూములకు రైతుబంధు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ప్రతి గిరిజన బిడ్డ చదువుకోవాలని గిరిజన గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందని, విదేశీ విద్య పథకం పెట్టి ఎందరికో విదేశీ విద్యను అందించిందన్నారు.ఎన్నికల్లో గెలువగానే ప్రతి రేషన్కార్డు ఉన్న వారికి సన్న బియ్యం ఇస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.400 ఇస్తామన్నారు. మీరంతా సేవాలాల్, కొమరం భీం వారసులని, అందరూ సరైన ఆలోచన చేయాలన్నారు.అన్నం తిన్న రేవు మరవొద్దని, కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ కల్యాణ లక్ష్మి, రైతుబంధు బంధు ఇవ్వలేదని, అలాంటప్పుడు కాంగ్రెస్కు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. ఆనాడు ప్రభుత్వ హాస్పిటల్స్ ఎలా ఉండే, ఇప్పుడు ఎలా ఉన్నాయన్నారు. పనితనం తప్ప పగ తనం తెల్వదని,24 గంటలు ప్రజల కోసం ఆలోచన చేసే వ్యక్తి మన ముఖ్యమంత్రన్నారు.డిసెంబర్ 3 తర్వాత రుణమాఫీటికెట్లు ఇవ్వాలి అంటే కర్ణాటక వాళ్లు, ఓటర్లకు డబ్బులు ఇవ్వాలి అంటే కర్ణాటక కాంగ్రెస్ వాళ్లు అని వ్యాఖ్యానించారు.ప్రచారం కోసం కర్ణాటక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వస్తున్నారన్నారు. తెలంగాణకు కృాఎష్ణా నదిలో నీళ్ల పంచాయతీ ఉన్నదని,మరి అలాంటప్పుడు కర్ణాటకతో కాంగ్రెస్ వాళ్లు కొట్లాడుతారా..? అని మంత్రి హరీష్ రావు సూటిగా ప్రశ్నించారు.బ్రిజేష్ ట్రిబ్యునల్ పంచాయతీ ఇంకా ఉందని, ఐటీ కంపెనీలు ఎన్నో ఇక్కడ ఉన్నాయని,ఇక్కడ ఉన్న అంతర్జాతీయ కంపెనీలు కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తారన్నారు. రైతు రుణమాఫీ ఇచ్చామని,మిగతా రూ.4వేలకోట్లు సైతం ఈసీ అనుమతి ఇస్తే పూర్తిగా రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేయకుండా అడ్డుకుంటున్నదని ఆరోపించారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని, వచ్చే నెల 3వ తేదీ తర్వాత రుణమాఫీ చేసుకుందామన్నారు.గిరిజన బిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. బంజారాహిల్స్లో గిరిజన ఆదివాసీ బిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలని బంజారా, ఆదివాసీ భవనాలను కట్టించారన్నారు. విద్య, ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. రిజర్వేషన్లతో ఎంతో మంది గిరిజన బిడ్డలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారన్నారు. గిరిజన గూడేలకు, తండాలకు త్రీ ఫేజ్ కరెంట్ ఏర్పాటు చేశారన్నారు. మళ్లీ కేసీఆర్ వస్తే గిరిజనబంధు ఇస్తారన్నారు. గ్రామ పంచాయతీలు కొత్తవి కట్టుకుంటున్నామని, అలాగే తండాల్లో బంజారా భవనాలు కట్టుకుందామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు ఎంతో మేలు చేశారని, పెట్టుబడులు లేక అప్పులు ఆనాడు చేశారని,కానీ ఇప్పుడు కేసీఆర్ ఇస్తున్న రైతుబంధు గిరిజనులకు వరంగా మారిందని మంత్రి తెలిపారు. కొంతమంది ప్రతిపక్ష పార్టీల నాయకులు రైతుబంధు దండగ, దుబారా అంటున్నారన్నారు.కార్యక్రమంలో మంత్రులు హరీశ్రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎంపీ సీతారాం నాయక్, పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు హాజరయ్యారు.

# కాంగ్రెస్ బిసి డిక్లరేషన్‌లో బీసీ బిల్లు ప్రస్థావన ఏది?

● చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలి ● బీసీ రిజర్వేషన్లతోనే బీసీలకు రాజ్యాధికారంలో వాటా ● రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ నిన్న ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించే బీసీ డెకరేషన్ లో ఎలాంటి ప్రస్తావన లేదు. బీసీ బిల్లు వల్లన ఉపయోగం లేదని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృాఎష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బీసీలందరూ బీసీలకు రాజ్యాధికారంలో వాటా కోరుతున్నారు. బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పిస్తే ఈ పార్టీల నాయకుల ఆధిపత్యం పోయి ఎవరి దయాదాక్షం మీద ఆధారపడకుండ బీసీలకు 50% ఎమ్మెల్యే/ఎంపీ టికెట్లు వస్తాయి అన్నారు. లేకపోతే ప్రతి ఎన్నికల ముందు బీసీలు టికెట్ల కోసం ఉద్యమాలు, పోరాటాలు, సభలు పెట్టి ఒత్తిడి తేవాల్సి వస్తుంది. గత 76 సంవత్సరాలుగా బీసీలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుంది. బీసీల డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుత ఎన్నికలలో బీసీలకు కేవలం 20 సీట్లు మాత్రమే కేటాయించింది. కనీసం బీసీ డిక్లరేషన్ లో రాజకీయ రిజర్వేషన్లు పెడితే ఆ పార్టీపై కొంత నమ్మకం ఏర్పడేది. కాంగ్రెస్ - బిజెపి పార్టీలు బిల్లు పెట్టడానికి ఎందుకు ముందుకు రావడం లేదు. బీసీలు ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ప్రజాస్వామ్య హక్కు. ప్రజాస్వామ్య దేశాలలో బీసీలకు జనాభా ప్రకారం విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాలలో వాటా దక్కాలి. ఇది రాజకీయ రాజ్యాంగ బద్ధమైన హక్కు గత 76 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయం జరుగుతుంది. బి.సిలకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలనే డిమాండ్ సమర్పించారు. రాజకీయ రంగంలో ఈ 75 సంవత్సరాల కాలంలో బి.సి ల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వారా తెలిది. కేంద్ర మంత్రి వర్గంలో రాష్ట్ర మంత్రి వర్గంలో, లోక్ సభ, రాజ్య సభ, రాష్ట్ర అసెంబ్లీ లు, కౌన్సిల్లు లో 75 సంవత్సరాల బి.సి ల ప్రాతినిధ్యం సర్వే చేసి లెక్కిచగా, 14 శాతం దాటలేదంటే బి.సి లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. బి.సిలకు విద్యా-ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉన్నవి. కాని రాజకీయ రిజర్వేషన్లు పెట్టలేదు. అంతేకాదు ఎస్సీ, ఎస్టీ లకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టారు. కాని బి.సిలకు పెట్టలేదు. సామాజిక వర్గాలను విభజించి పాలిస్తున్నారని విమర్శించారు. బి.సి లకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందని గణాంకాలు తెలుపుతునాయి 29 రాష్ట్రాలలో 16 రాష్ట్రాల నుండి ఒక్క బి.సి. పార్లమెంట్ సభ్యులు లేరు.అలాగే లోక్ సభలో 545 లోక్ సభ సభ్యులలో బి.సి లు కేవలం 96 మంది మాత్రమే ఉన్నారు. తెలంగాణ లో 119 ఎమ్మెల్యే లు ఉంటే బి.సి లు కేవలం 22 మంది మాత్రమే ఉన్నారు. తెలంగాణ రాష్టంలో 33 జిల్లాలు ఉండగా 20 జిల్లాల నుంచి ఒక్క బి.సి శాసనసభ్యులు లేరు. 129 బి సి కులాలు ఉండగా 120 కులాలు ఇంతవరకు అసెంబ్లీ గడప తొక్కలేదు. ఇంత తక్కువ ప్రాతినిథ్యం చూస్తే ఇదెలా ప్రజస్వామ్యమవుతుంది. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతం. పారిశ్రామిక రంగంలో ఒక శాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాలలో 5 శాతం ప్రాతినిథ్యం లేదంటే చట్ట సభలలో బి.సి లకు జనాభా ప్రకారం వాటా ఇవ్వవలిసిన ఆవశ్యకతను తెలుపుతుంది. 56 శాతం జనాభా గల బి.సి లకు ప్రాతినిథ్యం ఏది? బి.సిలు ఓట్లు వేయడానికేనా. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారింది. డబ్బుల ప్రభావం ఎన్నికల మీద విపరీతంగా వుంది. ఇలాంటి పరిస్తితులలో డబ్బులు లేని బి.సి లు ఎన్నికలలో గెలవలేరు. ఈ దేశంలో బి.సి లను బిచ్చగాళ్ళను చేశారని విమర్శించారు. బి.సిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండ గొర్రెలు బర్రెలు పందులు పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని బి.సిలను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేది. కులతత్వం కనీస స్థాయికి వచ్చేది. మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేస్తే కేవలం రెండు సిఫార్సులు మాత్రమే అమలుచేశారు. మిగతా 38 సిఫార్సులు ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. రాజ్యాంగబద్ధమైన కమిషన్ సిఫార్సులకు విలువలేదా? అమలు చేయరా? ఈ పేదకులాలు అభివృాఎద్ధి చెందకూడదా? బి.సి. కులాలను కులకోణంలో చూసి ఈర్ష్య, ద్వేషాలతో అణచివేస్తున్నారు. ఈ కులాల అభివృాఎద్ధికి 75 సంవత్సరాల క్రితమే అనేక పథకాలు, స్కీములు పెట్టాలి. కాని పెట్టలేదు. ఇలా పెట్టకపోవడం వలన ఈ కులాల అభివృాఎద్ధి ఆగిపోయింది. ఒకవైపు దేశం అభివృాఎద్ధి చెందుతుంది. దేశ సంపద వృాఎద్ధి చెందుతుంది. ఇందులో పేదకులాలకు వాటా రావాలి కదా! కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను అధికాంలోకి తేవడానికి బి.సి.లు ఓట్లు వేయాలి. అలాగే ప్రపంచదేశాల నుండి తెచ్చే అప్పులకు బి.సి.లను బాధ్యలను చేయాలి. కాని ఈ దేశ సంపదలో అధికారంలో వాటా ఇవ్వరా? ఇదేమి ఆటవిక న్యాయం? ఇన్ని సంవత్సరాలు ఈ బి.సి. కులాలకు అన్యాయం చేశారు. ఇంకా అన్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దేశంలోని 70 కోట్ల మంది బి.సి. కులాలను అభివృాఎద్ధి చేయకపోతే ఈ దేశం అగ్రదేశంగా ఎలా రూపుదిద్దుకుంటుంది. ఈ భారతదేశం అగ్రదేశంగా రూపుదిద్దుకోవద్దా! బీసీ డిక్లరేషన్ లో ఈ క్రింది డిమాండ్లు పెట్టవలసి యుందన్నారు.

# చీకటిని పార్రదోలే వెలుగుల పండుగ దీపావళి

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్



హైదరాబాద్.... దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభాకాంక్షలు చెప్పారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా పండుగను జరువుకుంటామన్నారు. చీకటిని పార్రదోలే వెలుగుల పండుగన్న ఆయన.. దీపావళికి హిందూ సంస్కృాఎతిలో విశేషమైన ప్రాశస్త్యమున్నదని తెలిపారు. జీవానికి సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు. మనలో అంతర్జ్యోతి వెలిగినప్పుడే జీవితంపై స్పష్టత ఏర్పడి ప్రతి రోజు పండుగలా ఆవిష్కృాఎతమవుతుందన్నారు. మనం పయనించే ప్రగతిపథంలో అడుగడుగనా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం కేసీఆర్ సూచించారు. ప్రజల సంక్షేమాన్ని కోరి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పటాకులు కాలుస్తూ దీపావళి పండుగను ఉత్సాహంగా జరువుకోవాలని పిలువునిచ్చారు. లక్ష్మీదేవి కృాఎపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకలశుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని సీఎం ఆకాంక్షించారు.

# వారంతా ఓడటం ఖాయం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీ అభ్యర్థుల చేతుల్లోనే కేసీఆర్, కేటీఆర్, హరీశ్రావు ఓడిపోవడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. తెలంగాణలో జరగబోయే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడానికి బీజేపీకి అవకాశముందని తెలిపారు. త్వరలోనే బీజేపీ ఎన్నికల ప్రణాళికను ప్రకటిస్తామని చెప్పారు. బీజేపీ అగ్రనేతలు, శివసేన నేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీజేపీపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ, ఎంఐఎం పార్టీలు ఒకటేనని రాహుల్గాంధీ అంటున్నారు. ఎంఐఎం పార్టీతో కలిసే అవకాశమే లేదు. మజ్లిస్ పార్టీతో కలిసి లాభపడింది కాంగ్రెస్. మా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మజ్లిస్తో కలవబోము, వాళ్ళతో లాభపడింది, పొత్తు పెట్టుకున్నది కాంగ్రెస్, బీఆర్ఎస్ మాత్రమే. మతకలహాలు చేసే పార్టీతో మేము కలిసేది లేదు. కేసీఆర్ ఒక భుజంపై అక్బరుద్దీన్, మరో భుజంపై అసదుద్దీన్ను పెట్టుకుని తిరుగుతున్నారు.' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కర్ణాటకను కాంగ్రెస్ భ్రష్టు పట్టించిందని విమర్శించారు. బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే.. బీఆర్ఎస్ తిన్న అవినీతి సొమ్మును బయట పెట్టిస్తామని తెలిపారు.

# పవన్‌కల్యాణ్ ఆలోచించు: వీహెచ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ ఆరు గ్యారంటీ స్కీమ్స్ అధికారంలోకి తీసుకొస్తాయని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతురావు ధీమా వ్యక్తం చేశారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతల ఇళ్లపైనే ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు జరుగుతున్నాయి. ఎన్నికల కమిషన్ ఏం చేస్తోంది. బీజేపీ, బీఆర్ఎస్‌ల మీద దాడులు జరగడం లేదు. కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇళ్లు, ఆఫీస్‌ల మీదే దాడులు జరుగుతున్నాయి. పైగా ఉద్యోగుల మీద థర్డ్ డిగ్రీ చేశారు. ప్రచారం ఎక్కువగా చేస్తున్న వారి మీదే దాడి చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి. అని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, బీజేపీలో డబ్బులు ఉన్నవారు లేరా? వారి మీద దాడులు ఎందుకు చేయట్లేదు. నా 50 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఇలాంటి దాడులు చూడలేదు. హోంమంత్రి అమిత్ షా పనిగట్టుకొని ఈ దాడులు చేయిస్తున్నారు. సుజనా చౌదరి, సీఎం రమేష్ మీద టీడీపీలో ఉన్నప్పుడు కేసులు వేశారు. బీజేపీలో చేరగానే క్లీన్‌చిట్ ఇచ్చారు. ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచన చేయాలి. విశాఖ స్టీల్ ప్లాంట్, స్పెషల్ స్టేటస్‌పై కొట్లాడి మళ్లీ బీజేపీ వైపే చేరారు. నితీష్ కుమార్, శరద్ పవర్, మమతా, స్టాలిన్ ఇండియా కూటమిలో రాహుల్ గాంధీకి మద్దతుగా ఉన్నారు. బీజేపీ ఓటమి ఖాయం. రాహుల్ గాంధీ బీసీ కుల గణన చేస్తామన్నప్పటి నుంచి మోదీ జై బీసీ నినాదం ఎత్తుకున్నారు. అని తెలిపారు.

### ప్రధాని వరుస పర్యటనలు

# 25, 26, 27 తేదీల్లో మరోసారి టూర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ తెలంగాణలో వరుస పర్యటనలు కొనసాగనున్నాయి. ఈనెల 25, 26, 27 తేదీల్లో తెలంగాణలో ప్రధాని పర్యటించ నున్నారు. వరుసగా మూడ్రోజుల పాటు బీజేపీ ప్రచారం హోరెత్తనుంది. ఈనెల 23తో ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తవుతాయి. ఈనేపథ్యంలో ప్రధాని ఇక్కడే మూడ్రోజుల పాటు మకాం వేయ నున్నారు. ఈనెల 25న కరీంనగర్ జన గర్జన సభలో ప్రధాని పాల్గొననున్నారు. 26న నిర్మల్ జన గర్జన సభలో పాల్గొననున్నారు. 27న హైదరాబాద్ లో మోడీ భారీ రోడ్ షో నిర్వహించాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. రూట్ మ్యాప్పై కసరత్తు చేస్తోంది. రోడ్ షో నిర్వహించాలనుకుంటే ఎల్బీ నగర్ నుంచి శేరిలింగంపల్లి వరకు పలు అసెంబ్లీ స్థానాలు కవర్ అయ్యేలా చూడాలని పార్టీ భావిస్తోంది.

# బలగం తరహా ప్రయోగం

● తెలంగాణ ఎన్నికల ప్రచారం నేపథ్యం ● దూకుడు పెంచిన బీఆర్ఎస్ ● లఘు చిత్రాలతో మరింత ఊపు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వినూత్నమైన పద్ధతిలో ఎన్నికల ప్రచారం సాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ తెలుగులో విజయవంతమైన బలగం సినిమా ఇతివృాఎత్తంతో నిర్మించిన లఘుచిత్రాలు విశేషంగా ఆకట్టుకుంటున్నది.ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృాఎత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదిన్నరేళ్లలో సాధించిన విజయాలను, పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను, అభివృాఎద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించడం కోసం బి. ఆర్. ఎస్ పార్టీకి ఓటు వేయవలసిన అవసరాన్ని ఈ లఘు చిత్రాల్లో సృాఎజనాత్మకంగా పొందుపరిచారు. ఈ ఏడాది మార్చిలో విడుదలైన బలగం సినిమా తెలంగాణలో సంచలనం సృాఎష్టించింది. పచ్చని ప్రకృాఎతి దృాఎశ్యాలతో నిండిన సుందరమైన లొకేషన్లను చూపిస్తూ తెలంగాణ గ్రామీణ జీవితాలను ప్రతిబింబిస్తూ నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరాభిమానాలు చూరగొని అపూర్వ విజయం సాధించింది. రాష్ట్రంలోని పలు గ్రామాల్లో ప్రొజెక్టర్లు, స్క్రీన్ల మీద ఈ చిత్రాన్ని ప్రదర్శించిన ఈ చిత్రానికి అన్ని వర్గాల ప్రజల నుండి విశేష స్పందన లభించింది.బలగం నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ఐదు లఘు చిత్రాలులు సినిమా థియేటర్లలో మరియు టీవీల్లో ప్రదర్శించబడతాయి. ఇప్పటికే పలు సోషల్ మీడియా ప్లాట్ఫామ్లలో విడుదలైన వెంటనే ఈ లఘు చిత్రాలు వైరల్గా మారాయి.

సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
ఆదివారం
12 నవంబర్ 2023



# మంగళవారం లాంటి కాన్సెప్ట్ చేయాలంటే చాలా ధైర్యం కావాలి



ఆర్ఎక్స్ 100', 'మహాసముద్రం' చిత్రాల తర్వాత అజయ్ భూపతి దర్శకత్వం వహించిన సినిమా 'మంగళవారం'. పాయల్ రాజ్పుత్, 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా నటించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, రవీంద్ర విజయ్, అజయ్ ఘోష్, శ్రీ తేజ్, శ్రవణ్ రెడ్డి ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి అజయ్ భూపతి " క్రియేటివ్ వర్క్స్ నిర్మాణ భాగస్వామి. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ .ఎంతో కలిసి చిత్రాన్ని నిర్మిస్తోంది.
నవంబర్ 17న ప్రపంచవ్యాప్తంగా తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 'మంగళవారం' సినిమా విడుదల కానుంది. ఈ నెల 11న... శనివారం హైదరాబాద్ జె.ఆర్.సి. కన్వెన్షన్ సెంటర్లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఆ ఫంక్షన్కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అల్లు ఆర్మీ, అభిమానుల సమక్షంలో ఈ వేడుక జరగనుంది.
'మంగళవారం' ట్రైలర్ ఇప్పటికే విడుదలైంది. సినిమాలో మూడు పాటలను కూడా విడుదల చేశారు. వాటికి మంచి స్పందన లభిస్తోంది. 'ఆర్ఎక్స్ 100' తరహాలో మరోసారి డిఫరెంట్ కంటెంట్ అండ్ కమర్షియల్ బెస్ట్ సినిమాతో అజయ్ భూపతి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారనే నమ్మకం ప్రేక్షకులలో కలిగించింది. సినిమాపై బజ్ క్రియేట్ అయ్యింది.
ఈ సందర్భంగా అల్లుఅర్జున్ మాట్లాడుతూ... టీజర్ ట్రైలర్ చూసినప్పుడు చాలా పాజిటివ్ వైబ్స్ వచ్చాయి. ఎంటైర్ టీమ్‌కి ఆల్ ది బెస్ట్. లైఫ్‌లో చాలా తక్కువ మంది స్నేహితులు ఉంటారు. నా లైఫ్‌లో అలా ఉండేది స్వాతి ప్రణవ్. మా గీతా ఆర్ట్స్‌లో సినిమా ఎలా ఓన్‌గా ఫీల్ అవుతానో ముద్ర మీడియాలో సినిమా రావడం కూడా చాలా ఆనందంగా ఉంది. ప్రసాద్‌గారు అంటే చాలా గౌరవం. మిమ్మల్ని చూసి చాలా విషయాలు నేర్చుకున్నాను. మంగళవారం లాంటి సినిమా తీయాలంటే చాలా ధైర్యం కావాలి. సురేష్‌వర్మగారు ఆల్ ద బెస్ట్. పుష్ప షూటింగ్ నుంచి నుంచే వచ్చాను. రామోజీఫిల్మ్ సిటీ నుంచి వచ్చాను. మీకు నచ్చుదని ఆలోచిస్తున్నాను. నాకు నేషనల్ అవార్డ్ వచ్చాక ఇది ఫస్ట్ పబ్లిక్ మీట్. మీ ఆశీస్సులు ఎప్పటికీ ఇలా ఉంటే చాలా ఆనందం. మీరు గర్వపడే స్థాయికి తీసుకువెళ్ళాలని నా కోరిక. ఈ మంగళవారం అనే సినిమా ఈ శుక్రవారం వస్తుంది. అందరూ కలిసి చూసి ఈ సినిమా హిట్ చేయాలని కోరుకుంటున్నాను. పుష్ప 2 అస్సలు తగ్గేదేలే. దీపావళి శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికీ చాలా కృతజ్ఞతలు.
పాయల్ రాజ్పుత్, అజ్మల్ అమీర్, శ్రీ తేజ్, చైతన్య కృష్ణ, అజయ్ ఘోష్, లక్ష్మణ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : దాశరథి శివేంద్ర, మ్యూజిక్ : 'కాంతార' ఫేమ్ బి. అజనీష్ లోక్నాథ్, ఎడిటర్ : మాధవ్ కుమార్ గుళ్ళపల్లి, మాటలు : తాజుద్దీన్ సయ్యద్, రాఘవ్, ఆర్ట్ డైరెక్టర్ : మోహన్ తాళ్లూరి, ప్రొడక్షన్ డిజైనర్ : రఘు కులకర్ణి, ఫైట్ మాస్టర్స్ : రియల్ సతీష్, పృథ్వీ, సౌండ్ డిజైనర్ ఆడియోగ్రఫీ : 'నేషనల్ అవార్డ్ విన్నర్' రాజా కృష్ణన్, కొరియోగ్రఫీ : భాను, కాస్ట్యూమ్ డిజైనర్ : ముదాసర్ మొహ్మద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సాయికుమార్ యాదవిల్లి, నిర్మాతలు : స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ .ఎం, కథ - స్క్రీన్ ప్లే - దర్శకత్వం : అజయ్ భూపతి.

# తొలి సినిమాతోనే అవార్డు గ్రహీత చంద్రమోహన్

- కథానాయకుడిగా 175 సినిమాలు
- మొత్తం 932 సినిమాల్లో నటించిన చంద్రమోహన్
- కుర్ర హీరోలకు తండ్రి పాత్రల్లో మెప్పించిన నటుడు



ప్రముఖ నటుడు చంద్రమోహన్ 82 ఏళ్ళు. శనివారం నవంబర్ 11 ఉదయం మృతి చెందారు. అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతు తుదిశ్వాస విడిచారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న చంద్రమోహన్ అపోలోలో చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది. శనివారం ఉదయం ఆరోగ్యం విషమించడంతో తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో టాలీవుడ్ శోకసంద్రంలో మునిగిపో యింది. ఆయన మృతి పట్ల సినీ..రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటిస్తున్నారు. సీనియర్ నటుడు మురళీ మోహన్ ..చంద్రమోహన్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. హీరోగా...కమెడియన్ గా..క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో సినిమాలు చేసారు. 55 ఏళ్ల సినీ జీవితంలో ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించారు. ఆయన అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్‌రావు. మొత్తం 900లకు పైగా సినిమాల్లో నటించారు. హీరోగా 175 సినిమాల్లో నటించారు. 1945 మే 23న కృష్ణా జిల్లా పమిడి ముక్కలో గ్రామంలో జన్మించారు. 1987 లో 'చందమామ రావే' సినిమాకు ఉత్తమ హాస్య నటుడిగా తొలి నంది అవార్డు అందుకున్నారు. ఆ తరువాత 2005లో 'అతనొక్కడే' సినిమాలో నటనకు గానూ మరో నంది సొంతం చేసుకున్నారు. ముఖ్యంగా కె. విశ్వనాద్ కాంబినేషన్ లో ఆయన చేసిన సినిమాలు చంద్రమో హన్ కి ప్రత్యేకమైన గుర్తింపు తీసుకొచ్చాయి. నాటి తరం నటీనటులతో ఎంతో సన్నిహితంగా ఉండేవారు. ముఖ్యంగా శోభన్ బాబు.. మురళీ మోహన్ లాంటి నటీనటులతో ఆయన స్నేహం ఎంతో ప్రత్యేకమైనది.
చంద్రమోహన్ గా తెలుగు తెరకు పరిచయమైన ఆయన అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్ రావు.. ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 1945 మే 23న ఆయన జన్మించారు. 1966లో రంగులరాట్నం సినిమాతో అరంగేట్రం చేశారు. తొలి సినిమాకే నంది అవార్డు అందుకున్నారు. పదహారేళ్ల వయసు సినిమాలో నటనకు ఆయనను ఫిల్మ్ ఫేర్ అవార్డు వరించింది. మొత్తంగా రెండు ఫిలింఫేర్, 6 నంది అవార్డులను ఆయన అందుకున్నారు. తన కెరీర్‌లో 932 సినిమాలు చేసిన చంద్రమోహన్.. అందులో హీరోగా 175 సినిమాలు చేశారు. తరువాత కాలంలో క్యారెక్టర్ ఆర్టిస్టుగా మెప్పించారు. కమెడియన్‌గా ప్రేక్షకులను నవ్వించారు. కుర్ర హీరోలకు తండ్రి పాత్రల్లో నటించి కొత్తతరాన్నీ ఆకట్టుకున్నారు.


## ప్రముఖుల సంతాపాలు



**చిరంజీవి...** వైవిధ్య నటనా కౌశలం ద్వారా చంద్రమోహన తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని మెగస్టార్ చిరంజీవి పేర్కొన్నారు. ఆయన ఇకలేరని తెలవడం విషాదకరమని అన్నారు. తన తొలి సినిమా ప్రాణం ఖరీదుతో తామిద్దరి మధ్య పరిచయం ఏర్పడిందని, అది స్నేహంగా మారి గొప్ప అను బంధం నెలకొందని వివరించారు. ఆ సినిమాలో ఆయన మూగవాడి పాత్రలో అత్యద్భుతంగా నటించారని మెచ్చుకున్నారు. చంద్రమోహన్ మరణం తనకు వ్యక్తిగతంగా తీరని లోటని మెగస్టార్ చెప్పారు. 'సిరిసిరి మువ్వ', 'శంకరాభరణం', 'రాధాకళ్యాణం', 'నాకూ పెళ్ళాం కావాలి' లాంటి చిత్రాలలో చంద్రమోహన్ అద్భుతంగా నటించి ప్రేక్షకులను మెప్పించారని మెగస్టార్ చిరంజీవి చెప్పారు.
**పవన్‌కళ్యాణ్...** హీరో, జనసేన పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈమేరకు జనసేన తరఫున ఓ ప్రకటన విడుదల చేశారు. ఆపై ఈ ప్రకటనను ట్వీట్ చేస్తూ చంద్రమోహన్ ఆత్మకు శాంతిని ప్రసాదించమని ఆ పరమేశ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. చంద్రమోహన్ తమ కుటుంబ స్నేహితుడని చెప్పారు. తన అన్నయ్య చిరంజీవితో కలిసి చంటబ్బాయ్, ఇంటిగుట్టు లాంటి సినిమాల్లో నటించారని గుర్తుచేశారు.



తన తొలి సినిమా అక్కడ అమ్మాయి, ఇక్కడ అబ్బాయి తో పాటు తమ్ముడు సినిమాలో కలిసి నటించినట్లు తెలిపారు. తెరపై చంద్రమోహన్ ను చూడగానే ఎంతగానో పరిచయం ఉన్న వ్యక్తిగా, దగ్గరి బంధువును చూసినట్లుగా అనిపిస్తుందని పవన్ కల్యాణ్ చెప్పారు. తెలుగు సినీ కళామతల్లి ముద్దుబిడ్డ, సంపూర్ణ నటుడు చంద్రమోహన్‌గారు పరమపదించడం ఎంతో విషాదకరం. చంద్రమోహన్‌గారు ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులపై చెరగని ముద్రవేశారు. సాంఘిక, పౌరాణిక పాత్రల పోషణలో ఆయన మేటి. చంద్రమోహన్ గారు, నాన్న గారితో కలసి యుగపురుషుడు, నిండుదంపతులు, ధనమా? దైవమా? ఇలా ఎన్నో చిత్రాలలో చక్కని పాత్రలు పోషించారు. ఆయనతో కలసి ఎన్నో చిత్రాలలో పని చేయడం గొప్ప అనుభూతి. 'ఆదిత్య 369' చిత్రంలో చంద్రమోహన్‌గారు తెనాలి రామకృష్ణ కవిగా పోషించిన పాత్ర మరవపురానిది. సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలు మరువలేనివి. పరిశ్రమకు ఆయన లేని లోటు తీరనిది. ఆయన ఎప్పటికీ ప్రేక్షకుల హృదయాల్లో ఉంటారు. చంద్రమోహన్‌గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. చంద్రమోహన్‌గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.
నందమూరి బాలకృష్ణ





**కె.ఎల్.దామోదర్‌ప్రసాద్...** ప్రముఖ చలన చిత్ర నటుడు శ్రీ చంద్రమోహన్ ఈ రోజు ఉదయం హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీ చంద్రమోహన్ పమిడి ముక్కల గ్రామం, కృష్ణ జిల్లాలో 1942, మే 23 న జన్మించారు. ఆయన అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్. సినిమాలలో నటించాలనే ఉత్సాహంతో మద్రాస్ చేరి హీరోగా రంగుల రాట్నం సినిమా ద్వారా సినీ రంగ ప్రవేశం చేసారు. కథానాయకుడిగా 175 చిత్రాలు, మొత్తం 932 సినిమాలలో నటించారు. సహానాయకుడిగా, కథానాయకుడిగా, హాస్యనాయకుడిగా, క్యారెక్టర్‌ఆర్టిస్ట్‌గా ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించారు.

# మా వూరి పొలిమేర- 2 విజయం సాధించడం గొప్పవిషయం



మా ఊరి పొలిమేర చిత్రానికి సీక్వెల్‌గా రూపొందిన చిత్రం మా ఊరి పొలిమేర 2 డా.అనిల్ విశ్వనాథ్. దర్శకుడు. సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల ముఖ్యతారలుగా నటించిన ఈ చిత్రం గత శుక్రవారం (నవంబర్3న) ప్రేక్షకుల ముందుకొచ్చింది. గౌరికృష్ణ నిర్మించిన ఈ చిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందిపాటి ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేశారు. విడుదలైన రోజు నుంచి ప్రేక్షకాదరణతో బ్లాక్బస్టర్ విజయం దిశగా చిత్రం కొనసాగుతుంది. ఈ చిత్రం రెండో వారంలోకి ప్రవేశించిన సందర్భంగా చిత్ర యూనిట్ బ్లాక్బస్టర్ మీట్ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా... హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ ఈ సినిమాలో యాక్ట్ చేసిన అందరూ నాకు ఎప్పటి నుంచో తెలుసు. సత్యం రాజేష్ నేను హీరో అవుతానని నమ్మిన వ్యక్తి. ఆయన మాటలు నాకు తెలిసిన ఇంత మంది మిత్రులకు హిట్ ఇచ్చిన దర్శకుడికి థాంక్స్. సినిమాల్లో చిన్న సినిమా పెద్ద సినిమా అనే తేడా వుండదు. సినిమా విడుదల తరువాత అది చిన్న సినిమానా.. పెద్ద సినిమానా అనేది ఆడియన్స్ డిసైడ్ చేస్తారు. పొలిమేర 2 అనేది చాలా పెద్ద సినిమా. కొన్ని సినిమాలు బాగున్నా థియేటర్స్‌లో ఆడవు. కానీ ఈ సినిమా వరల్డ్‌కప్ జరుగుతున్న సమయంలో ఇంత మంచి కలెక్షన్స్‌తో విజయవంతంగా ఆడటం గొప్ప విషయం. తప్పకుండా ఈ సినిమా అందరూ చూడాల్సిన సినిమా.

# క్యాప్చర్ విడుదలకు సిద్ధం



కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర భార్య ప్రియాంక ప్రయోగాత్మక చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇంత వరకు సినీ ప్రపంచంలో రానటువంటి ఈ ప్రయోగాత్మక చిత్రమిది. సినిమా మొత్తం కూడా సీసీటీవీ ఫుటేజ్ నుంచి షూట్ చేసినట్టుగా అనిపిస్తుంది. సింగిల్ లెన్స్‌తో తీసిన మొట్ట మొదటి సినిమా కూడా ఇదే. దర్శకుడు లోహిత్. హెచ్ ఎప్పుడూ కూడా కొత్త పాయింట్తోనే సినిమాలు తీస్తుంటారు. ప్రియాంక ఉపేంద్ర, లోహిత్ కాంబోలో ఇది వరకు మమ్మీ, దేవకి వంటి చిత్రాలు వచ్చాయి. ఇప్పుడు ముచ్చటగా మూడో సారి మరో ప్రయోగాత్మక చిత్రమైన క్యాప్చర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రాన్ని షమికా ఎంటర్ప్రైజెస్, శ్రీ దుర్గా పరమేశ్వరి ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద రవి రాజ్ నిర్మిస్తున్నారు. రాధికా కుమారస్వామి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ అంతా కూడా గోవాలోనే జరిగింది. 30 రోజుల పాటు నిరవధికంగా చిత్రీకరించారు. ప్రస్తుతం షూటింగ్ పార్ట్ కంప్లీట్ అయింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమాను విడుదల చేయాలని మేకర్లు ప్లాన్ చేస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి ప్రియాంక ఉపేంద్ర పోస్టర్ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ను చూస్తుంటే ఏదో ఇంట్రెస్టింగ్ పాయింట్తో సినిమాను మలిచినట్టుగా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగిపోయింది.

# ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కించాం



స్పార్క్ లైఫ్ వంటి భారీ బడ్జెట్ చిత్రంతో విక్రాంత్ వంటి యంగ్ హీరో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం కాబోతోన్నారు. విక్రాంత్ ఈ సినిమాతో హీరోగా మాత్రమే కాకుండా కథకుడు, స్క్రీన్ ప్లే రైటర్, దర్శకుడిగానూ ఎంట్రీ ఇవ్వబోతోన్నారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ మీద రాబోతోన్న ఈ చిత్రంలో మెహరీన్, రుక్సర్ థిల్లాన్లు హీరోయిన్లుగా నటించారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. ఐదు భాషల్లో ఈ చిత్రం నవంబర్ 17న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా నాడు ఈ చిత్రం నుంచి ఈవిల్ సైడ్ అఫ్ స్పార్క్ లైఫ్ పేరుతో స్నీక్ పీక్ను రిలీజ్ చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన ఈవెంట్లో... విక్రాంత్ మాట్లాడుతూ.. చంద్రమోహన్‌గారి మరణం చాలా బాధాకరం. ఎన్నో గొప్ప పాత్రలను పోషించారు. ఆయన లేని లోటు తీరనది. ఆయన ఆత్మకు శాంతి కలగాలి. ఇంత వరకు మేం స్పార్క్ నుంచి ప్రేమను చూపించాం.. యాక్షన్ చూపించాం.. ఇన్వెస్టిగేషన్ చూపించాం. కానీ ఇంత వరకు చూపించకుండా ఓ సర్ ప్రైజ్ను దాచి ఉంచాం. లైఫ్ అనేది స్పార్క్ క్యాప్షన్.

# వెంకీ కుడుమల విడుదల చేసిన జమానా



ఇటీవల కాలంలో కంటెంట్ ఉన్న సినిమాకు దక్కుతున్న ప్రాధాన్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవస రం లేదు. కథా బలం ఉన్న చిన్న సిని మాలకు కూడా ప్రేక్షకులు పెద్ద విజ యాలు కట్టబెట్టిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఆ కోవలోనే ఈ తరం యువత ఆలోచనలకు అద్దం పట్టే ఒక ఆసక్తికరమైన కథ, కథనాలతో తెరకెక్కు తోన్న యూత్ఫుల్ ఎంటర్టైనర్ జమాన. పవర్స్టార్ పవన్కళ్యాన్ బ్రో సినిమాతో సుపరిచితుడైన సూర్య శ్రీనివాస్ మరియు సంజీవ్ కుమార్ ప్రధాన పాత్రలలో నటిస్తుండగా శ్రీ లక్ష్మి వల్లభ క్రియేషన్స్, వివిస్ అసోసియేట్స్ పతాకాలపై తేజస్వి అడప మరియు బొద్దుల లక్ష్మణ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భాస్కర్ జక్కుల దర్శకుడిగా పరిచయమవుతున్నారు. తాజాగా ఈ మూవీ టైటిల్ ప్రోమోను సూపర్హిట్ చిత్రాల దర్శకుడు వెంకీ కుడుముల విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకీ కుడుముల మాట్లా డుతూ - 'జమాన టైటిల్ ప్రోమో చూశాను. చాలా ఇంట్రెస్టింగ్గా ఉంది. ఈ సినిమాలో యాక్ట్ చేసిన సూర్య శ్రీనివాస్, సంజయ్కు ఆల్ ది బెస్ట్. డైరెక్టర్ భాస్కర్ జక్కుల విజన్ బాగా నచ్చింది. టైటిల్ ప్రోమోలో చార్మినార్ దగ్గరి షాట్ చాలా బాగుంది. డిఓపి చక్కగా తీశారు. ఈ సినిమాకు సంబందించి ఎలాంటి సహాయం కావాలన్నా మా టీమ్ ఎప్పుడు అందుబాటులోనే ఉంటుంది. ఈ సినిమా నిర్మాతలకు, చిత్ర యనిట్ కు ఆల్ ది వెరీ బెస్ట్' అన్నారు.

# అజాగ్రత్త పోస్టర్, భైరా దేవీ టీజర్



కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి సతీమణి, కన్నడ పాపులర్ నటి రాధికా కుమారస్వామి పుట్టిన రోజు సందర్భంగా ఆమె నటిస్తున్న కొన్ని సినిమాల అప్డేట్లు వచ్చాయి. అజాగ్రత్త, భైరాదేవీ చిత్రాల నుంచి అప్డేట్లను మేకర్లు రిలీజ్ చేశారు. అజాగ్రత్త సినిమాను శశిధర్ తెరకెక్కిస్తున్నారు. శ్రీ దుర్గా పరమేశ్వరి ప్రొడక్షన్లో రవి రాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్తో ఈ మూవీని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీస్తున్నారు. ది షాడోస్ బిహెండ్ ది కర్మ అనేది ఈ చిత్రానికి ట్యాగ్ లైన్. యాక్షన్ థ్రిల్లర్ జానర్లో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్లు సైతం నటిస్తున్నారు. వారి పేర్లు త్వరలోనే ప్రకటించబోతున్నారు. రాధికా కుమారస్వామి బర్త్ డే సందర్భంగా ఆమె పాత్రకు సంబంధించిన పోస్టర్ను ఏడు భాషల్లో రిలీజ్ చేశారు. దీపావళికి తగ్గట్టుగానే ఈ పోస్టర్ ఉంది. చీరకట్టులో రాధిక, వెనకాల ఆ దీపాలు పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఉంది.



# చేగువేరా బయోపిక్ చే ట్రైలర్

క్యూబా పోరాటయోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా తెలుగులో రూపొందుతున్న మూవీ చే. లాంగ్ లైవ్ అనేది ట్యాగ్ లైన్. తాజాగా ఈ సినిమా ట్రైలర్ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్పై బీ ఆర్ సభా వత్ నా యక్ టైటిల్ రోల్ పోషిస్తూ, దర్శకత్వం వహిస్తున్నారు. చే చిత్ర ట్రైలర్ విడుదలైన కొన్ని గంటల్లోనే సోషల్ మీడియాలో వైరల్గా మారింది. చే ట్రైలర్ను చూస్తే రోమాలు నిక్కబొడుచుకునేలా ఉందంటూ సోషల్ మీడియాలో రివ్యూలు వెలువడతున్నాయి. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ ఫస్ట్‌లుక్, టీజర్కు మంచి రెస్పాన్స్ వచ్చింది. క్యూబా తరువాత ప్రపంచంలోనే తొలి సారి భారతీయ చిత్ర పరిశ్రమలో రూపొందుతున్న చేగువేరా బయోపిక్ ఇది. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీలో లావణ్య సమీరా, పూల సిద్దేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్, పసల ఉమా మహేశ్వర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. రవిశంకర్ సంగీతం అందిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో సెన్సార్‌కు వెళ్లనుంది.



# జోరుగా హుషారుగా నుంచి రఫ్ఫాడిస్తే సాంగ్



బేబి చిత్రంతో కథానాయకుడిగా ప్రేక్షకుల హృదయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా పూజిత పొన్నాడ కథానాయిక. అను ప్రసాద్ దర్శకుడు. శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ఎల్పీ పతాకంపై నిరీష్ తిరువిధుల నిర్మిస్తున్నారు. యూత్ఫుల్ ఫ్యామిలీఎంటర్టైనర్గా రూపొందుతున్న ఈ చిత్రం నుంచి తాజాగా రఫ్ఫా.. రఫ్ఫా.. రఫ్ఫాడిస్తే అనే పల్లవితో కొనసాగే ఎనర్జిటిక్ అండ్ ఎమోషనల్ సాంగ్ను ప్రముఖ కథానాయకుడు నేచురల్ స్టార్ నాని విడుదల చేశారు. రామజోగయ్య శాస్త్రి రచించిన ఈ పాటకు నకష్ అజీజ్ ఆలపించగా, సంగీత దర్శకుడు ప్రణీత్ బాణీలను అందించారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ యష్ మాస్టర్ నత్య దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా హీరో నాని మాట్లాడుతూ ఇప్పడే సాంగ్, టీజర్ చూపించారు. సినిమాలో మంచి ఫన్ వైబ్ వుంది. ప్రస్తుతం సిట్యుయేషన్కు ఈ టైమ్లో అందరికి ఇలాంటి మంచి ఎంటర్టైన్మెంట్ సినిమా అవసరం. లవ్స్టోరీస్, ఎంటర్టైన్ మెంట్ సినిమాలు చేసే దర్శకుల మీద నాకు మంచి గౌరవం వుంది. ఈ సాంగ్ను నేను విడుదల చేయడం హ్యా పీగా వుంది. సాంగ్ చాలా ప్రామిసింగ్గా వుంది. నేను నటించిన భలే భలే మగాడివోయ్ లోని వై అనే సాంగ్లో వున్న వైబ్ ఈ సాంగ్లో కనిపిం చింది. విరాజ్ అశ్విన్లో మంచి ఎనర్జీ వుంది. అందరికి ఈ చిత్రం బ్లాక్ బస్టర్ సక్సెస్ ను అందించాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరో విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ నాని చేతుల మీదుగా ఇంత మంచి ఎనర్జిటిక్ ఎమో షనల్ సాంగ్ విడుదల కావడం ఆనందంగా వుంది అన్నారు. ఈ సాంగ్లో మంచి ఎమోషన్ వుంటుందని, తప్పకుండా చిత్రం అన్ని వర్గాలను అలరిస్తుందనే నమ్మకం వుందని ప్రముఖ నిర్మాత బెక్కెం వేణుగోపాల్ తెలిపారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044